డిజిటల్ న్యూస్ పేపర్
www.mahanadumedia.com
శుక్రవారం అక్టోబర్ 30, 2026

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026 || ఎడిటర్: మార్తి సుబ్రహ్మణ్యం

బాధితులకు భరోసా

- అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు పర్యటన
- నీటమునిగిన పొలాలు... దెబ్బతిన్న కొబ్బరి చెట్లు పరిశీలన
- కోనసీమలో తుఫాన్ బాధిత రైతులకు ముఖ్యమంత్రి పరామర్శ
- కృష్ణా, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల్లో సీఎం ఏరియల్ సర్వే
- ప్రాథమిక అంచనా ప్రకారం అర్నబ్ తుఫాన్‌తో రూ.4,600 కోట్ల నష్టం
- రాష్ట్రానికి రేపు కేంద్ర బృందాలు... క్షేత్రస్థాయి పరిశీలనతో వాస్తవ నష్టం అంచనా
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ముమ్మిడివరం, మహానాడు: అర్నబ్ తుఫాన్ కారణంగా ప్రాథమిక అంచనా ప్రకారం రూ.4,600 కోట్ల నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందన్నారు. తుఫాన్ వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి, ప్రభుత్వం చేపట్టిన సహాయక చర్యలను వివరించామని తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వాస్తవ పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందాలను శుక్రవారం రాష్ట్రానికి పంపనున్నట్లు కేంద్ర హోంమంత్రి తెలిపారని సీఎం అన్నారు. తుఫాన్ వల్ల ప్రాథమికంగా జరిగిన నష్టానికి సంబంధించిన నివేదికను ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు చెప్పారు.

అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం పర్యటించారు. కోనసీమ జిల్లాలోని వేట్లపాలెంలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించి, బాధిత రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అలాగే గచ్చకాయలపొర గ్రామంలో పునరావాస శిబిరాన్ని సందర్శించారు. అక్కడ వసతులు, ఏర్పాట్లను పరిశీలించారు. తుఫాన్ బాధితులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. వేట్లపాలెం గ్రామంలో నీట మునిగిన పొలాలను సందర్శించిన స్థానిక రైతులతో మాట్లాడారు. పంటకోతకు మరో 15 రోజులు మాత్రమే సమయం ఉండగా తుఫాన్ రావడంతో తీవ్రంగా నష్టపోయామని, దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. పంటల బీమా చేయించారా లేదా అని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బీమా సౌకర్యం కల్పించినట్లు అధికారులు వివరించారు. దిగుబడి తగ్గితే బీమా ద్వారా పరిహారం అందుతుందని, రైతులకు నష్టం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వ్యవసాయ, ఉద్యాన పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వీలైనంత త్వరగా పరిహారం మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రకటించారు. తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న కొబ్బరి చెట్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. తుఫాన్ కారణంగా కొబ్బరి చెట్లకు ఉన్న ముచ్చ మొత్తం రాలిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని కొబ్బరి రైతులు వివరించారు. కొబ్బరి చెట్టుకు రూ.1,500, ఆయిల్‌పామ్ చెట్టుకు రూ.1,500 చొప్పున పరిహారం అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

బాధితులకు భరోసా... సమస్యల పరిష్కారానికి ఆదేశాలు

వేట్లపాలెంలో రైతులతో మాట్లాడిన అనంతరం ముఖ్యమంత్రి గచ్చకాయలపొర గ్రామంలో తుఫాన్ బాధితుల కోసం ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని పరిశీలించారు. బాధితులను పరామర్శించి వారికి అందుతున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక అధికారులు ముందస్తుగా అప్రమత్తం చేసి తమను సహాయక శిబిరాలకు తరలించారని బాధితులు తెలిపారు. తుఫాన్ కారణంగా తాము నివసిస్తున్న పాకలు కూలిపోయాయని

మిగతా.. 2లో

ఏబీవీ ప్రచార ఆటోలపై దాడి

- మాజీ డీజీ వాహనాలకే దిక్కులేని భద్రత

విజయవాడ: ఆయన డీజీగా రిటైరయిన పోలీసు ఉన్నతాధికారి. ఇప్పుడు విజయవాడ మేయర్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తూ, ప్రధాన పార్టీలకు ముచ్చెమటలు పోయిస్తున్నారు. జనంలోకి వేగంగా దూసుకుపోతున్నారు. ఎవరినీ వ్యక్తిగతంగా విమర్శించకుండా, రౌడీలను అచిచివేస్తానని, వ్యాపారులను మామూళ్లు అడిగితే తోలు తీస్తానని హెచ్చరిస్తున్నారు.

అలాంటి అభ్యర్థి ప్రచార రథంపైనే దుండగులు దాడి చేసిన వైనం సంచలనం సృష్టిస్తోంది. మామూలుగా అయితే ఇలాంటి దాడులు అన్ని రకాల యంత్రాంగం ఉండే ప్రధాన పార్టీల మధ్య జరుగుతుంటాయి. కానీ స్వతంత్రంగా బరిలోకి దిగిన మాజీ డీజీ ఏబీవీ ప్రచార వాహనంపై దాడి జరగడం బట్టి..ఏబీ ప్రచార హోరు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.

కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం) మద్దతుతో విజయవాడ మేయర్ పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏ.బి. వెంకటేశ్వర రావు (ఏబీవీ) ప్రచార ఆటోలపై అక్టోబర్ 29 రాత్రి విజయవాడ జక్కంపూడిలోని వైఎస్ఆర్ కాలనీలో దుండగులు దాడి చేశారు.

డ్రైవర్లు ఆటోలను కాలనీలో పార్క్ చేసి భోజనానికి వెళ్లారు. తిరిగి వచ్చేసరికి ఆటోలు ధ్వంసమై ఉన్నాయి. ఆటోలపై ఉన్న ప్రచార బ్యానర్లు, పోస్టర్లు, నినాదాలను చించి పారేశారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో ఈ ఆటోలను ఏబీవీ ప్రచారానికి వినియోగిస్తున్నారు.

ఏబీవీకి బహిరంగంగా మద్దతు ఇస్తున్న ప్రచార

కార్యకర్తలు, డ్రైవర్లు, సాధారణ పౌరులను భయపెట్టేందుకే ఈ దాడి జరిగిందని ఆయన మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. ప్రచారం చివరి దశలో, అభ్యర్థులందరూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది.

ఒక అభ్యర్థి ప్రచార సామగ్రి కొద్దిసేపు కూడా సురక్షితంగా ఉండలేని పరిస్థితి ఉంటే, ఈ స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరుగుతున్నాయా అనే ప్రశ్న తలెత్తుతోందని మద్దతుదారులు అంటున్నారు.

మిగతా.. 2లో

చీఫ్‌విప్ జీవీ ప్రచార రథం డ్రైవర్‌పై దాడి

- తీవ్రంగా గాయపడ్డ డ్రైవర్ ఖాన్
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జీవీ ఆంజనేయులు డ్రైవర్
- దాడిని ఖండించిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ: ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ప్రచార రథం డ్రైవర్ మహ్మద్ ఖాన్‌పై గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి దాడి చేశారు. ఈ ఘటనలో డ్రైవర్ మహ్మద్‌ఖాన్ తీవ్రంగా గాయపడ్డారు.

జీవీ ప్రచార రథానికి డ్రైవర్‌గా ఉన్న ఖాన్ ఏనుగులపాలెం రోడ్డులోని లాడ్జివద్ద ఉండగా, గుర్తు తెలియని దుండగులు ఆయనపై దాడిచేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన ఖాన్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన పట్టణంలో సంచలనం సృష్టించింది.

కాగా తన ప్రచార రథం డ్రైవర్‌పై జరిగిన దాడిని ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. తమను రాజకీయంగా ఎదుర్కోలేని పిరికిపందలే

ఈ దాడి చేశారని వ్యాఖ్యానించారు. దమ్ముంటే తనను ఎదుర్కోవాలే తప్ప, అమాయకుడయిన మైనారిటీ వ్యక్తిని దాడి చేయడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. వినుకొండ నియోజకవర్గంలో హింసకు, గూండాయిజానికి స్థానం లేదని..దానిని ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. దాడి చేసిన వారిని గుర్తించి, అరెస్టు చేయాలని పోలీసులను ఆదేశించారు.

5లో

ఒకవైపు తుఫాను కన్నీళ్లు.. మరోవైపు తాడేపల్లి ప్యాలెస్‌లో నవ్వులు!

7లో

పులివెందులలో జరుగుతోంది లోకల్ బాడీ ఎలక్షన్ కాదు..ఎమ్మెల్యే ఎలక్షన్!

7లో

సహాయక సిబ్బందికి లోకేష్ సెల్యూట్

7లో

యలహంక ప్యాలెస్ సీక్రెట్ బయటపెట్టిన టైమ్స్ ఆఫ్ ఇండియా

కాంగ్రెస్ పార్టీ టామ్ కామ్ స్కాం

- కార్మిక శాఖలో 150 కోట్ల ఇన్సురెన్స్ కుంభకోణం
- ట్రయల్ బ్లెజర్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చి దోపిడీ
- వివేక్ వెంకటస్వామి తమ పిల్లలతో ఇలాంటి పనులు చేయిస్తరా?
- జాబ్ క్యాలెండర్ ఇస్తామని,స్కాం క్యాలెండర్ ఇచ్చారు.
- టామ్ కామ్ ను టామ్ స్కాం గా మార్చారు
- మంత్రి వివేక్ పై క్రిమినల్ కేసు,చీటింగ్ కేసులు పెట్టాలి
- బాధితులందరికీ కట్టిన ఫీజు తిరిగి చెల్లించాలి
- వివేక్, రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి
- ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోతే, వివేక్ వెంకట స్వామి తన 10 వేల కోట్ల విశాఖ ఇండస్ట్రీస్ కంపెనీ నుండి అయినా చెల్లించాలి
- బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ తెరతీసిన మరో స్కాం. టామ్ కామ్ స్కాం. కార్మిక, శక్తి శాఖ ఆధ్వర్యంలో వందలాది మందిని మోసం చేశారు. స్కాం లకు చిరునామా గా కాంగ్రెస్.జనవరి 2023 లో ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ అని చెప్పి,ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని అవన్నీ చేయకుండా ఇపుడు నెలకో స్కాం చేస్తున్నారు.

జనవరిలో సివిల్ సప్లయ్స్ స్కాం. ఫిబ్రవరి లో ఫ్లై యాష్ స్కాం. మార్చి లో ఇసుక స్కాం. ఏప్రిల్ లో ఆర్టీసి కాంట్రాక్ట్ స్కాం. మే లో అమృత్ టెండర్ స్కాం. జూన్ లో ఫోర్త్ సిటీ స్కాం.. జులై లో లగచర్ల,కంచ గచ్చిబౌలి భూ స్కాం. ఆగస్టు లో పిజీ మెడికల్ స్కాం. సెప్టెంబర్ లో హిల్ట్ స్కాం అక్టోబర్ లో పవర్ స్కాం. నవంబర్ లో సింగరేణి స్కాం. డిసెంబర్ లో కెఎల్ఎస్ఆర్ స్కాం.

కాంగ్రెస్ పాలనలో వారానికో స్కాం. తెలంగాణ రైజింగ్ కాదు సింకింగ్. టామ్ కామ్ గురించి రోజు టామ్

మిగతా.. 2లో

07

పోలింగ్ రోజున మరింత అప్రమత్తం

07

రక్త చరిత్రను చెరిపేద్దాం.. నవ చిత్రం రాసుకుందాం..

08

తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం సాధ్యమే

08

చెప్పాం... చేస్తున్నాం!

- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ తెలంగాణ
- పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు నాది భరోసా
- 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 కర్టెన్ రైజర్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం

తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి

ఢిల్లీ, మహానాడు: తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలుస్తుందని, రాష్ట్రంలో పెట్టే ప్రతి పెట్టుబడికి తనది భరోసా అని సీఎం హామీ ఇచ్చారు. హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సన్నాహక కార్యక్రమాన్ని ఢిల్లీలో గురువారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామి, అంతర్జాతీయ స్థాయి పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు, అధికారులు పాల్గొన్నారు.

సన్నాహక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన విధాన నిర్ణయాలు, ప్రభుత్వ సహకారం అందించేందుకు తాను వ్యక్తిగతంగా కృషి చేస్తానని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌కు నాలుగు వందల ఏళ్ల క్రితమే ప్రపంచ నగరంగా గుర్తింపు ఉందని సీఎం తెలిపారు. ప్రపంచీకరణ అనే మాట ప్రాచుర్యంలోకి రాకముందే అనేక దేశాల నుంచి వ్యాపారులు హైదరాబాద్‌కు వచ్చి వ్యాపారాలు చేసేవారని గుర్తు చేశారు. చార్మినార్ పరిసరాల్లో ముత్యాలు, సుగంధ ద్రవ్యాలు, నఖాసీ వస్తువుల వ్యాపారం జరిగేదని గుర్తు చేశారు.

నిజాం పాలనలో హైదరాబాద్‌లో అనేక చారిత్రక కట్టడాలు, అంతర్జాతీయ స్థాయి మ్యూజియాలు, టంకశాల, విమానాశ్రయం, రైల్వే వ్యవస్థ, విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయని సీఎం తెలిపారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో

మిగతా.. 2లో

మా రక్తం మరుగుతోంది

- కేటీఆర్ కళ్లున్నకబోది
- అసలు కేటీఆర్ న్యూస్ పేపర్లు చదువుతున్నాడా లేదా?
- మహారాష్ట్రలో కోటిన్నర మంది రైతులకు ఐదు వేల చొప్పున ఎల్ నీనో సాయం చేస్తోంది
- కర్ణాటకలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు
- తెలంగాణలో పవర్ హాలిడే లేదు: ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్: కేటీఆర్ కళ్లున్నకబోది. అసహనం, అహంకారం తప్ప కేటీఆర్ మాటల్లో మరొకటి లేదు. అమెరికాలో చదువుకుని, ఉద్యోగం చేశానని చెప్పుకునే కేటీఆర్ మతి లేకుండా ఎల్ నీనోపై మాట్లాడుతున్నాడు.. కరువు ఉందని ఒకసారి, కరువు లేదని మరోసారి మాట్లాడుతున్నాడు. .మతి లేకుండా అహంకారంతో తప్పుడు మాటలు మాట్లాడుతున్నాడు..

కర్ణాటక, మహారాష్ట్రలో కరువు లేదని కేటీఆర్ చెపుతున్నాడు. అసలు కేటీఆర్ న్యూస్ పేపర్లు చదువుతున్నాడా లేదా? మహారాష్ట్రలో కోటిన్నర మంది రైతులకు ఐదు వేల చొప్పున ఎల్ నీనో సాయం చేస్తోంది. కర్ణాటకలో పంటలు ఎండిపోతున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. చెత్త మాటలు, అహంకారం, అక్కసు, ఆవేశం, పచ్చి అబద్ధాలు తప్ప కేటీఆర్ మాట్లాడిన దాంట్లో ఏమీ లేదు..

ఎల్ నీనో సమయంలో మూసీ ప్రక్షాళన ఎలా చేస్తారని కేటీఆర్ మతి తప్పి మాట్లాడుతున్నాడు. కేటీఆర్ బుర్ర పెట్టి మాట్లాడటం లేదు. మూసీ ప్రాజెక్టుకు డీపీఆర్ లేదని చెపుతున్న కేటీఆర్.. లక్షన్నర కోట్లు ఖర్చు పెడుతున్నారని మాట్లాడుతున్నారు. డీపీఆర్ లేకుండానే లక్షన్నర కోట్లు అని కేటీఆర్ ఎలా చెపుతున్నాడు?

మిగతా.. 2లో

రాహుల్ నోట సేమ్ టు సేమ్ డైలాగ్ ..?

(డా.బాత్రిసు - మహానాడు చెన్నై బ్యూరో)

పహల్గామ్ దుర్ఘటన మీకు గుర్తు ఉండే ఉంటుంది.ఆ ఘటనలో ఉగ్రవాది ఒకడు భర్తను చంపొద్దని పెళ్ళి పాసు పారాణి రాలేదని నవ వధువు కాళ్ళు పట్టుకొని బతిమాలాడినపుడు వాడు అన్న పోయి మీ మోడీకి చెప్పు అనే వాక్యాన్ని రాహుల్ గాంధీ యధాతదంగా వాడటం పలు సందేహాలకు ఆజ్యం పోస్తోంది.

రామ్ లీలా నిరసనను పండుగ తరువాత పెట్టుకోవాలని ఛాంబర్ అఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ వ్యాపార సంఘం పెద్దలు రాహుల్ను అభ్యర్థించిన సమయంలో ఆయన పహల్గమ్ ఘటనలో ఉగ్రవాది పలికిన పోయి మీ మోడీ కి చెప్పండి అన్న డైలోగ్ ను పలకడం చర్చనీయాంశం అయ్యింది.రాహుల్ డైలాగ్ కి,పహల్గమ్ దుర్ఘటనపై అంతర్జాతీయ పటంలో వదారేణ్యుడిగా చెలామణి అవుతున్న సోరోస్ అనే పెద్ద



మనిషికి ఉన్న బాదరాయణ సంబంధం ఉందని తెలుస్తోంది.

రహస్య కథనాలు ప్రకారం 96 ఏళ్ల సోరోస్, ప్రపంచవ్యాప్తంగా ఉదారవాద మరియు అధికార వ్యతిరేక ఉద్యమాలకు తన వ్యక్తిగత సంపద నుండి బిలియన్ల డాలర్లను విరాళంగా ఇచ్చారు , దీంతో ఆయన మితవాదులలో చాలా మందికి ఇష్టమైన లక్ష్యంగా మారారు.యూదు మతానికి చెందిన హంగేరియన్ అమెరికన్ కూడా దశాబ్దాలుగా యూదు వ్యతిరేక దాడులకు , కుట్ర సిద్ధాంతాలకు కేంద్ర బిందువుగా మారారు.యాంటీ-డిఫమేషన్ లీగ్ చేసిన ఒక విశ్లేషణ ప్రకారం, మే నెలాఖరులో కేవలం నాలుగు రోజుల్లోనే, సోరోస్‌పై వ్యతిరేక ట్విట్టర్ పోస్టులు రోజుకు సుమారు 20,000 నుండి 500,000కు పైగా పెరిగాయి.

తీవ్రవాదం మరియు ధ్రువీకరణపై దృష్టి సారించే లండన్ థింక్ ట్యాంక్ అయిన 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ డైలాగ్', ఫేస్‌బుక్‌లో కూడా ఒక స్పష్టమైన పెరుగుదలను కనుగొంది. మే నెలలో ఫేస్‌బుక్‌లో సోరోస్‌ను 68,746 సార్లు ప్రస్తావించారు.

మిగతా.. 2లో

కష్టం, నష్టంలో కొండంత ధైర్యం రాక!

ప్రకృతి వైపరీత్యం సంభవించినప్పుడు మనుషులు కోల్పోయేది ఇళ్లు, పంటలు, ఆస్తులు మాత్రమే కాదు. అంతకంటే ముఖ్యంగా మానసిక స్థైర్యాన్ని, భవిష్యత్తుపై నమ్మకాన్ని కోల్పోతారు.

ప్రచండ గాలుల హోరు, ఇళ్లలోకి చేరిన నీరు, కళ్ల ఎదుటే నాశనమైన పొలాలు బాధితులను శారీరకంగానే కాక తీవ్రమైన మానసిక ఆందోళనకు (పోస్ట్ ట్రామాటిక్ స్ట్రెస్) గురిచేస్తాయి. తుఫాను వెళ్ళిపోయాక మిగిలేది గాలి వేగం కాదు, నిశ్శబ్దం. తడిసిన బట్టలతో కూలిన గోడల మధ్య నిలబడిన మనిషి గుండెలో అప్పుడు ఒకే ప్రశ్న మోగుతుంది: "ఇప్పుడు నేను ఒంటరినా?" ఆ ప్రశ్నకు జవాబు ఇవ్వగలిగేది ఏ ప్రకటనో కాదు, ఒక మనిషి తన ముందుకు నడిచి రావడమే.

గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'అర్నబ్' తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మొదట ఏరియల్ వ్యూ ద్వారా నష్ట తీవ్రతను అంచనా వేశారు. అక్కడితో ఆగకుండా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలోని చెయ్యేరు,

వేట్లపాలెం, గచ్చకాయలపొర గ్రామాలకు వెళ్ళారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతన్నలకు ధైర్యం చెప్పారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితుల దగ్గరకు వెళ్ళి మాట్లాడారు.

ఈ రాక ఎందుకు?

మనస్తత్వ కోణంలో విపత్తులో మనిషిని కుంగదీసేది కేవలం నష్టం కాదు, "నన్ను ఎవరూ పట్టించుకోవడం

మిగతా.. 2లో

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026 ||

కష్టం, నష్టంలో కొండంత ధైర్యం రాక!

మొదటిపేజీ తరువాయి..

లేదు” అనే భావన. నష్టాన్ని భరించవచ్చు, నిర్లక్ష్యాన్ని భరించడం కష్టం. అందుకే ఆపదలో ఉన్నవారికి సహాయం కన్నా ముందు “నేను చూస్తున్నాను, మీతో ఉన్నాను” అనే సాంత్వన కావాలి.

తడిబట్టలతో, అలసిన కళ్లతో ఉన్న ప్రజల ముందు అధికార పీఠంలోని వ్యక్తి నిలబడినప్పుడు ఒక మార్పు జరుగుతుంది. “మా కష్టం ఎవరికీ తెలియదు” అనే ఒంటరితనం, “మా కష్టం పెద్దలకు తెలిసింది” అనే భరోసాగా మారుతుంది. ఆ క్షణంలో బాధితుడు తను లెక్కలో లేని మనిషి కాదు, కొండంత సమాజం అండగా ఉంది అనే గౌరవమే మొదటి చికిత్స.

రైతుకు పంట అంటే ఆదాయం మాత్రమే కాదు; నెలల తరబడి పెట్టిన నమ్మకం, ఆశ, ఆత్మగౌరవం. నీట మునిగిన పొలం ముందు నిలబడిన రైతు తన కష్టమంతా ఒక్క రాత్రిలో కరిగిపోవడం చూస్తాడు. అలాంటి చోటికే వెళ్ళి, ఆ బురద నేలను చూసి, రైతు చేయి పట్టుకుని మాట్లాడటం కేవలం పరిశీలన కాదు. అది “నీ నష్టం నా మనసులో ఉంది” అనే మౌన ప్రకటన. జీవించే ఆశను, ఆత్మవిశ్వాసాన్ని తిరిగి వెలిగించేది ఇలాంటి మానవత్వమే.

ఇళ్లు వదిలి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్నవారికి ‘మేము ఒంటరివాళ్లం కాదు’ అనే నమ్మకం అత్యంత అవసరం. అక్కడ ముడుచుకుని కూర్చున్న వృద్ధురాలికి, తల్లికి, చిన్నారికి కావలసింది గంభీర ప్రసంగాలు కాదు; తమ మాట వినే చెవి, తమ కళ్లలోకి చూసే చూపు. ఒక ఆత్మీయ పలకరింపు వెయ్యి రూపాయల సహాయం కన్నా ఎక్కువ శక్తినిస్తుంది. భయం ఎంత వేగంగా వ్యాపిస్తుందో ధైర్యం కూడా అంతే. నాయకుడు వినేవాడిగా మారిన క్షణం, ప్రజలు నిలబడేవారిగా మారతారు.

ఏరియల్ వ్యూ నుంచి గ్రౌండ్ వ్యూ వరకు

ఆకాశం నుంచి చూస్తే నష్టం విస్తీర్ణంగా కనిపిస్తుంది; నేలపై నిలబడి చూస్తే ఒక కుటుంబపు కథగా కనిపిస్తుంది. మొదటిది నిర్ణయాలకు పునాది, రెండవది హృదయాలకు వంతెన.

ఈ రెండింటినీ కలపడంలోనే నాయకత్వం ఉంటుంది. అంతేకాదు, నాయకుడి రాకతో ప్రభుత్వ యంత్రాంగం కూడా యుద్ధప్రాతిపదికన సహాయక చర్యల్లోకి దిగుతుంది.

ఈ ధైర్యం నిలవాలంటే రాక తర్వాత చర్యలు రావాలి. అంచనాలు త్వరగా లెక్కలుగా మారాలి, నష్టపరిహారం ఆలస్యం లేకుండా రైతు చేతికి చేరాలి, పునరావాస కేంద్రాల్లోని వారికి ఇళ్లు, జీవనోపాధి మళ్ళీ దక్కాలి. భరోసా మొదటి అడుగు మాత్రమే; దాన్ని నిజం చేయడమే అసలైన పరీక్ష.

తుఫానులు వస్తాయి, పోతాయి. కానీ కష్టకాలంలో తమ దగ్గరకు నడిచి వచ్చినవారిని ప్రజలు జీవితాంతం గుర్తుంచుకుంటారు. నష్టం గాయం చేస్తుంది, కానీ “నేనున్నాను” అనే ఒక్క మాట ఆ గాయానికి మొదటి మందు అవుతుంది. అది జీవితం మీద మళ్లీ కొత్త ఆశలను నింపుతుంది.

ఏబీవీ ప్రచార ఆటోలపై దాడి

మొదటిపేజీ తరువాయి..

ఏబీవీ విశ్రాంత డీజీపీ స్థాయి అధికారి. విజయవాడ పోలీస్ కమిషనర్‌గా రెండుసార్లు పనిచేశారు. అలాంటి వ్యక్తి ప్రచారంపైనే దాడి జరగడం గమనార్హమని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి, బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి. పోలింగ్ ముగిసే వరకు అభ్యర్థులందరి ప్రచార వాహనాలు, కార్యకర్తలు, ప్రచార సామగ్రికి రక్షణ కల్పించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలి. నవంబర్ 1న ఓటర్లు నిర్భయంగా ఓటు వేసేలా సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రత పెంచాలని ఏబీవీ మద్దతుదారులు డిమాండ్ చేస్తున్నారు.

మా రక్తం మరుగుతోంది

మొదటిపేజీ తరువాయి..

మనస్సాక్షి లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నారు. పచ్చి అబద్ధాలు చెపుతున్నాడు.. మూసీ ప్రాజెక్టుపై జరిగింది ప్రజాభిప్రాయ సేకరణ కాదు..స్టేక్ హోల్డర్స్ మీటింగ్ మాత్రమే. స్టేక్ హోల్డర్స్ తో ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేసి వాళ్ల సలహాలు, సూచనలు తీసుకుంది.. గత ఏప్రిల్ నుంచే మూసీ వెబ్‌సైట్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరుపుతున్నాం.. బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్టేక్ హోల్డర్స్ అయితే తప్పకుండా సమావేశానికి పిలిచే వాళ్లం..

ానదీ ద్వారా టెండర్ డాక్యుమెంట్ క్లియరెన్స్ వచ్చిన తరువాత టెండర్లు పిలవడం జరిగింది..నిన్న నిర్వహించిన మీటింగ్, ప్రజాభిప్రాయ సేకరణ కాదు. అది ానదీ వారి సమక్షంలో నిర్వాసితులతో స్టేక్ హోల్డర్స్ మీటింగ్ జరిగింది . సుమారుగా 200 మంది ఈ మీటింగ్‌కు హాజరై, తమ తమ విన్నపాలను వినిపించారు.

ఫేజ్ 1లో 21 కి.మీ.ల మూసీ పునరుజ్జీవనానికి, రివర్‌ఫ్రంట్ అభివృద్ధికి డీపీఆర్ చేసి, రూ. 7,345 కోట్లు మంజూరు చేసి, అందుకు అనుగుణంగా అభివృద్ధి పనుల కోసం టెండర్లు పిలిచాం.. హైదరాబాద్‌లో తమ పార్టీ నూకలు చెల్లుతాయన్న భయంతోనే మూసీపై కేటీఆర్ అక్కసు వెళ్లగక్కుతున్నాడు. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో గుండు సున్నా అయింది..

తెలంగాణలో ఎలాంటి పవర్ హాలిడే లేదు.. రైతుల కోసం బహిరంగ మార్కెట్‌లో ఎంత ధరైనా చెల్లించి విద్యుత్ కొనుగోలు చేసి రైతులకు ఇచ్చాం. 20 వేల మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా సప్లై చేశాం.. విద్యుత్ లేకుండా నిలిచిపోయిన ఒక్క పరిశ్రమను, ఐటీ కంపెనీని కేటీఆర్ చూపించాలి. అధికారం పోయాక హాలిడే తీసుకున్నది బీఆర్ఎస్ పార్టీ.

ముఖ్యమంత్రి పదవి పోగానే ఫామ్‌హౌస్‌కు పోయి కేసీఆర్ హాలిడే తీసుకున్నాడు. గెస్ట్‌హౌస్‌ల్లో హాలిడేలు ఎంజాయ్ చేస్తున్నది మీరు. భూగర్భ జలాలు పడిపోయిన చోట రైతులు కొందరు ట్యాంకర్లతో నీళ్లు పోసి పంట కాపాడుకుంటున్నారు కానీ విద్యుత్ కోతల వల్ల కాదు. సన్నవడ్లను ఏడు రకాలకు తగ్గించడంపై హరీష్ రావు రాజకీయం చేశాడు..బోనస్ ఎగ్గొటడానికి అని మాట్లాడాడు.

ఇప్పుడు సన్నవడ్లకు రికార్డు స్థాయిలో ధర వస్తోంది.. పంట కూడా అధికంగా పండింది. రైతులకు మంచి చేసినా ఓర్వలేకపోతున్నారు. క్రాప్ హాలిడే అని మేం చెప్పలేదు.. నీటి వినియోగం ఎక్కువ ఉండే పంటలు వేయకుండా ఆరుతడి పంటలు మాత్రమే వేయాలని మేం చెప్పాం. పంట మార్పిడి గురించి మాత్రమే ప్రభుత్వం చెప్పింది..

కరోనా సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉన్నా మేం రాజకీయం చేయలేదు. ఏం చేయమంటే అది చేశాం. రైతులకు అండగా నిలబడాల్సిన ప్రతిపక్షం నీచ రాజకీయాలు చేయడం దారుణం. రైతులకు ఎల్ నీనోపై పూర్తి అవగాహన ఉంది.పంటల విషయంలో చైతన్యంతో ఉన్నారు..

కన్నెపల్లి దగ్గర నీళ్లు ఎత్తిపోయలేదని కేటీఆర్ మళ్లీ మళ్లీ అంటున్నాడు. నీళ్లు ఎత్తి ఎక్కడ పోయాలి..? మూడు బ్యారేజీల్లో నీళ్లు నిల్వ చేయొద్దని ఎన్డీఎస్ఏ చెప్పింది కదా..? కాళేశ్వరం కింద దేవాదుల దగ్గర నీళ్లు ఎత్తిపోస్తూనే ఉన్నాం. దాని కింద సీతారామసాగర్ దగ్గర కూడా నీళు ఎత్తిపోస్తున్నాం.. గోదావరి నుంచి చుక్క నీటిని ఆంధ్రాకు పోనివ్వడం లేదు..

కేటీఆర్, హరీష్ రావు వస్తే తెలంగాణలో గోదావరి ముగిసి ఆంధ్రప్రదేశ్‌లోకి ఎంటర్ అవుతున్న దగ్గరకు తీసుకెళ్లి చూపిస్తాం. గోదావరిలో దేవాదుల కింద లక్షన్నర ఇసుక బస్తాలను అడ్డం పెట్టి ఒక టీఎంసీ నీళ్లను నిల్వ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. గోదావరిలో ప్రతి నీటి చుక్కను తెలంగాణ ప్రభుత్వం ఒడిసిపట్టుకుంటుంది. కేటీఆర్, హరీష్ రావు లాంటి వాళ్లు మాట్లాడుతున్న అబద్ధాలు విని మా రక్తం మరుగుతోంది. కానీ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాన్ని గౌరవించాలి కాబట్టి మర్యాదగా వ్యవహరిస్తున్నాం.

తెలంగాణ రైజింగ్‌లో భాగస్వాములు కండి

మొదటిపేజీ తరువాయి..

చదువుకున్న సత్య నాదెళ్ల (మైక్రోసాఫ్ట్), అజయ్ బంగా (ప్రపంచ బ్యాంకు), శంతను నారాయణ్ (అడోబ్), ప్రేమ్ వత్స వంటి వారు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు అంతర్జాతీయ స్థాయి ప్రతిభావంతులను అందించడంలో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని సీఎం తెలిపారు.

రాజీవ్, పీవీ సేవలు మరువలేనివి

భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు సిద్ధమవుతున్న తరుణంలో దేశాభివృద్ధికి బాటలు వేసిన నాయకులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యువ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ కంప్యూటర్, టెలికం రంగాల్లో తీసుకొచ్చిన మార్పులు దేశ ప్రగతికి పునాది వేశాయని సీఎం కొనియాడారు. నేడు ఫోన్, ఇంటర్నెట్ లేని జీవితం ఊహించలేని పరిస్థితి ఏర్పడిందంటే అందుకు ఆనాటి సంస్కరణలే కారణమన్నారు. రాజీవ్‌గాంధీ హైదరాబాద్‌లో పైలట్ శిక్షణ పొందారని, అందుకే హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టామని సీఎం తెలిపారు.

1991లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన పీవీ నరసింహారావు దేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సమయంలో కీలక సంస్కరణలు తీసుకొచ్చారని సీఎం తెలిపారు. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త దిశ చూపారని వివరించారు. హైదరాబాద్ జీవన విధానంలోనే ప్రపంచ దృక్పథం ఉందని, సంస్కరణలు, పారిశ్రామిక అభివృద్ధి, వ్యాపార స్ఫూర్తి తెలంగాణ ప్రజల జీవన విధానంలో భాగమని రేవంత్‌రెడ్డి అన్నారు. 1991 నుంచి వివిధ రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పటికీ, హైదరాబాద్‌లో పెట్టుబడులకు అన్ని ప్రభుత్వాలు తమవంతు సహకారం అందించాయని తెలిపారు.

పెట్టుబడులు రెట్టింపు చేయండి..

తమ ఎదుట సుదీర్ఘ ప్రసంగం చేయడానికి తాను రాలేదని, పారిశ్రామికవేత్తల అభిప్రాయాలు తెలుసుకోవడానికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వ్యాపార, వాణిజ్య రంగాల్లో పారిశ్రామికవేత్తలకు తమకంటే ఎక్కువ అనుభవం ఉందని, వారి నుంచి నేర్చుకుని, సూచనలను అర్థం చేసుకుని అమలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించుకున్న పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడి మొత్తాన్ని, వ్యాపార వృద్ధిని, లాభాల అంచనాలను రెట్టింపు చేయాలని కోరారు. పారిశ్రామికవేత్తలు తమ లక్ష్యాలను చేరుకోవడానికి ప్రభుత్వం నుంచి ఏం కావాలో చెప్పాలని, విధానపరమైన మార్పుల నుంచి అవసరమైన సహకారం వరకు అన్నింటినీ అందించేందుకు వ్యక్తిగతంగా తాను బాధ్యత తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల తెలంగాణ

‘తెలంగాణ రైజింగ్-2047’ లక్ష్యం వికసిత్ భారత్-2047 దార్శనికతకు అనుగుణంగా ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగే సమయంలో దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 5 శాతం నుంచి 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎం వివరించారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సీఎం ప్రకటించారు.

కేంద్రంతో కలిసి రాష్ట్రాభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై పెట్టుబడిదారులకు సందేహాలు ఉండొచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అయితే, అభివృద్ధి విషయంలో రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరుకావడమే ఇందుకు నిదర్శనమని సీఎం తెలిపారు. దేశంలో ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించగా, వాటిలో హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, పుణెకు మూడు కారిడార్లు కేటాయించారని తెలిపారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో కొత్త విమానాశ్రయాల ఏర్పాటుకు కూడా కేంద్రం సహకరిస్తోందన్నారు.

రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, నేవీ లో-ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్‌తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్రం నుంచి సహకారం అందుతోందని సీఎం తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజాసేవ విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి విషయంలో ప్రభుత్వ అతిజోక్యానికి బదులు సమర్థ పాలన అవసరమని అభిప్రాయపడ్డారు. పారిశ్రామికవేత్తలు విజయాలు సాధించే మార్గంలో ఉన్న అడ్డంకులను తొలగించడమే తన బాధ్యతని తెలిపారు. హైదరాబాద్ పోటీ ఢిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు నగరాలతో కాదని, న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి ప్రపంచ నగరాలతోనేనని సీఎం అన్నారు.

ప్రపంచస్థాయి ఆలోచనలు, మెరుగైన విధానపరమైన సూచనలను పారిశ్రామికవేత్తలు అందించాలని కోరారు. వారి సూచనలను ప్రభుత్వ విధానాల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని, ఈ ప్రయాణంలో ప్రపంచ పెట్టుబడిదారులు భాగస్వాములు కావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతా కలిసి ముందుకు సాగితే చరిత్ర సృష్టించగలమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో ఎంపీలు అభిషేక్ మను సింఘ్వీ, రేణుకా చౌదరి, డాక్టర్ మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాంరెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన హైబ్రిడ్ విధానంలో కేబినెట్ భేటీ.

బాధితులకు భరోసా

మొదటిపేజీ తరువాయి..

పలువురు మహిళలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. పడిపోయిన పాకలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు నిబంధనల ప్రకారం పట్టాలు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.

బోట్లకు రిజిస్ట్రేషన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మత్స్యకారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, రిజిస్ట్రేషన్లకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వ యంత్రాంగం సమర్థంగా పనిచేసిందని ప్రశంసించిన ముఖ్యమంత్రి, అక్కడక్కడా ఉన్న సమస్యలను కూడా వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు తిరిగి వెళ్లే బాధితులకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకుల ప్యాకెట్‌తో పాటు ఖర్చుల కోసం నగదు అందిస్తామని చెప్పారు.

30 వేల మందితో సమన్వయం

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం రేయింబవళ్లు పనిచేసిందని ముఖ్యమంత్రి తెలిపారు. సుమారు 30 వేల మంది అధికారులను సమాయత్తం చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత మేర తగ్గించడమే లక్ష్యంగా పనిచేశామని చెప్పారు. గతంలో సంభవించిన తుఫాన్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగామన్నారు. అయినప్పటికీ దురదృష్టవశాత్తు ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

తుఫాన్ ప్రభావంతో కోనసీమ, పశ్చిమగోదావరి జిల్లాలు ఎక్కువగా దెబ్బతిన్నాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు పరిస్థితులను పర్యవేక్షించామని, రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ (ఆర్టీజీఎస్) ద్వారా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులతో సమన్వయం చేసుకున్నామని వివరించారు. తుఫాన్ కారణంగా కూలిపోయిన చెట్లను తొలగించి రహదారులపై రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. టెక్నాలజీని వినియోగించి చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. తుఫాన్ ప్రభావంతో కోనసీమ జిల్లాలోనే సుమారు 8 వేల విద్యుత్ స్తంభాలు కూలిపోయాయని ముఖ్యమంత్రి వెల్లడించారు.

విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి వెయ్యి మంది విద్యుత్ సిబ్బందిని పంపించాలని కోరినట్లు తెలిపారు. అవసరమైతే కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా సిబ్బందిని రప్పిస్తామని చెప్పారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించి వీలైనంత త్వరగా సరఫరాను పునఃప్రారంభిస్తామని స్పష్టం చేశారు. టెలికమ్యూనికేషన్ వ్యవస్థను కూడా పునరుద్ధరిస్తున్నట్లు వివరించారు. తుఫాన్లు రావని, ప్రభుత్వం అతిగా జాగ్రత్తలు తీసుకుంటోందని కొందరు విమర్శలు చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రస్తావించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న సహాయక చర్యలపైనా రాజకీయంగా మాట్లాడేవారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. ప్రజల రక్షణ, సంక్షేమమే ప్రభుత్వానికి ముఖ్యమని పేర్కొన్నారు.

దీర్ఘకాల సమస్యలకూ పరిష్కారం

తుఫాన్ బాధితులను పరామర్శించేందుకు క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు కూడా తన దృష్టికి వచ్చాయని ముఖ్యమంత్రి చెప్పారు. పూడిక పేరుకుపోవడంతో నీరు సముద్రంలోకి వెళ్లక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, చేపల వేటకు వెళ్లేందుకు మత్స్యకారులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ప్రకృతి విపత్తుల సమయంలోనే కాకుండా సాధారణ రోజుల్లోనూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాలన అందించడమే తన లక్ష్యమన్నారు.

అర్నబ్ తుఫాన్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై అదనపు భారాన్ని మోపిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ బాధితులకు సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన జల్ జీవన్ మిషన్‌ను గత ప్రభుత్వం సద్వినియోగం చేసుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

విద్యుత్ శాఖ సిబ్బందికి సీఎం అభినందన

కాట్రేనికోన మండలంలోని వివిధ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంలోతుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్ని దగ్గరుండి పరిశీలించారు. చెయ్యేరులో మార్గమధ్యలో కాన్వాయ్ దిగి విద్యుత్ పునరుద్ధరణ పనులు పరిశీలించారు. వీలైనంత వేగంగా మరమ్మతులు చేసి గ్రామాలకు విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు నిరంతరంగా శ్రమిస్తోన్న కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బందిని సీఎం అభినందించారు. ఈ పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాహుల్ నోట సేమ్ టు సేమ్ డైలాగ్ ..?

మొదటిపేజీ తరువాయి..

అంతకుముందు అత్యధికంగా 38,326 సోరోస్ ప్రస్తావనలు అక్టోబర్ 2018లో నమోదయ్యాయి. అప్పుడు, అమెరికా వెళుతున్న వలసదారుల బృందాలకు ఆయన సహాయం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆగ్రహపూరిత పోస్టులు వెలువడ్డాయి.

గత ఏడాది మే నెలలో యాంటీ-డిఫమేషన్ లీగ్ చేసిన ఒక విశ్లేషణ ప్రకారం, మే నెలాఖరులో కేవలం నాలుగు రోజుల్లోనే, సోరోస్‌పై వ్యతిరేక ట్విట్టర్ పోస్టులు రోజుకు సుమారు 20,000 నుండి 500,000కు పైగా పెరిగాయి.అమెరికా -చైనా సోరోస్ ను ఉగ్రవాద మిత్రుడిగా అభివర్ణిస్తున్నప్పటికీ సోరోస్ - దాతృత్వ సంస్థ ఓపెన్ సొసైటీ ఫౌండేషన్స్ ముఖ్య కమ్యూనికేషన్స్ అధికారి లారా సిల్బర్ వాటిని ఖండించడం మరో విశేషం.

రాహుల్ లీలని రామ్ లీలా కొనసాగిస్తుందా అంటే అందుకు గ్రగతులు ఇలా సమాధానం ఇస్తున్నాయి. ఈ నిరసన ప్రదర్శనకు .ప్రజల మద్దతు ఉన్నప్పటికీ, గట్టి వ్యతిరేకత కూడా ఉంది. కనుక ఒక సులభమైన విజయ సంకేతం కాదు.పూర్తి పతనం కంటే, కొంత పురోగతి మరియు చెప్పుకోదగిన విజయం సాధించడం సాధ్యమయ్యేలా కనిపిస్తోంది. కానీ, ఒక పెద్ద, నిలకడైన రాజకీయ విజయం స్పష్టంగా కనబడడం లేదు. గ్రహాలు దీనిని , శాశ్వత ప్రభావం అనిశ్చితంగా ఉన్న, వివాదాస్పదమైన పాక్షిక విజయంగా చూపుతున్నాయి ఈ ప్రదర్శన రాహుల్ కి . ఖర్చు తో పాటుగా గట్టి ఎదురుదెబ్బలను సూచిస్తోంది.

గ్రహాల తీర్పు మిశ్రమ లేదా పాక్షికంగా విజయవంతమైన ఫలితాల వైపు మొగ్గు చూపుతున్నాయి ---ఇది రాహుల్ కి స్పష్టమైన బ్లాక్ బస్టర్ విజయం కాదు, అలాగని పూర్తిగా వైఫల్యానికి బలమైన సూచన కూడా కాదు. ఈ చార్ట్ రాహుల్ విజయాలను ప్రతిపక్షంతో ముడిపెడుతున్నా ,ఆయనకు శాశ్వత రాజకీయ ప్రయోజనానికి అందిస్తున్నదనే సూచన అంత స్పష్టంగా లేదు.శనీశ్వరుడు వక్ర గతిలో ఉండి ఉద్యమాన్ని నీరు కార్చే ప్రమాదం హెచ్చుగా కనిపిస్తోంది.

కాంగ్రెస్ పార్టీ టామ్ కామ్ స్కాం

మొదటిపేజీ తరువాయి..

టామ్ చేస్తూ,జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ కూడా ప్రభుత్వ ఖర్చులు వైట్ పాస్ పోర్ట్ తో వెళ్లి వచ్చారు. తెలంగాణలో 40 లక్షల మంది నిరుద్యోగులున్నారు. రిజిస్టర్ కాని వాళ్లు ఇంకో 5,10 లక్షల మంది ఉంటారు.

ఏ ప్రభుత్వం కూడా వంద శాతం ఉద్యోగాలు కల్పించదు. అందుకే ఇతర దేశాలకు పంపి ఉద్యోగాలిచ్చేందుకు టామ్ కామ్ 2014 లో ఆనాడు కేసిఆర్ ప్రారంభించారు. బ్రోకర్ల ద్వారా మోసాలు, పాస్ పోర్ట్ సీజ్ చేయడం, ఒక జాబ్ అని చెప్పి ఇంకో జాబ్, వర్కింగ్ వీసా అని చెప్పి విజిటింగ్ వీసా ఇస్తూ మోసం జరిగేది. దాని నుండి రక్షణ కల్పించి ప్రభుత్వమే విదేశాలకు పంపాలని ఉద్దేశ్యంతో ఏర్పాటైంది టామ్ కామ్.

కానీ ఇపుడు కాంగ్రెస్ పాలనలో టామ్ కామ్.. టామ్ స్కాం గా అయిపోయింది . జర్మనీ లో టెక్నికల్ ఉద్యోగాలు, వేర్ హౌస్ ఉద్యోగాలు, నర్సింగ్ ఉద్యోగాలు, ఆస్ బిల్డింగ్, మెకాట్రానిక్స్,డ్రైవింగ్ వంటి ఉద్యోగాల కోసం ప్రభుత్వమే టామ్ కామ్ నోటిఫికేషన్, అడ్వర్టైజ్ మెంట్ ఇచ్చింది. ప్రభుత్వాన్ని నమ్మి వందలాది మంది ఆంధ్ర నుండి కూడా వచ్చి జాయిన్ అయ్యారు.

మంత్రి వివేక్ బిజినెస్ క్లాస్ లో జర్మనీ వెళ్లి, స్టార్ హోటల్ లో ఉండి, కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. జపాన్ సౌత్ కొరియాలో కూడా తిరిగొచ్చి నోటిఫికేషన్ ఇచ్చారు. ఇది కూడా ఉచితంగా కాదు, ఒక్కొక్కరు 4.1 లక్షలు కట్టాలన్నారు.

హైటెక్ సిటీలో 6 నెలల పాటు, గోతే ఇనిస్టిట్యూట్ సాయంతో జర్మనీ భాష నేర్పించారు. వాస్తవంగా గోతే ఇనిస్టిట్యూట్ జర్మనీ ప్రభుత్వ సాయంతో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో జర్మనీ భాష నేర్పిస్తుంది. అభ్యర్థులు చేరిన తర్వాత వారి చేత, క్యాండిడేట్ అగ్రిమెంట్ ఫాం మీద సంతకాలు తీసుకున్నారు. దీని మీద కోవలం ఫేర్ స్ట్రీట్ అనే కంపెనీ పేరు ఉంది. టామ్ కామ్ పేరు లేదు. ఇక్కడే మోసం జరిగింది.

జర్మనీ భాష లో ఎ1,ఎ2 బి1 బి2 లెవల్స్ ఉంటాయి. జర్మనీ వెళ్లాలంటే బి1 తప్పనిసరి. బి 1 లెవల్ ఎగ్జామ్ స్లాట్ బుక్ చేయడానికి మళ్లీ 20 వేలు కట్టమన్నారు. హైదరాబాద్ లో కాకుండా చెన్నై పంపారు. ఖర్చులన్నీ విద్యార్థులే భరించారు. వందల మంది జాయిన్ అయి బి1 పాస్ అయిన తర్వాత 10 మందిని కూడా జర్మనీకి పంపలేదు.

ఒక వ్యక్తి నవీన్ (పేరు మార్పు) జర్మనీ కి వెళ్లిన తర్వాత , అతనికి టెక్నికల్ ఉద్యోగం అని చెప్పి... బీఫ్,పోర్క్ ,మటన్ కట్ చేయాలని బలవంతం చేశారు. ఇది తట్టుకోలేక ఇండియా తిరిగొచ్చారు. అతన్ని పంపేటపుడు అతనికి ఇచ్చిన ఆర్డర్ కాపీలో కూడా టామ్ కామ్ పేరు లేదు. కేవలం ఫేర్ స్ట్రీట్ పేరు మాత్రమే ఉంది.

సేల్స్ మెన్ ఉద్యోగం అని చెప్పి, గోదాంలో ఉద్యోగం ఇస్తున్నారు, వివేక్ వెంకటస్వామి తమ పిల్లలతో ఇలాంటి పనులు చేయిస్తరా? మోసపోయిన అభ్యర్థులు ఇండియాకు అతి కష్టం మీద తిరిగొచ్చి, మా డబ్బు మాకివ్వాలని టామ్ కామ్ ఆఫీస్ కి వెళ్తే... ఫేర్ స్ట్రీట్ ను అడగాలంటున్నారు. ఇపుడు పిల్లలు టామ్ కామ్ కు డబ్బులు కట్టి, ఫేర్ స్ట్రీట్ కంపెనీని వెళ్లి ఎలా వాపస్ ఇవ్వమని అడగుతరు?

అసలు ఈ అభ్యర్థులు వివేక్ ను ,రేవంత్ ప్రభుత్వాన్ని నమ్మి వచ్చారు. ఫేర్ స్ట్రీట్ ను నమ్మి రాలేదు. కాంగ్రెస్ మంత్రులు కోటి రూపాయలతో బాత్రూం లు కట్టుకోవచ్చు, రేవంత్ రెడ్డి 200 కోట్లతో ఇల్లు కట్టుకోవచ్చు కానీ, పిల్లలకు డబ్బులు వాపస్ ఇవ్వరా? గతంలో మ్యాజిక్ బిలియన్ కంపెనీ ఉండగా, దాన్ని పక్కకు పెట్టి ఫేర్ స్ట్రీట్ కంపెనీని తెచ్చారు.

డ్రైవర్ ఉద్యోగాలను కూడా ఎ1 లెవల్ కావాలని చెప్పి , జాయిన్ అయిన తర్వాత బి 1 లెవల్ కావాలంటున్నారు. ఇలాంటి మోసాలు, బ్రోకర్లు ఉండద్దని టామ్ కామ్ తెస్తే..

కాంగ్రెస్ ప్రభుత్వమే నేరుగా మోసం చేస్తుంది. రేవంత్ రెడ్డి పేగులు మెడల వేసుకొనుడు, బోటి కొట్టుడు లాగా పిల్లలను అలా తయారు చేయాలని చూస్తున్నారు. రేవంత్ రెడ్డి సౌత్ కొరియా వెళ్లి తన సతీమణి పేరు మీద గీతా హ్యూందాయ్ షేర్ల లు తెచ్చుకున్నరు. కానీ పిల్లలకు ఏం ఇవ్వడం లేదు.

కార్మిక శాఖలో 150 కోట్ల ఇన్సురెన్స్ కుంభకోణం. ట్రయల్ బ్లేజర్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చి దోపిడీకి పాల్పడ్డారు.బతికున్న వారిని చనిపోయారని చెప్పి, ఫేక్ ఎఫ్ఐఆర్ లు అప్ లోడ్ చేసి లక్షల రూపాయలు దోచుకున్నరు. ఇంత జరిగినా మంత్రి వివేక్ , పోలీస్ స్టేషన్ లో ఫేక్ ఎఫ్ఐఆర్ ల మీద ఎందుకు కేసు పెట్టలేదు? కార్మిక శాఖ స్కాంలకు చిరునామాగా మారింది. అసలు మీకు ఏం కావాలో, ఎంత కావాలో చెప్పండి. బడ్జెట్ లో కేటాయించి ప్రజల నుండి నేరుగా వసూలు చేసుకోండి. కానీ ఇలా మోసం చేయకండి.

తను ఏజెన్సీ ఎవరిది?

కార్మిక శాఖలో ఎక్కడ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కావాలన్నా.. తను ఏజెన్సీ నుండే తీసుకోవాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. తను ఏజెన్సీ మంత్రి ఇలాకా అని తెలిసింది. ఏజెన్సీ పూర్వపరాలు తెలియకుండా, అనుభవం లేకుండా ఎలా కాంట్రాక్టు ఇస్తారు? మిగతా ఏజెన్సీలకు ఎందుకు ఇవ్వరు? దీని మీద మంత్రి నుండి ఎలాంటి స్పందన లేదు.

పేద బిడ్డల నుండి డబ్బులు తీసుకున్నారు. అన్నీ వాపస్ ఇవ్వాలి. ఫేర్ స్ట్రీట్ మీద కేసులు పెట్టాలి. విద్యార్థులను బెదిరిస్తున్న ఉద్యోగులపై కేసు పెట్టాలి. వివేక్, రేవంత్ బహిరంగ క్షమాపణ చెప్పాలి. ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోతే, వివేక్ వెంకట స్వామి తన 10 వేల కోట్ల విశాఖ ఇండస్ట్రీస్ కంపెనీ నుండి అయినా చెల్లించాలి.

ఇలా నిరుద్యోగులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ను గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓట్లకు వచ్చినపుడు నిరుద్యోగులు నిలదీయండి. జాబ్ క్యాలెండర్ పోయి, స్కాం క్యాలెండర్ వచ్చింది. బాధితులందరి తరపున న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ తరపున పోరాడుతం. ప్రభుత్వం మీద చీటింగ్, క్రిమినల్ బ్రీత్ ఆఫ్ ట్రస్ట్, వినియోగదారుల ఫోరం లో కేసులు పెడుతం.

నిజంగా ఉద్యోగాలు ఇస్తే వారి వివరాలు బయట పెట్టాలి. ఎవరికి ఇచ్చారు,ఏం ఉద్యోగం ఇచ్చారు, ఏ దేశంలో ఇచ్చారో తెలపాలి. కొండా సురేఖ బేషరతుగా, బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. ఇది తెలంగాణ ప్రజల ఇమేజ్ ని దెబ్బతీయడం. మహిళలందరికీ అవమానకరం. 509 ఐపిసి ప్రకారం నేరం. చింతిస్తున్నా, అలా అనకుండా ఉండాల్సింది అంటే సరిపోదు.

ప్రెస్ మీట్లో తుంగబాలు ,నారాయణ, రఘురాం ,అరుణ, యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

డిజిటల్ న్యూస్ పేపర్
www.mahanadumedia.com
శుక్రవారం అక్టోబర్ 30, 2026
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026

అందుకే ప్రజలు జగన్‌ను మడత పెట్టారు!

రెచ్చగొట్టే ధోరణి విడనాడి ప్రజాస్వామ్యబద్ధంగా ఓట్లడగాలి

జగన్‌కు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హితవు

పుంగనూరు/ అన్నమయ్య జిల్లా, మహానాడు: అన్నమయ్య జిల్లా పుంగనూరు మున్సిపాలిటీలో ఏకగ్రీవంగా ఎన్నికైన కూటమి కౌన్సిలర్లకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, సహచర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో కలిసి పుంగనూరు టీడీపీ కార్యాలయంలో ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేసి అభినందనలు తెలిపారు. ప్రజాప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని పుంగనూరు అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా పుంగనూరులో ప్రజలకు స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం కూడా లేని పరిస్థితులు ఉండేవని, ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునే వాతావరణం ఏర్పడిందని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా తమ నిర్ణయాన్ని వెల్లడించి, అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. పుంగనూరులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజకీయ నాయకత్వం మార్పును యువతతో పాటు ప్రజలు కోరుకుంటున్నారని మంత్రి అన్నారు. నేటి యువత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, మెరుగైన మౌలిక సదుపాయాలను ఆశిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే నాయకత్వానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చొక్కా మడత పెట్టా.. అంటూ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మంత్రి విమర్శలు చేశారు. రాజకీయాల్లో బెదిరింపులు, సవాళ్లు విసరడం కంటే ప్రజల ముందుకు వెళ్లి చేసిన అభివృద్ధి పనులను వివరించి ఓట్లు కోరడం ముఖ్యమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, వారి తీర్పును ప్రతి రాజకీయ పార్టీ గౌరవించాలని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అనుచిత వ్యాఖ్యలు చేయడం, ఘర్షణలకు ప్రేరేపించే ధోరణులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రజలు తమ ఓటు ద్వారా జగన్ ఒకసారి మడత పెట్టినా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని ఎద్దేవా చేశారు.

ఈవీఎంలైనా.. బ్యాలెట్లైనా కాంగ్రెస్‌కు ఓటమే

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

అమరావతి, మహానాడు: ఈవీఎంలైనా, బ్యాలెట్ పేపర్లైనా కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటమిని అంగీకరించలేక కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య వ్యవస్థలపై నిందలు వేస్తూ, ఓటు చోరీ పేరుతో బూటకపు ప్రచారానికి తెరలేపుతోందని విమర్శించారు. ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల విధానం మారినంత మాత్రాన విజయాలు దక్కవని పేర్కొన్నారు. ఈవీఎంలపై ఆరోపణలు చేయడం, బ్యాలెట్ పేపర్ల కోసం డిమాండ్ చేయడం వంటి చర్యలతో ప్రజల తీర్పును మార్చలేరని అన్నారు.

ప్రజల మద్దతు పొందేందుకు విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విశ్వసనీయ నాయకత్వం అవసరమని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు.

అయితే కాంగ్రెస్ పార్టీ ప్రజాభిమానాన్ని సంపాదించడంపై దృష్టి పెట్టకుండా, ఎన్నికల వ్యవస్థపై ఆరోపణలు చేస్తూ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎన్ని బూటకపు ప్రచారాలు చేసినా, ఎన్ని సాకులు వెతికినా ప్రజల తీర్పే అంతిమమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీయవద్దని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు.

గుంటూరు పశ్చిమలో రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు

కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి

ఎమ్మెల్యే గళ్లా మాధవి పిలుపు

గుంటూరు, మహానాడు: గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపు రూ.450 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పిలుపునిచ్చారు. గురువారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 25, 26, 27 డివిజన్లలో సత్తెనపల్లి శాసనసభ్యుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణతో కలిసి ఆమె విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడారు.

గత రెండున్నరేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఆయా డివిజన్లలో వైసీపీ కార్పొరేటర్లు ఉన్నప్పటికీ, కూటమి నాయకులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రాంత రూపురేఖలను సమూలంగా మార్చివేశారని తెలిపారు. ప్రస్తుతం ఎటు చూసినా పరిశుభ్రమైన రహదారులు, కాలువలు కనిపిస్తున్నాయంటే అది కూటమి నాయకుల నిబద్ధతేనని స్పష్టం చేశారు.

నగర మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణతో పాటు 25వ డివిజన్ అభ్యర్థి త్రిపుర వాసవి, 26వ డివిజన్ అభ్యర్థి షాజహాన్, 27వ డివిజన్ అభ్యర్థి ఉల్లి గోపాల్‌లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి అభ్యర్థులను ఆశీర్వదించాలని, నగర సమగ్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అనంతరం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి పఠాన్ షమా, మేయర్ అభ్యర్థి కోవెలమూడి లక్ష్మీ అపర్ణకు మద్దతుగా ఎమ్మెల్యే గళ్లా మాధవి, హజ్ కమిటీ చైర్మన్ హాసన్ బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

24 గంటల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

అర్నబ్ తుపానుతో విద్యుత్ శాఖకు రూ.500 కోట్ల నష్టం

పశ్చిమగోదావరి జిల్లాలో 3,700 స్తంభాలు ధ్వంసం

రంగంలో 1,700 మంది సిబ్బంది.. తెలంగాణ నుంచి మరో 500 మంది

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటన

భీమవరం, మహానాడు: అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, 24 గంటల్లో సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి, పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో గురువారం ఆయన పర్యటించి, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, రహదారులు, పంట పొలాలను పరిశీలించారు. పాలకొల్లు, భీమవరం, నరసాపురం ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించారు. బాధిత ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం భీమవరం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాలు, తాగునీటి సరఫరా, రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణపై సమీక్షించారు.

తుపాను కారణంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు ప్రాథమికంగా సుమారు రూ.500 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు మంత్రి తెలిపారు. పూర్తిస్థాయి అంచనాల అనంతరం నష్టం వివరాలు వెల్లడవుతాయన్నారు. ప్రస్తుతం 1,700 మంది సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారని, రాష్ట్రంలోని మూడు డిస్కమ్‌ల నుంచి అదనంగా మరో 500 మందిని రప్పిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ నుంచి కూడా 500 మంది విద్యుత్ సిబ్బంది పునరుద్ధరణ పనుల్లో భాగస్వాములయ్యారని చెప్పారు.

అర్నబ్ తుపాను ప్రభావం పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ వ్యవస్థపై తీవ్రంగా పడిందని మంత్రి తెలిపారు. జిల్లాలో సుమారు 3,700 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా గుర్తించారని, దాదాపు 400 గ్రామాల్లో సరఫరాకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించారు. తుపాను తీరం దాటిన నరసాపురం, పరిసర గ్రామాల్లో నష్టం అధికంగా ఉందన్నారు. ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయని, ఒక ప్రాంతంలో పనులు పూర్తయిన వెంటనే అక్కడి సిబ్బందిని మరో ప్రాంతానికి తరలించి పునరుద్ధరణ వేగం పెంచాలని సూచించారు. అవసరమైన చోట అదనపు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర సామగ్రిని వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

తుపానుతో దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం నుంచే పంట నష్టం వివరాలను సేకరించి, ప్రభుత్వానికి నివేదిక అందించాలని సూచించారు. రైతులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, తుపాను బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, రోడ్లపై పడిపోయిన చెట్లు, విద్యుత్ స్తంభాలను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. మొదట ఏరియల్ వ్యూ ద్వారా ప్రభావిత ప్రాంతాలను సీఎం పరిశీలించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలోని చెయ్యేరు, వేట్లపాలెం, గచ్చకాయలపొర గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతన్నలకు ధైర్యం చెప్పారు. పునరావాసకేంద్రాల్లో ఉన్న బాధితుల వద్దకు వెళ్లి మాట్లాడారు.

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు
Mahanaadu Media
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం అక్టోబర్ 30, 2026

అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలంలో అర్నబ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్ని సీఎం పరిశీలించారు. చెయ్యేరు వద్ద కాన్వాయ్ దిగి విద్యుత్ పునరుద్ధరణ పనుల్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బందిని సీఎం అభినందించారు.

33వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి చేరుబొమ్ము స్నేహ ముమ్మర ప్రచారం!

ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు బీజేపీ సీనియర్ నాయకులు బబ్బూరి భూపాల్, ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి శ్రేణులతో కలిసి స్నేహకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల మద్దతు కోరారు.

33వ డివిజన్ అభివృద్ధి కోసం స్నేహకు సైకిల్ గుర్తుపై, మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు గ్లాస్ గుర్తుపై ఓటు వేసిలి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం

అమలాపురం, మహానాడు:
అమలాపురం మున్సిపాలిటీలోని 10వ వార్డులో కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, మెట్ల రమణబాబు ప్రచారం నిర్వహించారు. 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గండి స్వామి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి నల్ల శ్రీధర్‌కు మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.

ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అమలాపురం మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు.

ఏపీకి తెలంగాణ విద్యుత్ సహాయక బృందాలు

చంద్రబాబు విజ్ఞప్తికి
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూల స్పందన

హైదరాబాద్, మహానాడు:
తుఫాన్ ప్రభావంతో విద్యుత్ వ్యవస్థ దెబ్బతిని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అండగా నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించిన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు విద్యుత్ సహాయక బృందాలను పంపించాలని అధికారులను ఆదేశించారు.

ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్ ప్రభావంతో అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను చంద్రబాబు నాయుడు భట్టి విక్రమార్కకు వివరించారు. తుఫాన్ కారణంగా పంటలకు నష్టం వాటిల్లడంతో పాటు విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం 16 వేలకు పైగా విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని, వందలాది గ్రామాల్లో విద్యుత్ సరఫరా

నిలిచిపోయిందని వివరించారు.

ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు సిబ్బంది, యంత్రాలు అవసరమని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వ సహాయాన్ని కోరారు. పునరుద్ధరణ పనులను వేగవంతం చేసేందుకు సాంకేతిక సహాయక బృందాలను పంపించాలని, క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను త్వరగా బాగు చేసేందుకు అవసరమైన యంత్రాలను సమకూర్చాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కూడా గురువారం భట్టి విక్రమార్కకు ఫోన్ చేసి సహకారం అందించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించిన అనంతరం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు సహాయక బృందాలను పంపించాలని ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డిలను ఆదేశించారు.

ఏపీ ప్రభుత్వం కోరిన సహాయాన్ని అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు విద్యుత్ సరఫరాను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్ తక్షణ చర్యలు చేపట్టారు. విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో పాల్గొనేందుకు ఎస్పీడీసీఎల్ ఉద్యోగులతో సహాయక బృందాలను సిద్ధం చేసి గురువారం ఆంధ్రప్రదేశ్‌కు పంపించారు.

ఆంధ్రప్రదేశ్‌లో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్ల మరమ్మతులతో పాటు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనుల్లో తెలంగాణ నుంచి వెళ్లిన సహాయక బృందాలు సహకారం అందించనున్నాయి. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థను వీలైనంత త్వరగా పునరుద్ధరించి ప్రజలకు సాధారణ జీవన పరిస్థితులను కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు.

ప్రకృతి విపత్తుల సమయంలో ప్రాంతీయ భేదాలకు అతీతంగా బాధితులకు అండగా నిలవాలనే మానవీయ దృక్పథంతో తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. చంద్రబాబు నాయుడు చేసిన విజ్ఞప్తికి భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి సహాయక బృందాలను పంపించడం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సోదరభావానికి, ప్రజల మధ్య ఉన్న ఆత్మీయ బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు తెలంగాణ అందిస్తున్న సహకారం దోహదపడనుంది.

కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లే

కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల మధ్య సమన్వయంతో నగరాభివృద్ధి
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్

విశాఖపట్నం, మహానాడు:
కూటమి అభ్యర్థులకు ఓటు వేయడం ద్వారా నగరాభివృద్ధికి బాటలు వేయవచ్చని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. విశాఖపట్నం నగరంలోని 88వ వార్డు గొంతినవానిపాలెం, 98వ వార్డు శ్రీనగర్, 85వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో గురువారం ఆయన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణంరెడ్డి నరసింగరావుతో కలిసి కూటమి నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ కూటమి అభ్యర్థులకు మద్దతు కోరారు.

88వ వార్డు కూటమి అభ్యర్థి సిరసపల్లి నూకరాజుకు, 98వ వార్డు అభ్యర్థి దేనంకొండ కృష్ణంరాజుకు, 85వ వార్డు అభ్యర్థి గొర్రెపాటి సునీతకు కమలం గుర్తుపై, మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పీవీఎన్ మాధవ్ ప్రజలను కోరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని తెలిపారు. స్థానిక సంస్థల్లోనూ కూటమి ప్రజాప్రతినిధులు ఉంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరాభివృద్ధికి మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రం, స్థానిక సంస్థల మధ్య సమన్వయమే అభివృద్ధికి కీలకమని స్పష్టం చేశారు.

మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రజలకు చేరేలా కూటమి కృషి చేస్తుందని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ గొర్లె సత్యనారాయణ, సంతోష్ నాయుడు, పావని, వరహాలరావు, జాగారపు శ్రీను, కిరణ్ శర్మ, బగ్గు ఈశ్వరరావు, ప్రసాద్, గోవింద్, నాయుడు, రమాదేవి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండ

సీఎంతో కలిసి ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ సానా సతీష్ బాబు

కోనసీమ, మహానాడు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు గురువారం అర్నబ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత ఏరియల్ వ్యూ ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి, అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన మండలంలో పర్యటించారు.

ఈ సందర్భంగా చెయ్యేరు, వెట్లపాలెం, గచ్చకాయలపోర గ్రామాలను సందర్శించి తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను తెలుసుకుని వారికి భరోసా కల్పించారు. తుఫాన్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులను ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

అనంతరం పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న బాధితులను పరామర్శించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎదురైన ఇబ్బందులపై ఆరా తీశారు.

పురపోరుకు పటిష్ట పోలీసు బందోబస్తు

ఎన్నికలకు 36,351 మంది పోలీసులు
నవంబరు 1న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో పోలింగ్
డ్రోన్లు, సీసీటీవీలు, వీడియో చిత్రీకరణతో నిరంతర నిఘా
సున్నిత, అతి సున్నిత కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత
నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి
రాష్ట్ర ఎన్నికల సంఘం

విజయవాడ, మహానాడు: రాష్ట్రంలో నవంబరు 1న నిర్వహించనున్న మున్సిపాలిటీలు, నగర పంచాయతీల ఎన్నికల పోలింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,351 మంది పోలీసు సిబ్బందిని మోహరించినట్లు తెలిపింది. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తుతో పాటు డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో చిత్రీకరణ ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు వివరించింది.

పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల భద్రత కోసం జిల్లాల్లో అందుబాటులో ఉన్న 32,276 మంది పోలీసు సిబ్బందితో పాటు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ (ఏపీఎస్పీ) నుంచి 2,730 మంది, ఇతర విభాగాల నుంచి 1,345 మందిని సమీకరించారు. మొత్తం 36,351 మందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

ర్యాంకుల వారీగా విధులు నిర్వహించనున్న సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి.
- ఎస్పీలు - 34
- అదనపు ఎస్పీలు - 52
- డీఎస్పీలు - 152
- సీఐలు/ఆర్ఐలు - 662
- ఎస్ఐలు/ఆర్ఎస్ఐలు - 1,564
- ఏఎస్ఐలు/ఏఆర్ఎస్ఐలు - 2,111
- సివిల్ హెడ్ కానిస్టేబుళ్లు/ఏఆర్‌హెచ్‌సీలు - 4,505
- సివిల్ పోలీసు కానిస్టేబుళ్లు/ఏఆర్‌పీసీలు - 17,017
- హోంగార్డులు - 6,179

ఎన్నికల బందోబస్తులో భాగంగా రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్సెస్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, చెక్‌పోస్టులు సహా వివిధ విభాగాలకు సిబ్బందిని కేటాయించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.
- రూట్ మొబైల్స్: 1,543 బృందాలు/యూనిట్లకు 3,103 మంది.
- స్ట్రైకింగ్ ఫోర్సెస్: 481 బృందాలకు 1,479 మంది.
- స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సెస్: 347 బృందాలకు 1,394 మంది.
- ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు:లి 405 బృందాలకు 415 మంది.
- చెక్‌పోస్టులు/స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు: 414 బృందాలకు

2,516 మంది.
- రోడ్ ఓపెనింగ్ పార్టీలు: 933 మంది.
- బ్యాలెట్ బాక్సుల స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత: 111 కేంద్రాలకు 4,655 మంది.
- పంపిణీ కేంద్రాల వద్ద బందోబస్తు: 525 మంది.
- ఇతర విధులు: షాడో పార్టీలు, డీఎస్పీ, అదనపు ఎస్పీ, ఎస్పీ రిజర్వ్ పార్టీలు, శాంతిభద్రతల పికెట్లకు కలిపి 5,405 మంది.
- కమ్యూనికేషన్ విభాగం: 500 మంది.

ఈ బలగాలన్నింటినీ సమన్వయం చేస్తూ ఎన్నికల భద్రతను పర్యవేక్షించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.

రాష్ట్రవ్యాప్తంగా గుర్తించిన 4,372 పోలింగ్ స్టేషన్ లొకేషన్ల పరిధిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. వీటిలో అతి సున్నితమైన 671 కేంద్రాలకు 3,355 మంది, సున్నితమైన 1,233 కేంద్రాలకు 4,943 మంది పోలీసు సిబ్బందిని కేటాయించారు. ఆయా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. డ్రోన్లు, సీసీటీవీ కెమెరాలు, వీడియో చిత్రీకరణ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించనున్నారు.

పోలింగ్ సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించింది.

ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి, ప్రలోభాలకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం పిలుపునిచ్చింది. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని కోరింది.

ప్రతి ఓటరూ నిర్భయంగా ఓటు వేసేలా అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తుందని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఇదేనా పొత్తు ధర్మం?

జనసేన

కూటమి ధర్మం అమలు కావాలి
జనసేన కార్యకర్తలకు న్యాయం జరగాలి
ఎంపీటీసీ స్థానాల కేటాయింపుపై స్పష్టత ఇవ్వాలి

ఉదయగిరి, మహానాడు: ఉదయగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీకి ఎంపీటీసీ స్థానాల కేటాయింపులో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కూటమి ధర్మాన్ని పాటించాలని జనసేన నాయకులు, జనసైనికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ నాయకులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు బహిరంగ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో జనసేనకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి పొత్తు ధర్మం ప్రకారం జనసేనకు కనీసం ఎనిమిది ఎంపీటీసీ స్థానాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని నాయకులు తెలిపారు. దీంతో డమ్మీ అభ్యర్థులతో కలిపి తమ పార్టీ తరఫున దాదాపు 25 నామినేషన్లు దాఖలు చేశామని పేర్కొన్నారు. అయితే చివరి దశలో నాలుగు, ఐదు స్థానాలు ఇస్తామని చెప్పారని వివరించారు. సీతారాంపురంలో ఒక స్థానం ఏకగ్రీవమైనప్పటికీ, మిగిలిన స్థానాల విషయంలో ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదో స్పష్టమైన సమాధానం ఇవ్వాలని కోరారు.

తాము నామినేషన్లు వేసిన స్థానాల్లో కొన్ని చోట్ల తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను తమకు పోటీగా ఎందుకు నిలబెట్టారని ప్రశ్నించారు. ఈ నిర్ణయాలు ఎవరి అనుమతితో తీసుకున్నారని, ముందుగా కూటమి నాయకుల మధ్య చర్చించి నిర్ణయాలు తీసుకోలేదా అని నిలదీశారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీకి ఇచ్చిన హామీలను గౌరవించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. జనసేన పార్టీ ఎదుగుదల కొంతమంది స్థానిక నాయకులకు ఇష్టం లేదా అనే సందేహాన్ని కూడా వ్యక్తం చేశారు.

జలదంకి బిట్-1లో పోటీ చేయాలని ఎమ్మెల్యే సూచించడంతో తాము నామినేషన్ వేయడానికి సిద్ధమయ్యామని జనసేన నాయకులు తెలిపారు. అయితే అప్పటికే తెలుగుదేశం పార్టీ నుంచి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా, తాము కోరిన స్థానంపై స్పష్టత ఇవ్వకుండా వేములపాడు స్థానం ఇస్తామని చెప్పడం అర్థం కాలేదన్నారు.

అన్నవరం బిట్-2తో పాటు వేములపాడు స్థానాన్ని కూడా తాము కోరామని వివరించారు. ఈ అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని అడిగితే, అందరూ నామినేషన్లు వేయాలని, ఆ తర్వాత కూర్చొని మాట్లాడుకుందామని చెప్పారని తెలిపారు. అయినప్పటికీ నామినేషన్లు దాఖలు చేసిన తర్వాత సాయిపేట, అన్నవరం బిట్-2, జీకొండారెడ్డిపల్లి, విజయమూరు బిట్-5 వంటి ప్రాంతాల్లో తమకు పోటీగా అభ్యర్థులను నిలబెట్టడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా గతంలో జనసేన పార్టీకి ప్రాతినిధ్యం లభించిన విజయమూరు బిట్-5లోనూ పోటీ ఏర్పడటానికి కారణమేంటని ప్రశ్నించారు. అక్కడ కూడా తమ పార్టీ అభ్యర్థికి అవకాశం కల్పించకపోవడానికి గల కారణాలను వెల్లడించాలని కోరారు.కూటమిలో సమన్వయం కోసం కమిటీలను ఏర్పాటు చేసినప్పుడు అన్ని పార్టీల అభిప్రాయాలను గౌరవించి నిర్ణయాలు తీసుకుంటారని ఆశించామని జనసేన నాయకులు పేర్కొన్నారు. అయితే క్షేత్రస్థాయిలో తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న పరిస్థితులను చూస్తుంటే సమన్వయ కమిటీ నిర్ణయాలకు ఎంత ప్రాధాన్యం ఉందనే ప్రశ్న తలెత్తుతోందన్నారు.పార్టీ క్యాడర్‌కు తాము ఏం సమాధానం చెప్పాలని, జనసైనికులకు ఇచ్చిన హామీలపై ఏం వివరణ ఇవ్వాలని ప్రశ్నించారు. పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం జరగకపోతే వారి ప్రశ్నలకు ఎవరు సమాధానం చెబుతారని నిలదీశారు.

అధిష్ఠానం వెంటనే స్పందించాలి

ఈ వ్యవహారంపై జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం, ఎన్డీఏ కూటమి రాష్ట్ర నాయకత్వం వెంటనే స్పందించి సమస్యను పరిశీలించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఐదు డిమాండ్లను ముందుంచారు. జనసేన పార్టీకి కనీసం ఎనిమిది ఎంపీటీసీ స్థానాలు ఇస్తామని ఇచ్చిన హామీపై స్పష్టత ఇవ్వాలి. జనసేన నామినేషన్లు వేసిన స్థానాల్లో ఇతర కూటమి అభ్యర్థులను బరిలోకి దించిన నిర్ణయాలపై వివరణ ఇవ్వాలి. స్థానిక నాయకత్వం తీసుకున్న నిర్ణయాలపై సమీక్ష నిర్వహించాలి. జనసేన కార్యకర్తలకు, స్థానిక నాయకులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. భవిష్యత్తులో కూటమి భాగస్వామ్య పార్టీల మధ్య ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా స్పష్టమైన విధానాన్ని రూపొందించాలి.

కూటమికి వ్యతిరేకం కాదు

తాము కూటమికి వ్యతిరేకం కాదని, కూటమిలో భాగస్వాములుగా ఉన్నందునే పరస్పర గౌరవం, నమ్మకం, ఇచ్చిన మాటకు కట్టుబాటు ఉండాలని కోరుతున్నామని జనసేన నాయకులు స్పష్టం చేశారు. పొత్తు అంటే కేవలం ఎన్నికల సమయంలో కలిసి ఉండటం మాత్రమే కాదని, భాగస్వామ్య పార్టీలకు గౌరవం ఇవ్వడం, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం కూడా పొత్తు ధర్మంలో భాగమేనని పేర్కొన్నారు. ఈ అంశంపై జనసేన, తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి నాయకత్వం వెంటనే స్పందించి స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026

ప్రతి రైతుకూ భరోసా కల్పించాలి

వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు

అమరావతి, మహానాడు: అర్నాబ్ తుఫాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, ఉద్యానవన, పశుసంవర్ధక, మత్స్య శాఖలకు సంభవించిన నష్టాలపై రాష్ట్ర వ్యవసాయ, అనుబంధ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం సమీక్ష నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, నాలుగు శాఖల కమిషనర్లు, డైరెక్టర్లతో సమావేశమై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఒక్క రైతుకూ అన్యాయం జరగకుండా సమగ్ర నష్టాల అంచనా చేపట్టడంతోపాటు, తక్షణ చర్యల ద్వారా పంటలను కాపాడేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

రాష్ట్రంలోని 16 జిల్లాల పరిధిలో 291 మండలాలు, 7,613 గ్రామాల్లో 5,42,003 మంది రైతులకు చెందిన 3,51,962.60 హెక్టార్లలో పంటలు నీటమునిగాయి. ఇందులో వరి పంట 3,45,582.60 హెక్టార్లలో ప్రభావితమైంది. 15 జిల్లాల్లోని 215 మండలాలు, 1,218 గ్రామాల్లో 77,431 మంది రైతులకు చెందిన 22,457.75 హెక్టార్ల ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి (ఎస్‌డీఆర్ఎఫ్) నిబంధనల ప్రకారం ప్రాథమిక ఇన్‌పుట్ సబ్సిడీ అంచనా రూ.99.23 కోట్లుగా నమోదైంది.

12 జిల్లాల్లో 46 ఆవులు, గేదెలు, 63 గొర్రెలు, మేకలు, 32 దూడలు, 7,656 కోళ్లు మృతి చెందాయి. మరో 140 పశువుల షెడ్లు దెబ్బతిన్నాయి. వీటికి సంబంధించి ప్రాథమిక ఆర్థిక సహాయం అంచనా రూ.50.38 లక్షలుగా నిర్ధారించారు. తొమ్మిది జిల్లాల్లో 1,884 పడవలు, 3,224 వలలు దెబ్బతినగా, 11,483.39 ఎకరాల ఆక్వా సాగు ప్రభావితమైంది. 61 చెరువులకు నష్టం వాటిల్లింది. మొత్తం ప్రాథమిక నష్టాన్ని రూ.176.82 కోట్లుగా అంచనా వేశారు.

అక్టోబర్ 30 నుంచి నాలుగు శాఖల సిబ్బంది పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పనిచేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. ప్రతి రైతును సంప్రదించి, ప్రతి పొలాన్ని పరిశీలించి పంట విస్తీర్ణం, నష్టం తీవ్రతను కచ్చితంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఏ ఒక్క రైతు వివరాలూ మిస్ కాకుండా, నష్టాన్ని పాక్షికంగా నమోదు చేసే పొరపాట్లకు తావులేకుండా నాణ్యమైన ఎన్యూమరేషన్ చేపట్టాలని సూచించారు.

నాలుగు శాఖల క్షేత్రస్థాయి సిబ్బంది సెలవులను రద్దు చేయాలని, అత్యవసర వైద్య కారణాలు వంటి అనివార్య పరిస్థితుల్లో మాత్రమే అనుమతించాలని సూచించారు.

ఎన్యూమరేషన్ ప్రక్రియలో జాప్యం జరగకుండా సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాలకు తుఫాను ప్రభావం లేని ప్రాంతాల నుంచి అదనపు సిబ్బందిని తక్షణమే నియమించాలని ఆదేశించారు.

ప్రతి రైతుకూ న్యాయం జరగాలని, ప్రతి పొలాన్ని పరిశీలించి సమగ్ర నష్టాల అంచనా వేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. అదే సమయంలో పంటలను కాపాడేందుకు అందుబాటులో ఉన్న ప్రతి అవకాశాన్నీ వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు, శాస్త్రవేత్తలు సమన్వయంతో పనిచేసి రైతులకు క్షేత్రస్థాయిలో భరోసా కల్పించాలని తెలిపారు. నష్టాన్ని అంచనా వేయడంతోపాటు, నష్టాన్ని తగ్గించడంపైనా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.

ఏబీవీకి క్రైస్తవ సంఘాల మద్దతు

విజయవాడ, మహానాడు:

విజయవాడ అభివృద్ధి కోసం ఈసారి విజయవాడ మేయర్‌గా స్వతంత్ర అభ్యర్థి ఏ.బి. వెంకటేశ్వరరావుని గెలిపించుకుందామని ఇండియన్‌క్రిస్టియన్‌సెక్యులర్‌పార్టీ, పొలిటికల్‌ఫ్రంట్‌ఆఫ్ ఇండియా ప్రతినిధి కేసీఆర్, ఆల్‌ఇండియా దళిత్‌క్రిస్టియన్‌సంఘాల సమాఖ్య, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు రెవరెండ్ డాక్టర్‌ఎంపీఆర్, విజయవాడ నగర కమిటీ ఇన్‌ఛార్జి బిషప్ కెన్నడీ, క్రిస్టియన్‌పొలిటికల్‌ఫ్రంట్‌ఆఫ్‌ఇండియా జాతీయ కన్వీనర్ జెరూసలేం మత్తయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'మన నగరం బాగుపడాలంటే ఎవరో వస్తారని ఎదురుచూడకూడదు. మన సమస్యలను మనమే గుర్తించాలి. మన హక్కులను మనమే కాపాడుకోవాలి. మన ప్రజాప్రతినిధులను మనమే ప్రశ్నించాలి. పార్టీలకంటే ప్రజలు ముఖ్యం. పదవులకంటే సేవ ముఖ్యం. మాటలకంటే చేతలు ముఖ్యం. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలకంటే, ఎన్నికల తర్వాత చేసే పనులే ముఖ్యం. అందుకే అభ్యర్థి ఏ పార్టీకి చెందినవారనే దానికంటే, ఆయనకు ప్రజాసేవ పట్ల ఎంత నిబద్ధత ఉంది? ఎంత నిజాయితీ ఉంది? ప్రజలకు ఎంత జవాబుదారీగా ఉంటారు? అనే విషయాలను పరిశీలిద్దాం. మన ఓటును అమ్ముకోకుండా, మన భవిష్యత్తును తాకట్టు పెట్టకుండా, నిజాయితీగా పనిచేసే నాయకులను ఎన్నుకుందాం. గెలిచినవారిని అభినందిద్దాం. తప్పు చేస్తే ప్రశ్నిద్దాం. మంచి చేస్తే ప్రోత్సహిద్దాం. మన నగరం మన ఇల్లు. మన ప్రజలు మన కుటుంబం. మన పాలన మన బాధ్యత..' అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీరామ్ గెలిస్తేనే డివిజన్ అభివృద్ధి సాధ్యం

బీజేపీ అభ్యర్థికి ఎంపీ కేశినేని చిన్ని, బుద్దా వెంకన్న మద్దతు

విజయవాడ పశ్చిమ, మహానాడు:

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 49వ డివిజన్ నుంచి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల మద్దతుతో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న అడ్డూరి శ్రీరామ్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ఉత్సాహంగా పాల్గొని అభ్యర్థికి మద్దతుగా ప్రచారం చేశారు.

విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ (చిన్ని), విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బుద్దా వెంకన్న ముఖ్య అతిథులుగా పాల్గొని అడ్డూరి శ్రీరామ్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ.. అడ్డూరి శ్రీరామ్ గెలిస్తేనే 49వ డివిజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో డివిజన్‌లోని సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలంతా కూటమి

అభ్యర్థిని ఆశీర్వదించి విజయానికి సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

13 జిల్లాల్లో గ్యాస్ డెలివరీకి ఓటీపీ నుంచి మినహాయింపు

అమరావతి, మహానాడు:

అర్నబ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో గృహ వినియోగ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల డెలివరీ సమయంలో ఓటీపీ ధ్రువీకరణ నుంచి తాత్కాలిక మినహాయింపు కల్పించాలని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తి మేరకు వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్యాస్ సిలిండర్ల సరఫరా సజావుగా కొనసాగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.

13 జిల్లాల్లో తాత్కాలిక వెసులుబాటు

ఈ మినహాయింపు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా జిల్లాల్లో వర్తించనుంది.

ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్, మొబైల్ నెట్‌వర్క్ సమస్యల కారణంగా ఓటీపీ ధ్రువీకరణలో ఇబ్బందులు తలెత్తకుండా ఈ వెసులుబాటు కల్పించారు.

తద్వారా గృహ వినియోగదారులకు సకాలంలో గ్యాస్ సిలిండర్లు అందించేందుకు అవకాశం ఏర్పడనుంది.

నగదు చెల్లింపు ద్వారా సిలిండర్లను నేరుగా పొందే విధానానికి కూడా అనుమతి కల్పించినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. తుపాను వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అవసరమైన నిత్యావసర సేవలకు అంతరాయం కలగకుండా సంబంధిత అధికారులు, గ్యాస్ పంపిణీ సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించింది.

ఒకవైపు తుఫాను కన్నీళ్లు.. మరోవైపు తాడేపల్లి ప్యాలెస్‌లో నవ్వులు!

(చాకిరేవు)

అర్నబ్ తుఫాన్ కోనసీమను కకావికలం చేసింది. కళ్లముందే కొబ్బరి చెట్లు కూలిపోయాయి. నెలల తరబడి చెమట చిందించి పెంచిన వరి, అరటి పంటలు నీటిలో కొట్టుకుపోయాయి. పొలం గట్టుమీద రైతులు బాధపడుతున్నారు. అదే సమయంలో వచ్చిన చంద్రబాబుకు తమ నష్టాన్ని

వివరించారు. ఆయన కొండంత ధైర్యాన్ని ఇచ్చి వెళ్లారు.

అదే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో ఏసీ గదుల్లో కూర్చుని, వీడియో కాన్ఫరెన్స్‌లో వెకిలిగా నవ్వుకుంటున్నారు! ఇదేనా మన రాష్ట్ర ప్రజలు చేసుకున్న కర్మ?

రైతు కన్నీళ్లకు నవ్వుతో బదులివ్వడం మానవత్వమా? బాధితుల వేదనను అపహాస్యం చేయడం ఏ నాయకుడికి శోభ?

"పంటల బీమా లేదు" అనే అబద్ధం

ఇప్పటికే సర్వస్వం కోల్పోయిన రైతు ముందు నిలబడి "బీమా లేదు, మీరు నష్టపోతారు" అని భయపెట్టడం బురద రాజకీయం కాదా? వాస్తవాలు ఇవి:

వాస్తవం ఏంటంటే: ఈ ఖరీఫ్ సీజన్‌లోనే వ్యవసాయ శాఖ రికార్డు స్థాయిలో 44 లక్షల మంది రైతులకు బీమా నమోదు చేయించింది!

గతంలో లేని రికార్డు: జగన్ ప్రభుత్వంలో కేవలం 2 లక్షలుగా ఉన్న రుణం లేని (రుణేతర) రైతుల సంఖ్యను, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా 26 లక్షలకు పెంచి ఊరటనిచ్చింది!

రూ. 16,000 కోట్ల రక్షణ: దాదాపు 17 లక్షల హెక్టార్ల సాగుభూమికి ఏకంగా రూ. 16,000 కోట్ల భారీ బీమా రక్షణను కల్పించి, గడువును కూడా పొడిగించి రైతన్నలకు కొండంత అండగా నిలిచి బీమా చేయించారు.

తుఫాన్ విరుచుకుపడుతున్న రాత్రి, చంద్రబాబు నాయుడు గారు ఆర్‌టీజీఎస్‌లో క్షణక్షణం గాలి వేగాన్ని, తుఫాన్ గమనాన్ని గమనిస్తూ బాధితుల రక్షణకు ఆదేశాలిచ్చారు. ప్రాణాలు కాపాడే సాంకేతికతను చూసి ఎగతాళి చేయడం అజ్ఞానం కాక మరేమిటి?

కోనసీమపై విష ప్రచారం

తుఫాన్ రాకముందే కూటమి ప్రభుత్వం రూ. 27 కోట్లు 20 జిల్లాలకు విడుదల చేసింది. అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. వారికి తాగునీరు, వేడి ఆహారం అందిస్తూ, విద్యుత్‌ను పునరుద్ధరిస్తున్నారు. ఇంత చేస్తున్నా "నీళ్లు లేవు, కేంద్రాలు లేవు" అని అబద్ధాలు చెప్పించడం ఎంత నీచం?

జగన్ గారూ, ఒక్క మాట!

గతంలో తుఫాన్లు వచ్చినప్పుడు ప్రజలను వదిలి లండన్‌కు వెళ్లిపోయావు. ఈ తుఫాన్ సమయంలో పులివెందుల వీధి గల్లీ రౌడీ స్థాయిలో చొక్కా మడతబెట్టి రెచ్చగొట్టే మాటలు మాట్లాడి బెంగుళూరు చెక్కేశావు.

ప్రజలు బాధల్లో ఉంటే.. ఇవ్వాళ దిగి తాజాగా ప్యాలెస్ గదుల్లో మీ చిల్లర చర్ల జగ్గారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కు ఇస్త్రీ చొక్కాలో వచ్చి జోకులు వేస్తే ఇకిలిస్తూ నవ్వుతున్నావు. ఈ రాష్ట్ర రైతాంగం మీ నకిలీ ప్రచారాలను నమ్మదు. పులివెందులలో కూడా నమ్మకే నువ్వు గల్లీ స్థాయికి దిగజారావు. నువ్వు మారవు. ఇలాగే ఉండు. రాష్ట్రం బాగుపడుతుంది.

కూటమి అభ్యర్థుల విజయం కోసం ప్రచారం

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో పోటీచేసే టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయం కోసం టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. జనసేన మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణతోపాటు కార్పొరేషన్ లో పోటీచేసే కూటమి అభ్యర్థుల విజయానికి ఆయన నగరంలో విస్తృతంగా పర్యటిస్తూ, ప్రచారం చేస్తున్నారు. మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ, 16వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి, 'తెలుగు యువత' రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారు నాగశ్రావణ్ లకు మద్దతుగా గురువారం పట్టాభిరామ్ ప్రచారం చేస్తూ, పర్యటించారు. స్థానిక ప్రజలకు కరపత్రాలు అందజేసి, కూటమి అభ్యర్థులను గెలిపించమని కోరారు.

తుఫాను ముంచినా ఎన్నికలు జరపవచ్చా?

హైకోర్టును ఆశ్రయించిన బీసీవై పార్టీ అధ్యక్షుడు

మంగళగిరి, మహానాడు: అర్నాబ్ తుఫాను సృష్టించిన విలయం నేపథ్యంలో, స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయాల్సిందిగా లంచ్ మోషన్ ద్వారా, బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, రేపు ఉదయంలోగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ అభిప్రాయాన్ని సమర్పించాల్సిందిగా ఆదేశించింది. అర్నాబ్ తుఫాను వల్ల రాష్ట్రంలో జిల్లాలకు జిల్లాలు విలవిలలాడిన విషయాన్ని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకువెళ్ళారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని పూర్తి స్థాయిలో తుఫాను సహాయక చర్యల్లో వినియోగించాల్సిన ఈ సంక్షోభ సమయంలో అధికార యంత్రాంగం స్థానిక సంస్థల ఎన్నికల విధులకు హాజరు కావటం అంటే అటు ఎన్నికల ప్రక్రియకు, ఇటు సహాయక చర్యలకు కూడా న్యాయం జరగదని రామచంద్ర యాదవ్ వివరించారు. స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఎన్నికలు నిర్వహించాలన్న రాజ్యాంగ స్ఫూర్తిని విస్మరించి, సగం రాష్ట్రం

అర్నాబ్ తుఫాను ధాటికి దెబ్బతిన్న వేళ 1వ తేదీన మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుండటం సరికాదని రామచంద్ర యాదవ్ తరఫున న్యాయవాది చాపర్ల సీతారాం కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలు విన్న హైకోర్టు, ఎన్నికల కమిషన్ అభిప్రాయాన్ని కోరుతూ కేసును రేపటికి వాయిదా వేసింది.

కురిచేడులో డాక్టర్.లక్ష్మీ ప్రచారం

కురిచేడు మండలం జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి బిరిగొర్ల చిన్న ఆవులమ్మని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ దర్శి టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రచారం నిర్వహించారు. టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, స్థానిక నాయకులు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

ఎలుగుబంటి పిల్లల మృతి ఘటనపై పవన్ కల్యాణ్ ఆరా

రైల్వే, అటవీ ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశానికి ఆదేశం

అటవీ మార్గాల్లో లోకో పైలెట్లు అప్రమత్తంగా ఉండాలి

విద్యుద్ఘాతంతో ఏనుగుల మరణాల నివారణకు శాశ్వత పరిష్కారాలు కనుగొనాలి

అమరావతి, మహానాడు: రైలు ఢీకొని రెండు ఎలుగుబంటి పిల్లలు మృతి చెందిన ఘటనపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ మండలం కళ్యం గ్రామ పరిధిలోని రైల్వే ట్రాక్‌పై గురువారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంపై అటవీ శాఖ అధికారులతో చర్చించారు. కళ్యాణదుర్గం అటవీ రేంజ్‌లోని రాయదుర్గం బీట్, సెక్షన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అటవీ ప్రాంతాల గుండా వెళ్లే రైల్వే మార్గాల్లో వన్యప్రాణులు ప్రమాదాల బారినపడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అటవీ, రైల్వే శాఖలు సమన్వయంతో పనిచేయాలని పవన్ కల్యాణ్ సూచించారు. గతంలో ఇదే మార్గంలో రైలు ఢీకొని చిరుత మృతి చెందిన ఘటనను గుర్తు చేశారు. అటవీ మార్గాల్లో రైళ్లు నడిపే లోకో పైలెట్లు వన్యప్రాణుల సంరక్షణకు రూపొందించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

తాజా ఘటనపై స్థానిక రైల్వే శాఖ ఉన్నతాధికారులతో అటవీ శాఖ అధికారులు సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లో రైళ్ల రాకపోకల సమయంలో వన్యప్రాణుల భద్రతకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, ప్రమాదాల నివారణకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని నిర్దేశించారు.

అటవీ ప్రాంతాల గుండా రైళ్లు ప్రయాణించే సమయంలో లోకో పైలెట్లు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా వన్యప్రాణుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో రైల్వే ట్రాక్‌లను నిశితంగా గమనిస్తూ రైళ్లను నడపాలని సూచించారు.

అటవీ మార్గాల్లో రైళ్ల వేగాన్ని నియంత్రించడం, అవసరమైన ప్రాంతాల్లో క్రమం తప్పకుండా హారన్ మోగించడం వంటి చర్యలతో వన్యప్రాణులకు ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.

ఈ మార్గాల్లో విధులు నిర్వహించే లోకో పైలెట్లకు వన్యప్రాణుల సంచారం, వాటి సంరక్షణ, ప్రమాదాల నివారణపై రైల్వే శాఖ ప్రత్యేక అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారులు స్థానిక రైల్వే అధికారులతో సమన్వయం చేసుకుంటూ వన్యప్రాణులు రైల్వే ట్రాక్‌లను దాటే ప్రాంతాలను గుర్తించి, అక్కడ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టేలా దృష్టి సారించాలన్నారు. రైల్వే మార్గాల్లో వన్యప్రాణుల ప్రమాదాల నివారణ అంశాన్ని సంబంధిత రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లాలని పీసీసీఎఫ్‌ను ఆదేశించారు.

ప్రతి ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాల్లో విద్యుత్ లైన్లు తగినంత ఎత్తులో ఉండేలా విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

అలాగే వన్యప్రాణుల సంచారం ఉన్న ప్రాంతాల్లో పంటల చుట్టూ విద్యుత్ కంచెలు ఏర్పాటు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వన్యప్రాణుల ప్రాణాలను కాపాడేందుకు అటవీ, విద్యుత్, రైల్వే శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

కార్యకర్తల ఐక్యతతోనే పార్టీ విజయం

పార్టీ ఎవరికీ బాధ్యతలు అప్పగించినా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

నరసరావుపేట, మహానాడు: కార్యకర్తల ఐక్యత, సమష్టి కృషితోనే పార్టీ విజయం సాధ్యమని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. నరసరావుపేటలో ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు రాలేదని, ఎన్నికలను ఎదుర్కొనేందుకు భయపడి పోటీకి దూరంగా ఉన్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొని ప్రజల మద్దతు పొందేందుకు ప్రయత్నించకుండా, అడ్డంకులు సృష్టించడం, న్యాయస్థానాల్లో కేసులు వేయడం వంటి చర్యలకు పాల్పడ్డాయని ఆరోపించారు.

పార్టీ కార్యకర్తలకు ఎవరికి సీటు కేటాయించినా, పార్టీ గెలుపే లక్ష్యంగా అందరూ ఐక్యంగా పనిచేశారని ఎంపీ పేర్కొన్నారు. కార్యకర్తల సమష్టి కృషి ఫలితంగానే తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో పాటు ఇతర నాయకులు పార్టీ కార్యకర్తల ఐక్యత, సమష్టి కృషిని ప్రస్తావించారు.

కపిలవాయి విజయ్‌కుమార్‌తో తమకు మంచి సాన్నిహిత్యం ఉందని, ఇప్పటివరకు ఎలాంటి మనస్పర్థలు లేకుండా కలిసి పనిచేశామని నాయకులు పేర్కొన్నారు. పార్టీ ప్రయోజనాల కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగామని తెలిపారు.

ఈ సందర్భంగా కపిలవాయి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పార్టీ ఎవరికైతే బాధ్యతలు లేదా అభ్యర్థిత్వం కేటాయిస్తుందో, వారి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తమ కుటుంబ పెద్దల కాలం నుంచి ఇదే సంప్రదాయాన్ని పాటిస్తూ వస్తున్నామని తెలిపారు. తమ తాతలు, తండ్రులు సైతం పార్టీ నిర్ణయానికి కట్టుబడి, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేసేవారని గుర్తుచేశారు. అదే సంప్రదాయాన్ని తాము కూడా కొనసాగిస్తూ పార్టీ ఐక్యత, గెలుపు కోసం పనిచేస్తామని పేర్కొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media
6
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం అక్టోబర్ 30, 2026

సీనియర్ జర్నలిస్ట్ ,రచయిత కొండు ప్రతాప్ రావు రచించిన 'ఆమె వెతలు 'పుస్తకాన్ని మాజీ మంత్రి ,బీ ఆర్ ఎస్ ఎల్పీ ఉప నేత టి .హరీష్ రావు తన నివాసం లో ఆవిష్కరించారు. మహిళల సమస్యలపై కథల రూపంలో పుస్తకాన్ని వెలువరించిన ప్రతాప్ రావు ను ఈ సందర్భంగా హరీష్ రావు అభినందించారు.

4 గంటలపాటు ఆకివీడు మున్సిపాలిటీ రోడ్ షో లో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు

వేధింపులను ప్రశ్నించండి.. వివక్షను ఎదిరించండి!

మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి
'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో డీజీ చారు సిన్హా
సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించాలి

హైదరాబాద్, మహానాడు: మహిళల భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని మహిళా భద్రతా విభాగం డీజీ చారు సిన్హా పేర్కొన్నారు. వేధింపులు, వివక్ష వంటి అనుచిత ప్రవర్తనను గుర్తించి ప్రశ్నించే ధైర్యాన్ని యువత అలవరచుకోవాలని సూచించారు. మహిళల భద్రత, సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతిపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రెండు రోజుల శిక్షకుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. 'స్టాండ్ విత్ హర్' ప్రచారంలో భాగంగా అక్టోబర్ 29, 30 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ మొలుగారం, డీజీ (సీఐడీ, ఏసీబీ, ఉమెన్ సేఫ్టీ వింగ్) చారు సిన్హా, మహిళా భద్రతా విభాగం శిక్షణ, కంటెంట్ అభివృద్ధి విభాగాధిపతి ఆసియా షెర్వాణి హాజరయ్యారు. తెలంగాణలోని వివిధ డిగ్రీ కళాశాలలకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమాజంలో మార్పు రావాలి

మహిళల భద్రతకు చట్టాల అమలు ఒక్కటే సరిపోదని, ప్రజల ఆలోచనా విధానం, సామాజిక దృక్పథం, రోజువారీ ప్రవర్తనలోనూ మార్పు రావాలని చారు సిన్హా పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు మహిళల పట్ల గౌరవభావంతో మెలగాలని, లింగ వివక్ష, వేధింపులను ప్రోత్సహించే ధోరణులను వ్యతిరేకించాలని సూచించారు. హానికరమైన మూసధోరణులను ప్రశ్నించాలని, అనుచిత ప్రవర్తనను గుర్తించి బాధ్యతాయుతంగా స్పందించాలని పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సమ్మతి, వ్యక్తిగత హద్దులు, సమానత్వంపై అవగాహన పెంపొందించుకోవాలని చెప్పారు.

మహిళలకు సురక్షిత వాతావరణం

విశ్వవిద్యాలయాల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ సురక్షితమైన విద్యా వాతావరణాన్ని ఏర్పరచాల్సిన అవసరం ఉందని ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ కుమార్ మొలుగారం అన్నారు. విశ్వవిద్యాలయంలో సుమారు 40 శాతం మంది అధ్యాపకులు మహిళలేనని తెలిపారు. 1,500 మంది మహిళలు వసతి పొందేలా ప్రత్యేక బహుళ అంతస్తుల వసతి గృహాల నిర్మాణానికి చేపడుతున్న చర్యలను వివరించారు.

అవగాహనతో పాటు జీవిత నైపుణ్యాలు

శిక్షణలో లింగ సమానత్వం, లైంగికత, సమ్మతి, వ్యక్తిగత గుర్తింపు, వ్యక్తిగత హద్దులు, అధికార సంబంధాలు వంటి అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారు. మహిళల భద్రత, అందరినీ కలుపుకొనే వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి ఉమ్మడి బాధ్యత అనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేస్తున్నారు.

ఇతరుల మాటలను శ్రద్ధగా వినడం, వారి భావాలను అర్థం చేసుకోవడం, సానుభూతితో వ్యవహరించడం, సమర్థంగా సంభాషించడం, క్లిష్టమైన అంశాలపై గౌరవప్రదంగా చర్చించడం వంటి నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. వీటి ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృందంగా పనిచేసే సామర్థ్యం, విమర్శనాత్మక ఆలోచన, సమస్యలను విశ్లేషించే నైపుణ్యాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఇవి వారి వృత్తిపరమైన అభివృద్ధికి కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.

ఆరు నెలల్లో 2,000 మందికి అవగాహన

ఈ నెల 30వ తేదీ వరకు జరిగే రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో నాలుగు బ్యాచ్‌లుగా 250 మందికి పైగా విద్యార్థులు, అధ్యాపకులకు శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందిన వారు తమ కళాశాలల్లో ఇతరులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

తద్వారా వచ్చే ఆరు నెలల్లో 2,000 మందికి పైగా విద్యార్థులు, ఇతరులకు అవగాహన కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మహిళల భద్రత, గౌరవం, సమానత్వం, బాధ్యతాయుత ప్రవర్తనపై నిరంతర చర్చలను కొనసాగించేందుకు శిక్షణ పొందిన వారితో ఒక నెట్‌వర్క్‌ను రూపొందించనున్నారు.

పోలీస్ అమరుల స్మరణలో.. రక్తదాన మహోద్యమం

నగర కమిషనరేట్ పరిధిలోని 38 కేంద్రాల్లో మెగా శిబిరాలు
సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రారంభించిన డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్, మహానాడు:

విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల మహోన్నత త్యాగాలకు నివాళిగా హైదరాబాద్ సిటీ పోలీస్ గురువారం మెగా రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసింది. రోడ్డు ప్రమాదాల క్షతగాత్రులు, తలసేమియా చిన్నారులు, క్యాన్సర్ రోగుల అత్యవసర చికిత్సలకు అండగా నిలిచేందుకు నగరవ్యాప్తంగా 38 కేంద్రాల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని తలపెట్టింది. సుమారు 30 బ్లడ్ బ్యాంకుల సహకారంతో దాదాపు 5,700 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించుకుని ఈ శిబిరాలను కొనసాగిస్తోంది.

ఇందులో భాగంగా పేట్లబురుజులోని సీఏఆర్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన కేంద్రాన్ని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందితో పాటు నగర పౌరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీజీపీ సీవీ ఆనంద్, ఐపీఎస్ మాట్లాడుతూ.. అక్టోబరు 21 నుంచి 31 వరకు అమరవీరుల స్మరణార్థం రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ రక్షణ కోసం పండుగలు, సెలవులను సైతం విడిచిపెట్టి పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం త్యాగనిరతి చాటుకుంటున్నారని కొనియాడారు. ప్రాణదానంతో సమానమైన రక్తదానాన్ని ఉద్యమంలా చేపట్టి, సేకరించిన రక్తాన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ముఖ్యంగా తలసేమియా బాధితులకు, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం సంజీవనిలా ఉపయోగపడుతుందన్నారు. ఇదే సమయంలో రక్తదానం, అవయవదానంపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా ప్రైవేటు ఆసుపత్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

రక్తదాతలకు కృతజ్ఞతలు

నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. అమరుల త్యాగాలను స్మరిస్తూ వారికి నిజమైన నివాళి అర్పించాలనే సంకల్పంతోనే కమిషనరేట్ పరిధిలో పెద్దఎత్తున ఈ శిబిరాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ మహత్కార్యానికి సహకరించిన ఉస్మానియా, గాంధీ, నిమ్స్, కింగ్ కోఠి, నిలోఫర్, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్స్, చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులకు, అలాగే రెడ్ క్రాస్, తలసేమియా ఫౌండేషన్, రోటరీ, లయన్స్ క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలకు, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ సీపీ (క్రైమ్) ఎం. శ్రీనివాసులు, ఐపీఎస్, అడిషనల్ సీపీ (లా అండ్ ఆర్డర్) తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) జోయల్ డేవిస్, ఐపీఎస్, డీసీపీ (సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్) ఆర్. వెంకటేశ్వర్లు, ఐపీఎస్, రాహుల్ హెడ్గే, ఐపీఎస్, డీసీపీ ట్రాఫిక్, విమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ లావణ్య నాయక్ జాదవ్‌తో పాటు అన్ని జోన్ల డీసీపీలు, ఇతర అధికారులు, బ్లడ్ బ్యాంకులకు చెందిన వైద్యులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంపై
శాఖల వారీగా సమీక్షించిన భట్టి విక్రమార్క

హైదరాబాద్, మహానాడు: ఎస్సీ, ఎస్టీ వర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి మరింత ఊతమిచ్చేలా సబ్‌ప్లాన్ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లక్షిత వర్గాలకు గరిష్ఠ ప్రయోజనం చేకూర్చడంతోపాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా నిధుల వినియోగంలో వేగం పెంచాలని సూచించారు. వ్యవసాయం, విద్యుత్, గృహవసతి, సామాజిక మౌలిక సదుపాయాలు, వైద్య సేవలు వంటి కీలక రంగాల్లో అభివృద్ధికి ప్రాధాన్యమివ్వాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం వ్యవసాయ, ఇంధన, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగంపై ఉన్నతాధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సాంఘిక సంక్షేమ అభివృద్ధి శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరయ్యారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి రెండు త్రైమాసికాల్లో జరిగిన వ్యయం, అమలవుతున్న సంక్షేమ పథకాలు, లబ్ధిదారులకు అందిన ప్రయోజనాలను సమీక్షించారు. నిధులను ప్రజల అవసరాలకు అనుగుణంగా వినియోగించేందుకు పలు కీలక సూచనలు చేశారు.

వ్యవసాయ పథకాల ప్రయోజనాలపై సమగ్ర నివేదికలు

రైతు భరోసా, సబ్సిడీ విత్తనాల పంపిణీ, వ్యవసాయ యాంత్రీకరణ వంటి పథకాల అమలుపై సమీక్ష సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ రైతులకు వర్తించే పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను సమగ్రంగా విశ్లేషించాలని చెప్పారు. భూమి యాజమాన్యం ఆధారంగా అమలవుతున్న పథకాల కారణంగా ప్రత్యేక అభివృద్ధి నిధుల వినియోగంలో ఏర్పడుతున్న వ్యత్యాసాలను గుర్తించాలని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ రైతులకు వ్యవసాయ పథకాల ద్వారా అందుతున్న సహాయం, సాధారణ పథకాల వ్యయంతో పోలిస్తే ఎంత మేరకు ఉందో స్పష్టమైన గణాంకాలతో నివేదికలు రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల నిబంధనల కారణంగా ప్రత్యేక అభివృద్ధి నిధులను పూర్తిస్థాయిలో వినియోగించలేని పరిస్థితులు ఉంటే, వాటిని అధిగమించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అర్హులైన ఎస్సీ రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చే ప్రత్యేక పథకాల రూపకల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.

వ్యవసాయ శాఖతో పాటు ఇతర శాఖలు అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించాలని ఆదేశించారు. సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ యంత్రాల పంపిణీ వంటి పథకాల కింద లబ్ధి పొందిన రైతుల పేర్లు, గ్రామాలు, సామాజిక వర్గాలు, అందించిన సహాయం తదితర వివరాలతో సమగ్ర జాబితాలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి శాఖ తన పరిధిలోని పథకాల ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎంత మేర ప్రయోజనం అందించిందో స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. ఈ వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసి, నిధుల వినియోగాన్ని నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గృహ స్థలాల కల్పనకు చర్యలు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ల నుంచి అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో సుమారు 1,300 ఎకరాల మేర ఖాళీ భూమి అందుబాటులో ఉందని అధికారులు వివరించారు. ఈ భూమిని అవసరాలకు అనుగుణంగా వినియోగించుకునే అవకాశాలను పరిశీలించాలని భట్టి విక్రమార్క సూచించారు. ఇప్పటికే గుర్తించిన స్థలాలను అర్హులైన కుటుంబాలకు అందించేందుకు అవసరమైన అనుమతులు, తదుపరి చర్యలను వేగవంతం చేయాలని చెప్పారు. గృహ స్థలాలు లేని అర్హులైన కుటుంబాలకు స్థలాలు కొనుగోలు చేసేందుకు భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా పరిశీలించాలని తెలిపారు.

ప్రతి నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు

ఎస్సీ, ఎస్టీ వర్గాల సామాజిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నియోజకవర్గంలో కమ్యూనిటీ హాళ్లు, శ్మశాన వాటికలు వంటి మౌలిక సదుపాయాల అవసరాలను గుర్తించాలని భట్టి విక్రమార్క సూచించారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్య క్రమంలో ప్రతిపాదనలు సిద్ధం చేసి, వివిధ శాఖల సమన్వయంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, మౌలిక సదుపాయాలను విస్తరించడం, విద్యుత్, గృహవసతి, వైద్య సేవలను మెరుగుపరచడం ద్వారా సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

విద్యుత్ సదుపాయాల మెరుగుదలపై దృష్టి

ఎస్సీ, ఎస్టీ ఆవాసాల్లో మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసేందుకు, విద్యుత్ సదుపాయాల మెరుగుదలకు చర్యలు చేపట్టాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సూచించారు. విద్యుత్ వైరింగ్, స్తంభాల ఏర్పాటు తదితర పనులకు కార్యాచరణ సిద్ధం చేస్తే ఆయా ఆవాసాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణకు మొబైల్ వైద్య యూనిట్ల ఏర్పాటుపై ఉన్న అవకాశాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. వైద్యులు, అవసరమైన మందులను ప్రజలకు చేరువ చేయడం, అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో వైద్య సహాయం అందించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు.

ఈ సమావేశంలో ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, సందీప్ కుమార్ సుల్తానియా, సురేంద్రమోహన్, సిక్తా పట్నాయక్, క్రిస్టినా, విజయేంద్ర బోయి, గోపి, గుగులోతు రవి నాయక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం చూపాలి

సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలి
నిధులు తెచ్చే బాధ్యత నాది: ఎంపీ ఈటల రాజేందర్

కీసర / జవహర్‌నగర్, మహానాడు :

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డును తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేయాలని, అవసరమైన నిధులను కేంద్రం నుంచి తీసుకొచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ప్రకటించారు. డంపింగ్ యార్డు తరలింపును కోరుతూ ఈటల రాజేందర్ చేపట్టిన జన సంకల్ప యాత్ర మూడో రోజు కీసర నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా బాధితులు, స్థానిక ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కీసరలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు.

ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న తాను జవహర్‌నగర్ సమస్య పరిష్కారానికి సహకరించేందుకు సిద్ధంగా ఉన్నానని ఈటల రాజేందర్ తెలిపారు. "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే డీపీఆర్ తయారు చేయించాలి. నిధులు ఇప్పించే బాధ్యత నాది. డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం ఉందనే నమ్మకంతోనే ఈ పాదయాత్ర ప్రారంభించాను" అని పేర్కొన్నారు.

డంపింగ్ యార్డు తొలగింపునకు సుమారు రూ.2,000 కోట్లు ఖర్చు చేయలేని ప్రభుత్వం, రూ.లక్ష కోట్లతో మూసీ ప్రక్షాళన ఎలా చేపడుతుందని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ సమస్యను రాజకీయ కోణంలో చూడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు బాధితులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. రేపు జవహర్‌నగర్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ సంఖ్యలో హాజరై తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఖేలో ఇండియా గేమ్స్‌ను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి

ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానించాలి: మంత్రి వాకిటి శ్రీహరి
ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేయాలి: కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయా

న్యూఢిల్లీ, మహానాడు:

తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక ఖేలో ఇండియా గేమ్స్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయా సూచించారు.

క్రీడాకారులకు ప్రపంచస్థాయి సదుపాయాలు కల్పించాలని, పోటీల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. నిర్ణీత సమయంలో అవసరమైన ఏర్పాట్లన్నింటినీ పూర్తి చేయాలని తెలంగాణ ప్రభుత్వ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

తెలంగాణలో ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఏర్పాట్లు, కార్యాచరణ ప్రణాళికపై గురువారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయాతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొని, పోటీల నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు.

ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణ కోసం తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ రూపొందించిన సమగ్ర ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు. పోటీల నిర్వహణకు రూపొందించిన కార్యాచరణ, క్రీడా వేదికల సన్నద్ధత, అవసరమైన మౌలిక సదుపాయాలు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, క్రీడాకారులకు కల్పించాల్సిన సదుపాయాలను వివరించారు.

కేంద్ర క్రీడల శాఖ సూచనలకు అనుగుణంగా ఏర్పాట్లను మరింత పటిష్ఠం చేసుకోవడం, సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో ముందుకు సాగడం, ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించడం ద్వారా పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఖేలో ఇండియా గేమ్స్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని, ఉన్నత ప్రమాణాలతో క్రీడాకారులకు మెరుగైన అనుభవాన్ని అందించేందుకు కృషి చేస్తోందని అధికారులు వివరించారు.

యువతలో క్రీడా ప్రతిభకు ప్రోత్సాహం

ఖేలో ఇండియా వంటి జాతీయ స్థాయి క్రీడా పోటీలు రాష్ట్రంలోని యువత తమ ప్రతిభను చాటుకునేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయని సమావేశంలో పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి, వారికి తగిన శిక్షణ, ప్రోత్సాహం, అవసరమైన సదుపాయాలు అందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని వివరించారు.

తెలంగాణలో క్రీడా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడం, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే క్రీడాకారులను తయారు చేయడం వంటి లక్ష్యాల సాధనకు ఖేలో ఇండియా గేమ్స్ కీలక అవకాశంగా నిలవనున్నాయి.

క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన శిక్షణ అవకాశాలు, ప్రతిభావంతులైన యువతకు తగిన ప్రోత్సాహం కల్పించడం ద్వారా తెలంగాణను క్రీడా రంగంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

సమావేశంలో ఉన్నతాధికారుల పాల్గొనడం

ఈ ప్రత్యేక సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వాణీ ప్రసాద్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సోనీ బాలాదేవి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

33వ డివిజన్‌లో టీడీపీ అభ్యర్థి స్నేహ ముమ్మర ప్రచారం

విజయవాడ, మహానాడు: 33వ డివిజన్‌లో ఎన్డీయే కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి చేరుబు కొమ్ము స్నేహ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు మద్దతుగా బీజేపీ సీనియర్ నాయకుడు బబ్బూరి భూపాల్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు.

ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు బబ్బూరి భూపాల్, ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లారు. స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల మద్దతు కూడగట్టేందుకు ప్రచారం నిర్వహించారు.

33వ డివిజన్ అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని టీడీపీ అభ్యర్థి చేరుబు కొమ్ము స్నేహకు సైకిల్ గుర్తుపై, మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణకు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులు ప్రజలను అభ్యర్థించారు.

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media
7
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం అక్టోబర్ 30, 2026

పులివెందులలో జరుగుతోంది లోకల్ బాడీ ఎలక్షన్ కాదు..ఎమ్మెల్యే ఎలక్షన్!

అవును.. నాలుగు దశాబ్దాలుగా మన కంచుకోట, మన అడ్డా అని గుండెల మీద చెయ్యేసుకుని తిరిగిన పులివెందులలో ఇప్పుడు సీన్ పూర్తిగా రివర్స్ అయింది!

మున్సిపల్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలొచ్చేసరికి ఏకంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గారే స్వయంగా మైక్ పట్టుకుని, గొంతులో స్పష్టంగా వణుకుతూ.. అణకువగా "జగనన్న నాయకత్వాన్ని బలపరచండి మహాప్రభో" అంటూ పదే పదే అక్కడ పలుచనగా వచ్చిన పులివెందుల జనాలను బ్రతిమలాడుకోవాల్సిన దయనీయ స్థితి వచ్చింది!

సొంత పులివెందుల గడ్డపై కౌన్సిలర్లను, సొంత వైఎస్ కుటుంబ పిన్ని వైఎస్ ప్రమీలని గెలిపించుకోవడానికి ఇంతలా ఓట్లు బిక్షం ఎత్తాల్సి వస్తోందంటే, దీన్ని పొలిటికల్ మాస్టర్ పీస్ కామెడీ అనకుండా ఏమనాలి?

ఇక ఇదంతా చూసి మన ఎమ్మెల్యే జగన్ గారు వెంటనే సీరియస్ మోడ్ లోకి వచ్చి.. "స్లీవ్స్ మడతపెడుతున్నా" అంటూ అదిరిపోయే యాక్షన్ డైలాగ్ వేశారు!

సొంత ఊర్లోనే గెలుపు కోసం సాగిలపడి మొక్కుకోవాల్సిన పరిస్థితి వచ్చాక, ఇక మడతపెట్టడానికి అక్కడ మిగిలింది ఆల్రెడీ మడతబెట్టిన షర్టు హ్యాండ్సా లేక చేతులెత్తేయడమా అని అక్కడి కేడర్ తలలు పట్టుకుంటోంది.

మొత్తానికి పులివెందులలో లోకల్ బాడీ ఎన్నికల రగడ చూస్తుంటే.. కంచుకోటలు కరిగిపోవడం అంటే ఇదేనేమో అనిపిస్తోంది!

'వైనాట్ 175' అని గంభీరంగా చెప్పి, చివరికి తన సొంత ఇలాకాలో మున్సిపల్ చైర్మన్ పదవి తన పిన్నికి దక్కకపోతే ఎలా అన్న భయంతో.. చొక్కా స్లీవ్స్ ను చీర కుచ్చిళ్ల లెక్కన మడుస్తూ ప్రదర్శించే ఈ మేకపోతు గాంభీర్యం రాజకీయాల్లోనే అత్యుత్తమ కామెడీ సీన్!

యలహంక ప్యాలెస్ సీక్రెట్ బయటపెట్టిన టైమ్స్ ఆఫ్ ఇండియా

దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఫ్యామిలీలో వై.ఎస్.జగన్, షర్మిల మధ్య నడుస్తున్న ఆస్తుల వివాదం ఇప్పుడు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా సీఎంగా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఉన్న టైంలో..2009లో ఆస్తులన్నీ చట్టబద్ధంగా, సమానంగా పంచాలని, నలుగురు మనవలు–మనవరాళ్లకు సమాన వాటాలు దక్కాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

TOI

అప్పుడు తండ్రి చెప్పిన మాటకు జగన్ సైతం ఓకే చెప్పారు. ఐతే అనూహ్యంగా ఆస్తులు సమానంగా పంచాలని చెప్పిన 2 నెలల్లోనే వైఎస్ మరణించారు. తర్వాత శవ రాజకీయాలు, ఓదార్పు యాత్రలు, వైఎస్సార్‌లా ఇమిటేట్ చేస్తూ సొంత పార్టీ పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్..ఆస్తుల విషయంలో తండ్రి మాటను పక్కన పెట్టేశారు.

వై.ఎస్ అధికారంలో ఉన్న నాటి నుంచి మరణించేంత వరకు షర్మిల బెంగళూరులోని యలహంక నివాసంలోనే ఉంటూ వచ్చింది. YSR స్వయంగా ఈ ఇంట్లో కూతురు గృహ ప్రవేశం వేడుకకు కూడా హాజర య్యారు. టైమ్స్ ఆఫ్ ఇండియాలాంటి ప్రముఖ దినపత్రికలు.. వై.ఎస్ ఓ ప్రైవేట్ కార్యక్రమానికి బెంగళూరుకు వచ్చారని కథనాలు కూడా ఇచ్చాయి. ఇందుకు సంబంధించిన ఆర్టికల్స్ ఇప్పుడు వైరల్‌గా మారాయి.

షర్మిల కుమార్తె అంజలి రెడ్డి చిన్నతనం నుంచే బెంగళూరులోని యలహంకలోనే పెరిగింది, ఆమె విద్యాభ్యాసం అంతా అక్కడే సాగింది. విజయమ్మ రాసిన నాలో నాతో"వైఎస్సార్" అనే పుస్తకంలో తెలిపినట్లుగా షర్మిల కుటుంబం దశాబ్దాలుగా బెంగళూరులోనే నివసిస్తోంది. తాము పెరిగిన, ఎన్నో అనుబంధాలు ఉన్న అదే యలహంక నివాసంలో అంజలి రెడ్డి పెళ్లి జరిపించాలని షర్మిల భావించారు.

అయితే తండ్రికి చేసిన వాగ్దానం..యలహంకతో పాటు ఆస్తులన్నీ నావే అంటూ జగన్ మెలిక పెట్టడం ఇప్పుడు తీవ్ర విమర్శలకు దారి తీసింది. తన సొంత మేనకోడలి వివాహానికి కూడా యలహంక నివాసాన్ని వేదికగా ఇవ్వడానికి నిరాకరిస్తూ, అది తన వ్యక్తిగత ఆస్తి అని జగన్ వర్గం లీకులు ఇవ్వడం జగన్ వైఖరిని ఎండగడుతోంది.

వైఎస్సార్ మరణం తర్వాత పార్టీ కోసం, జగన్ కోసం కష్టపడిన సొంత చెల్లెలికి, ఆమె పిల్లలకు దక్కాల్సిన న్యాయమైన వాటాను నిరాకరించడమే కాకుండా, పెళ్లికి కూడా చోటు ఇవ్వకపోవడం జగన్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమని స్పష్టమవుతోంది.

వై.ఎస్ ఏనాడూ ఆస్తులన్నింటికీ జగన్ ఒక్కడే వారసుడని చెప్పలేదని, పిల్లలందరికీ సమాన హక్కులు ఉన్నాయని విజయమ్మ నోటరీ ప్రకటనలు సైతం ధృవీకరిస్తున్నాయి. తండ్రి రాజశేఖరరెడ్డి ఆశయాలకు, చెల్లెలికి ఇచ్చిన మాటలకు నీళ్లొదులుతూ జగన్ చేస్తున్న ఈ ఆస్తుల పోరాటం వైఎస్సార్ అభిమానులను సైతం విస్మయానికి గురిచేస్తోంది.

అధికారంలో ఉన్నప్పుడు ఓదార్పు యాత్రల పేరిట వైఎస్సార్ పేరును వాడుకుని, జీవితంలో తండ్రి ఆఖరి కోరికను తొక్కేయడం జగన్ రాక్షస మనస్తత్వానికి నిదర్శనం.

- చాకిరేవు

రక్త చరిత్రను చెరిపేద్దాం.. నవ చిత్రం రాసుకుందాం..

- మార్పు కోసం... మెరుగైన బెజవాడ కోసం
- కదం తొక్కిన ప్రజాస్వామ్యవాది
- జేజేలు పలికిన జనం
- మద్దతుగా నిలిచిన కమ్యూనిస్టులు, కాంగ్రెస్, పౌర సమాజం
- ఉత్సాహంగా ఏబీ వెంకటేశ్వర రావు (ఏబీవీ) బైక్ ర్యాలీ.

విజయవాడ: " మార్పు కోసం తొలి అడుగు. ప్రజా తీర్పు కోసం మొదటి అడుగు. మేయరుగా ఏబీవీని గెలిపిద్దాం. మన హక్కులను సాధిద్దాం. గుర్తుంచుకో మన గుర్తు సిలిండర్. మన ఓటు సిలిండర్. మన గెలుపు విజయవాడ విజయం. ఏబీవీ గెలుపు మన అందరి గెలుపు " అంటూ ఉత్తేజంగా వినిపించిన పాట విజయవాడ నగరి వీధుల్లో గురువారం మార్మోగింది. జనం రోడ్లమీదకు వచ్చి ఆసక్తిగా విన్నారు. ఉత్తేజ పొందారు. వాహన దారులు సైతం ఆగి చేతులు ఊపుతూ మద్దతు తెలిపారు.

నగరంలో ఉదయం నుంచి రాత్రి వరకు విజయవాడ నగర మేయర్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏబీ వెంకటేశ్వరరావు బైక్ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, పుర ప్రముఖులు, పౌర సమాజం నాయకులు, అభిమానులు వేలాదిగా పాల్గొన్న ఈ కార్యక్రమం బాగా ఆకట్టుకుంది.

రహదారి పక్కన ఉన్నవారు, వ్యాపార సంస్థలు, అపార్ట్మెంట్ లలో నివసిస్తున్న వారు ఆసక్తిగా ఏబీవీకి ప్రతి నమస్కారం చేశారు. ముఖ్యంగా తోపుడు బళ్ల వారు లేచి నిలబడి ఏబీవీకి మద్దతు ప్రకటించడం విశేషం. దారి పొడవునా ఎక్కడికక్కడ అభిమానులు ర్యాలీలో పాల్గొన్నారు. ఏ పార్టీకి చెందని వారుకూడా ఉత్సాహంగా ఆయనకు మద్దతు పలికారు.

బలవంతపు ఆస్తి బదలాయింపులను అడ్డుకుంటా...

ప్రభుత్వ ప్రెస్ వద్ద భారీ సంఖ్యలో హాజరైన ప్రజలను ఉద్దేశించి ఏబీవీ మాట్లాడుతూ... నగరంలో కొంతమంది ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, రౌడీలు కలిసి వృద్ధులు, ఎన్నారైలు, మహిళలు, బలహీనుల ఆస్తులను బలవంతంగా రాయించుకుంటున్నారని, తారు మేయర్ గా ఎన్నికైతే వారి ఆగడాలకు అడ్డుకట్ట వేస్తానని భరోసా ఇచ్చారు. నవంబర్ మూడవ తేదీ సాయంత్రం నుంచి బలవంత వసూళ్లు ఆగిపోతాయని హామీ ఇచ్చారు.

ప్రజల సమస్యలపై తాను స్పష్టమైన ఎజెండా ప్రకటించాన ని, కానీ కూటమి, వైఎస్ఆర్ పార్టీలు వారు గెలిస్తే ఏం చేస్తారో ఇప్పటివరకు చెప్పలేదని ఎద్దేవా చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ నగరానికి నిధులు విడుదల చేయడంలో వివక్ష చూపుతోందని, అధికారులు కూడా పట్టించుకోకుండా చులకన భావంతో చూస్తున్నారని, ఏబీవీ ఆరోపించారు.

"వ్యాపార సంస్థల నుంచి రాజకీయ నాయకులు బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారు. విజయవాడ నగరానికి వ్యాపారం గుండెకాయ లాంటిది. అది లేని నాడు బెజవాడ శ్వాస ఆగిపోతుంది. మార్పు తీసుకొచ్చి అటువంటి వాటికి అడ్డుకట్ట వేయటమే" తన లక్ష్యమని ఏబీవీ అన్నారు.

అవినీతి, రౌడీయిజం, బలవంతపు వసూళ్లను అరికట్టి, మెరుగైన విజయవాడ నిర్మాణమే తన లక్ష్యమని ఏబీవీ స్పష్టం చేశారు." ఇప్పటివరకు ఒక లెక్క. ఇక ముందు మరో లెక్క. ఏబీవీ వచ్చాడని చెప్పండి. నేను నిలబడతా. విజయవాడ ప్రజలు అంటే అంత అలుసా. తమాషా నా. కట్టడి చేస్తా. భయపడను. తలవగ్గను. గెలిపించండి. రక్త చరిత్రను చేరిపేద్దాం. నవ చిత్రం రాసుకుందాం. అభ్యుదయ, మెరుగైన విజయవాడను నిర్మిద్దాం. ఇక్కడి ప్రజలను నిర్లక్ష్యం చేస్తున్న వారిని ప్రశ్నిస్తా, రావాల్సి నిధులను రాబడతా" అని స్పష్టం చేశారు. బుడమేరు వరద నివారణ పథకాన్ని ఎక్కడ దాచి పెట్టారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

2021 మేయర్ ఎన్నికల్లో ఎన్నికల హింసపై 91 కేసులు నమోదవ్వాగా ఈ ఎన్నికల్లో ఇప్పటివరకూ ఒక్క కేసు మాత్రమే నమోదయ్యిందని, ఇలా కేసులు తగ్గడం తాను పోటీలో ఉండటం వల్లే అని ఏబీవీ అన్నారు. 2004 లో నేను పోలీస్ కమిషనర్ గా ఉన్న సమయంలో జరిగిన ఎన్నికల్లో ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. ఏబీవీ ఫీల్డ్ లో ఉంటే ఇలాగే ఉంటుంది అని అన్నారు.

సిపిఎం నాయకులు బాబురావు మాట్లాడుతూ.. కూటమికి ఓటేస్తే కిలో బియ్యం 90 రూపాయలు అయిందని, మరోసారి గెలిపిస్తే దాన్ని 200 చేస్తారని, బుడమేరుతో నగరాన్ని నుంచి ప్రజలకు నరకం చూపించిన వారిని ఓడించాలని పిలుపునిచ్చారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఐ నాయకులు ఆంజనేయులు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం కార్పొరేటర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

ఉదయం 10 గంటలకు మేయర్ అభ్యర్థి ఏబీ వెంకటేశ్వరరావు స్వయంగా బుల్లెట్ మోటార్ సైకిల్ ను నడుపుతూ పటమట సెంటర్ కు వచ్చారు. ఎన్టీఆర్ విగ్రహం పాదాల వద్ద పూలదండ వేసి నివాళులు అర్పించారు. అక్కడినుంచి ర్యాలీగా బయలుదేరి పంట కాలువ, ఆటోనగర్, సిరీస్ చెక్ పోస్ట్, పడమట సెంటర్, రామలింగేశ్వర నగర్, సిద్ధార్థ కాలేజ్ సెంటర్, రామవరప్పాడు రింగ్ రోడ్ మీదుగా నగరంలోని అన్ని ప్రాంతాలను చుట్టి రాత్రి బెంజ్ సర్కిల్ చేరుకుని ర్యాలీ ముగించారు.

సహాయక సిబ్బందికి లోకేష్ సెల్యూట్

- గంటల్లోనే సహాయక చర్యలు

అర్నాబ్ తుఫాన్ సృష్టించిన బీభత్సం నుంచి రాష్ట్రాన్ని గంటల వ్యవధిలోనే సాధారణ స్థితికి తీసుకురావడానికి సహాయక సిబ్బంది అలుపెరగక శ్రమిస్తున్నారు. పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యంత్రాంగం రాత్రింబవళ్లు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో తుఫాన్ ధాటికి ధ్వంసమైన మౌలిక వసతులను వేగంగా పునరుద్ధరిస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్న ఒక వీడియో ప్రస్తుతం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. అర్ధరాత్రి ఒంటి గంట దాటిన సమయంలో కూడా వర్షంలో తడుస్తూ, కూలిపోయిన భారీ వృక్షాలను, విద్యుత్ స్తంభాలను తొలగిస్తున్న పారిశుధ్య, విద్యుత్ సిబ్బంది దృశ్యాలు ఆ వీడియోలో కనిపించాయి. తుఫాన్ ధాటికి రాకపోకలకు ఆటంకం కలగకుండా కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే రోడ్లను పునరుద్ధరించడంపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా తన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. మన నగరాలు, పట్టణాలు, గ్రామాలను అర్నాబ్ తుఫాన్ ప్రభావం నుంచి

వేగంగా కోలుకునేలా చేయడం కోసం రాత్రింబవళ్లు అలుపెరగకుండా శ్రమిస్తున్న వేలాది మంది ప్రభుత్వ, అత్యవసర సేవల సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ #TogetherAgainst CycloneArnab హ్యాష్‌ట్యాగ్‌తో ప్రశంసించారు. విపత్తు సమయాల్లో సాధారణంగా గంటల తరబడి సేవలు నిలిచిపోతుంటాయి, కానీ ఈసారి కూటమి ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యలతో వేగంగా ఫలితాలు కనిపిస్తున్నాయి.

ప్రాణాలకు తెగించి అర్ధరాత్రి వేళల్లో సైతం సేవలందిస్తున్న మున్సిపల్, పోలీస్, విద్యుత్, రెవెన్యూ సిబ్బంది నిబద్ధతకు ప్రజలు, నెటిజన్లు నీరాజనాలు పడుతున్నారు. ప్రభుత్వం, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుండటం వల్ల తుఫాన్ నష్టాన్ని తక్కువ సమయంలోనే అధిగమించడానికి వీలవుతోందని, క్షేత్రస్థాయి సిబ్బంది అందించే ఈ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని సర్వత్రా కొనియాడుతున్నారు.

ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు జగన్ తీరు

ఎన్నికల్లో ఓటమి భయంతోనే సాకులు వెతుకుతున్నారు

మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు

మంగళగిరి, మహానాడు: జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగియడంతో అసలైన ఎన్నికల సమరం మొదలైందని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు స్పష్టం చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిని ఎందుకు గెలిపించాలి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీని ఎందుకు చిత్తుగా ఓడించాలి అనే ప్రధాన అజెండాతో ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఆడలేక మద్దెల ఓడు' అన్న సామెత జగన్ రెడ్డికి అక్షరాలా సరిపోతుంది అని విమర్శించారు.

కోర్టుల సమయాన్ని ఎందుకు వృథా చేస్తున్నారు?

యథా రాజా తథా ప్రజా అన్నట్లు జగన్ రెడ్డి మొదటి నుంచీ అబద్ధాలనే నమ్ముకున్నారని అశోక్ బాబు విమర్శించారు. తెలుగుదేశం పార్టీపై బురదజల్లుతూ మాట్లాడటం తప్ప ప్రజల్లోకి వచ్చి ఓట్లు అడిగే ధైర్యం లేక ఎన్నికల ప్రచారం నుంచి ముఖం చాటేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ప్రజలు తనను గెలిపించరని అర్థమై సాకులు వెతుక్కుంటూ కాలం గడుపుతున్నారని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో వైసీపీ క్యాడర్ పూర్తిగా నిర్వీర్యమైందని, ఓటమి ఖాయమని తేలడంతో జగన్‌మోహన్‌రెడ్డి తన మీడియాను అడ్డం పెట్టుకుని రికార్డు స్థాయిలో అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని అశోక్ బాబు విమర్శించారు. భారత రాజకీయ చరిత్రలో ఏ నాయకుడైనా రెండు గంటల 43 నిమిషాల పాటు విలేకరుల సమావేశం పెట్టి ఏకబిగిన అబద్ధాలు మాట్లాడటం చూశారా? అని ప్రశ్నించారు. సొంత టీవీ ఛానల్, పత్రిక ఉన్నాయి కదా అని గంటల తరబడి మాట్లాడి, అదే ప్రసారాన్ని రోజంతా తొమ్మిది గంటల పాటు ప్రసారం చేసుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. జగన్ ఆ రికార్డు సమయానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌కు దరఖాస్తు చేసుకుంటే గుర్తింపు వస్తుందేమోనని ఎద్దేవా చేశారు.కూటమిలో కొన్ని పార్టీలకు కేటాయించిన స్థానాల్లో స్థానిక వైసీపీ నేతలు బెదిరింపులకు దిగుతూ కొన్నిచోట్ల అక్రమ ఏకగ్రీవాలు చేసుకున్నారని ఆరోపించారు. అది వైసీపీ ఘనతా, ప్రజల ఆమోదమా? అని ప్రశ్నించారు. 2021లో వైసీపీ చేసిన అరాచకాల మాదిరిగా తాము ఎన్నికలు నిర్వహించడం లేదని, కోర్టు చెప్పకముందే అభ్యర్థులకు రక్షణ కల్పిస్తామని ప్రకటించామని తెలిపారు. పులివెందులలో భద్రత కల్పిస్తామంటే జగన్ వద్దన్నారని ఆరోపించారు.

కడప జిల్లాలో ప్రస్తుతం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నందునే తమ అసలు బలం ఏమిటో వైసీపీకి అర్థమైందని అన్నారు. పోలీసు బందోబస్తు లేకుండా జగన్‌గానీ, ఆయన కార్యకర్తలుగానీ పులివెందులలో కూడా అడుగు బయటపెట్టలేని పరిస్థితి

ఉందని విమర్శించారు. అక్కడ టీడీపీ సాధిస్తున్న సీట్లే ప్రజాస్వామ్య పునరుద్ధరణకు నిదర్శనమని పేర్కొన్నారు.

తుపాను సమయంలో జగన్ ఎక్కడున్నారు?

రాష్ట్రంపై తుపాను విరుచుకుపడిన సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారాన్ని పక్కనపెట్టి వర్చువల్ మంత్రివర్గ సమావేశం నిర్వహిస్తూ నిరంతరం సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారని అశోక్ బాబు తెలిపారు. మంత్రులంతా క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉన్నారని చెప్పారు. 'నా అక్కచెల్లెమ్మలు, నా అన్నదమ్ములు' అంటూ రోజూ మాట్లాడే జగన్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మొదలుకొని ఒక్క వైసీపీ నాయకుడైనా తుపాను బాధితులను పరామర్శించడానికి బయటకు వచ్చారా? అని నిలదీశారు. సంక్షోభం వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రతిపక్షంగా వైసీపీ ఎక్కడ ఉందో చెప్పాలని ప్రశ్నించారు.

గ్రామాలు, పట్టణాల్లో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే తమ విజయానికి పునాదులని అశోక్ బాబు అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2,600 కోట్లతో రహదారుల పునరుద్ధరణ చేపట్టామని తెలిపారు. జగన్ హయాంలో దారిమళ్లించిన జల్ జీవన్ మిషన్ వంటి కేంద్ర పథకాల నిధులను మళ్లీ క్రమబద్ధీకరించి పనులు వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు.

జగన్‌కు గత ఎన్నికల్లో 151 సీట్లు ఇచ్చిన ప్రజలు, ఆయన పాలనలో రాష్ట్రం సర్వనాశనం కావడంతో 11 సీట్లకు పరిమితం చేశారని విమర్శించారు. ఆ తీర్పుతోనే జగన్ జమానా ముగిసిందని ప్రజలు స్పష్టం చేశారని అన్నారు. పులివెందులకు వెళ్లి నిద్రపోతానని, బూత్‌కు వెళ్లి ఓటేస్తానని గొప్పలు చెప్పడం విడ్డూరమని పేర్కొన్నారు. పులివెందుల ఆయన సొంత ఊరని, అక్కడికి వెళ్లి ఓటు వేయడంలో విచిత్రమేముందని ప్రశ్నించారు. 2024 ఎన్నికల్లోనూ అక్కడికే వెళ్లి ఓటు వేశారని గుర్తుచేశారు. ఇలాంటి ప్రగల్భాలను నమ్మడానికి ప్రజలు వెర్రివాళ్లు కాదని వ్యాఖ్యానించారు.

పోలింగ్ రోజున మరింత అప్రమత్తం

- పోలింగ్ ఏజెంట్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి
- ప్రతి అంశంపై పక్కా సాక్ష్యాధారాలు ఉండేలా చూడాలి
- అప్పుడే ఈ ఎన్నికలను సమర్థంగా ఎదుర్కోగలం
- ఎన్నికలను సజావుగా నిర్వహిస్తారన్న నమ్మకం లేదు
- పోలింగ్ రోజున మరిన్ని అరాచకాలకు అవకాశం
- కాబట్టి ప్రతి అడుగులో మరింత జాగ్రత్త అవసరం
- మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ వీడియో కాన్ఫరెన్స్

తాడేపల్లి: స్థానిక ఎన్నికల పోలింగ్ రోజున మరింత అప్రమత్తం అవసరమని, పోలింగ్ ఏజెంట్లు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి అంశంపై పక్కా సాక్ష్యాధారాలు ఉండేలా చూడాలని, అప్పుడే ఈ ఎన్నికలను సమర్థంగా ఎదుర్కోగలమని పార్టీ శ్రేణులకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు.

నామినేషన్ల పర్వంలోనే యథేచ్ఛగా రిగ్గింగ్ చేశారన్న ఆయన, ఈ ఎన్నికలను సజావుగా నిర్వహిస్తారన్న నమ్మకం లేదని, పోలింగ్ రోజున మరిన్ని అరాచకాలకు అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి ప్రతి అడుగులో మరింత జాగ్రత్త అవసరం అన్న వైయస్ జగన్, తామంతా చంద్రబాబు వంటి రాక్షసుడితో మనం పోరాడుతున్నామన్న విషయం మరవొద్దని గుర్తు చేశారు.

స్థానిక ఎన్నికల సందర్భంగా వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన వైయస్ జగన్, పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులకు పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు.

గతంలో రాష్ట్రంలో ఎప్పుడూ చూడని దారుణాలు ఇప్పుడు చూశాం. నిజానికి దేశంలో కూడా ఎక్కడా ఈ స్థాయిలో అరాచకాలు జరిగి ఉండకపోవచ్చు.

ఏకంగా నామినేషన్ కేంద్రాలు ఆక్రమించడం. ఆ దశలోనే రిగ్గింగ్ చేయడం. అభ్యర్థులపై దాడులు. నామినేషన్ పత్రాలు లాక్కుని చింపేయడం. పోలీసుల సమక్షంలోనే దాడులతో సహా అన్నీ. చివరకు ఆర్‌ఓలు కూడా అచ్చం పార్టీ నాయకుల్లా పని చేయడం.

వారే సర్టిఫికెట్లు చింపేసి, నామినేషన్లు తిరస్కరించడం. కొన్ని చోట్ల ఫోర్జరీ సంతకాలు చేసి, నామినేషన్లు ఉపసంహరించుకున్నట్లు చెప్పడం. ఇంకా కొన్ని చోట్ల ఏకంగా బి–ఫామ్స్ కూడా చింపేశారు. ఇక అధికార పార్టీ వారు కొన్నిచోట్ల ఓసీలకు బీసీ సర్టిఫికెట్లు ఇచ్చి పోటీలో నిలిపారు. ఇంత దౌర్భాగ్యంగా ఏ ఎన్నికల్లోనూ దేశంలో ఎక్కడా జరిగి ఉండకపోవచ్చు.

ఇన్నిన్ని అరాచకాలు, దౌర్జన్యాలు చేసి మళ్లీ నిస్సిగ్గుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రచారం చేసుకుంటున్నారు. అందుకే ఇంత దారుణమైన పరిస్థితి ఉన్నప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎన్నికల్లో నామినేషన్ల పర్వం. ఆ తర్వాత పోలింగ్ రెండూ ముఖ్యం. నామినేషన్ ఒక హక్కు అయితే, ఓటు మరో హక్కు. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో అధికార పార్టీ, ఆ పార్టీకి నిత్యం జాకీలు పెట్టి ఎత్తే ఎల్లో మీడియా ఒక మాఫియాలా మారాయి. ఇష్టానుసారం దౌర్జన్యాలు. అరాచకాలు చేస్తున్నారు.

ఇప్పటికే భూములు నిషేధిత జాబితా 22–ఏలో పెట్టి, లాక్కుంటున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే, రేపు ఆస్తుల పేపర్లు లాక్కుని, అవి తమవే అని చెప్పుకుంటారు. కాబట్టి అంతా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.



ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, పోలీసులు, మొత్తం వ్యవస్థ మొత్తం చంద్రబాబు నియంత్రణలో ఉంటున్నాయి. కాబట్టి, నవంబరు 1న జరిగే మున్సిపల్ ఎన్నికలు, ఆ తర్వాత 5న జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ప్రక్రియలో జాగ్రత్తలు తీసుకోవాలి.

పోలింగ్ బూత్‌ల్లో కూర్చునే ఏజెంట్లు.. కచ్చితంగా ప్రతి ఓటును ప్రశ్నించాలి. ఎక్కడ సందేహం ఉన్నా, ఎలా స్పందించాలి. ఎలా ఫిర్యాదు చేయాలి అనేది తెలుసుకోండి. వీలుంటే ప్రతిదీ వీడియో తీయాలి. ప్రతి అంశానికి పక్కా ఆధారాలు ఉండేలా చూడాలి.

ప్రతి దానిపై పక్కా ఆధారాలుండాలి: నామినేషన్ల పర్వంలోనే ఇన్ని అరాచకాలు చేసిన చంద్రబాబు, రేపు పోలింగ్ రోజు ఇంకా ఎక్కువ అరాచకాలు చేయొచ్చు. చివరకు బ్యాలెట్ బాక్సుల రూమ్‌లనూ ఏదైనా చేయొచ్చు. అందుకే పోలింగ్ బూత్‌ల్లోకి ఏజెంట్లను పంపకపోతే, ఎలా ఎదుర్కోవాలి అనేది తెలుసుకోండి.

ప్రతిదీ వీడియో తీయండి. మీరు అక్కడికి పోయే ముందే ఆ ఎంట్రీ లెటర్‌ను వీడియో తీయాలి. ఎందుకంటే, మీరు అక్కడికి పోయే దోవలో మొన్న నామినేషన్ల మాదిరిగా, వాటిని కూడా లాక్కుని చింపే అవకాశం ఉంది.

ఎక్కడ, ఏ అన్యాయం, అరాచకం జరిగినా వీడియో ఆధారాలు చాలా ముఖ్యం. సుప్రీంకోర్టు చెప్పినా, మనం ఎన్నిసార్లు కోరినా, సీసీ కెమెరాలు పెట్టడంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్‌ఈసీ) ఏ మాత్రం చొరవ చూపడం



లేదు. కాబట్టి, మనం అప్రమత్తంగా ఉండాలి.

ఈ స్థానిక ఎన్నికల్లో పార్టీ జిల్లాల అధ్యక్షులు, రీజినల్ కోఆర్డినేటర్లు దళపతులు. వారు అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల ఇంఛార్జ్‌లతో మమేకమై పని చేసుకోవాలి. ఎందుకంటే, చంద్రబాబు వంటి ఒక రాక్షసుడితో మనం యుద్ధం చేస్తున్నాం. ఇది ఏ మాత్రం ఫెయిర్‌గా ఉండదు. కాబట్టి, మనం చాలా జాగ్రత్తగా ఉండాలి.

పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (వ్యవసాయం, రైతు సంక్షేమం) ఎంవీయస్ నాగిరెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, పార్టీ లీగల్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మనోహర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మండలి డిప్యూటీ ఛైర్మన్ తూమాటి మాధవరావు తదితరులు వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి హాజరు కాగా.. పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు వైవీ సుబ్బారెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పీవీ మిధున్‌రెడ్డి, కురసాల కన్నబాబు. గుడివాడ అమర్‌నాథ్, బూడి ముత్యాలనాయుడు. ఆళ్ల అయోధ్యరామిరెడ్డితో పాటు.. పార్టీ అన్ని జిల్లాల అధ్యక్షులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

www.mahanadumedia.com
జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media
8
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026 ||

ఆటో చక్రాల నుంచి ప్రజా సేవ వైపు... ఒక సామాన్యుడి ప్రయాణం!

ఉదయం లేచింది మొదలు రోజంతా ఆటో నడుపుతూ, కుటుంబం కోసం కష్టపడిన చేతులవి. ఒకప్పుడు పొట్ట కూటి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి, ఆత్మీయులకు దూరంగా రాత్రింబవళ్లు శ్రమించిన జీవితం ఆయనది. ఈరోజు ఆ చేతులే గ్రామాల భవిష్యత్తును నడిపించబోతున్నాయి.

కడప జిల్లా అట్లూరు మండలం ముత్తుకూరుకు చెందిన మద్దూరు ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎస్సీ రిజర్వ్ అయిన ఈ స్థానంలో, గ్రామంలో మంచి పేరున్న ప్రసాద్‌ను టీడీపీ బరిలో నిలిపింది. పోటీ లేకుండా గ్రామాలు మొత్తం ఒక్కటై ఆయనను తమ ప్రతినిధిగా ఎన్నుకుంది. ఇంతకంటే గొప్ప గౌరవం ఏముంటుంది?

చంద్రబాబు "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ద్వారా లబ్ధి పొందిన ఒక సామాన్య ఆటో డ్రైవర్, ఈరోజు ప్రజా సేవకుడిగా మారడం... ఇది కేవలం ఒక ఎన్నిక కాదు, కష్టపడే ప్రతి సామాన్యుడికీ అవకాశం ఉందని చాటిచెప్పే నిదర్శనం.

తన విజయం గురించి మాట్లాడుతూ ప్రసాద్ ఒక్కటే మాట చెప్పారు:

ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.

ఆ మాటలో అహంకారం లేదు, ఆడంబరం లేదు. కష్టం తెలిసిన మనిషి నిజాయితీ మాత్రమే ఉంది. ప్రయాణికులను గమ్యానికి చేర్చిన ఆ ఆటో డ్రైవర్, ఇప్పుడు గ్రామాల కలలను గమ్యానికి చేర్చే బాధ్యతను భుజాలపై మోయబోతున్నారు. కష్టం చేసిన చోటే గౌరవం దక్కింది. కన్నీళ్లు తుడిచిన చేతులకే ఇప్పుడు ప్రజల నమ్మకం దక్కింది.

ఆటో డ్రైవర్ నుంచి MPTC సభ్యుడిగా... అభినందనలు ప్రసాద్ గారూ.!

పక్షవాత బాధితులకు చేరువలో ఉన్నత చికిత్స

- తెనాలి జిల్లా ఆసుపత్రిలో హబ్ అండ్ స్పోక్ విధానంలో బాధితులకు స్వాంతన

- గుంటూరు జీజీహెచ్ వైద్యుల సూచన మేరకు అక్కడికక్కడే ఖరీదైన ఇంజెక్షన్‌తో చికిత్స

- ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా 12 ఏళ్లలో 1.66 లక్షల మందికి వైద్యసేవలు



అమరావతి: పక్షవాతం బాధితులకు ఉన్నత వైద్యసేవలను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ చేరువ చేస్తోంది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యసేవలను కొనసాగిస్తూనే, జిల్లా ప్రభుత్వాసుపత్రుల్లోనూ పక్షవాతం బాధితులకు చికిత్సను క్రమంగా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తోంది.

ఇందులో భాగంగానే గత నెలలో ప్రయోగాత్మక ప్రాజెక్టు కింద గత ఆగస్టు నుంచి తెనాలి జిల్లా ఆసుపత్రిలో పక్షవాతం బాధితులకు హబ్ అండ్ స్పోక్ విధానంలో ఉన్నత చికిత్సను అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకు తెనాలి జిల్లా ఆసుపత్రిలో మొత్తం 58 మంది బాధితులకు గుంటూరులోని బోధనాసుపత్రి (హబ్)లో వైద్య నిపుణుల సూచనల మేరకు చికిత్స అందించారు.

9 మందికి రక్తపు గడ్డను కరిగించే చికిత్సలో భాగంగా బాధితులకు ఖరీదైన టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్లు ఇవ్వగా వారు కోలుకున్నారు. ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు పనితీరును నిశితంగా పరిశీలించి, ఇతర జిల్లా ఆసుపత్రుల్లోనూ అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

మరోవైపు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా 2014-15 నుంచి 2025-26 వరకు 12 ఏళ్లలో 1,66,103 పక్షవాతం (రోతీశీనివ) కేసులకు చికిత్స అందించారు. ఇందుకోసం మొత్తం రూ.441.96 కోట్లు ఖర్చు చేయగా, ఏటా సగటున రూ.36.83 కోట్ల వ్యయం నమోదైంది.

ప్రతి ఏడాదీ అక్టోబర్ 29న ప్రపంచ పక్షవాత దినం

పక్షవాతం నివారణ, లక్షణాలను ముందుగానే గుర్తించడం, సకాలంలో చికిత్స పొందడంపై అవగాహన కల్పించేందుకు ఏటా అక్టోబరు 29న ప్రపంచ పక్షవాత దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ ఏడాది సందేశం 'ప్రతి నిమిషం కీలకమే'.

ఆ ఇంజక్షన్ ఖరీదు మార్కెట్లో రూ.40 వేలకు పైనే

తెనాలి జిల్లా ఆసుపత్రిలో పక్షవాతం బాధితులకు త్వరగా చికిత్స అందించే చర్యల్లో భాగంగా ఖరీదైన 50 టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్లను (20 ఎంజీ) అందుబాటులో ఉంచారు. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే నాళంలో రక్తం గడ్డకట్టడం వల్ల ఇస్కీమిక్ పక్షవాతం వస్తుంది. ఇలాంటి బాధితులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వైద్యుల సిఫారసు మేరకు రక్తపు గడ్డను కరిగించే చికిత్స అందిస్తారు.

పక్షవాతం లక్షణాలతో ఆసుపత్రికి వచ్చిన బాధితులకు వెంటనే ప్రాథమిక పరీక్షలు నిర్వహించి, సీటీ స్కానింగ్ ద్వారా వ్యాధి రకాన్ని గుర్తిస్తారు. వైద్యుల సిఫారసు మేరకు బాధితులకు కీలకమైన తొలి గంటల్లోనే వైద్యసేవలు అందిస్తున్నారు. స్పోక్ కేంద్రాల్లో బాధితులకు ప్రాథమిక పరీక్షలు, స్కానింగ్ నిర్వహించి, ఆ వివరాలను ప్రత్యేక పక్షవాత యాప్ ద్వారా హబ్ కేంద్రాల్లోని నిపుణులకు పంపుతున్నారు.

వారు నివేదికలను పరిశీలించి, తదుపరి చికిత్సపై సలహాలు ఇస్తున్నారు. టెనెక్టెప్లేజ్ 20 ఎంజీ ఇంజెక్షన్ ధర బహిరంగ మార్కెట్‌లో రూ.40,000కు పైగా ఉంది. ఇప్పటికే గుండె పోటు బాధితులకు సెకండరీ ఆసుపత్రుల్లో స్టెమీ ప్రాజెక్టు కింద హబ్ అండ్ స్పోక్ విధానంలో ఇటువంటి చికిత్సనే అందిస్తున్నారు. గుండెపోటు, పక్షవాతం కేసులకు ఇదే ఇంజక్షన్ ఇస్తున్నారు. సామర్థ్యంలో మార్పు ఉంది. రక్తం గడ్డకట్టకుండా ఉండేందుకు ఈ ఇంజక్షన్ వాడతారు.

పురుషుల్లో 64 శాతం.. మహిళల్లో 36 శాతం

2014-15 నుంచి 2025-26 వరకు 12 ఆర్థిక సంవత్సరాల్లో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా ఏటా సగటున 13,842 పక్షవాతం (రోతీశీనివ) కేసులకు వైద్యం అందింది. 2024-25లో 18,133, 2025-26లో 16,670 కేసులు నమోదయ్యాయి. ఈ 12 ఏళ్ల లో మహిళలకు 59,312 కేసుల్లో, పురుషులకు 1,06,791 కేసుల్లో చికిత్స అందించారు. మొత్తం కేసుల్లో మహిళల వాటా 35.7 శాతం, పురుషుల వాటా 64.3 శాతంగా ఉంది. ప్రతి 100 కేసుల్లో సగటున 36 మంది మహిళలు, 64 మంది పురుషులు ఉన్నారు.ఏటా సగటున 4,943 మంది మహిళలు, 8,899 మంది పురుషులు ఈ పథకం కింద వైద్యసేవలు పొందారు. 2014-15లో మహిళలకు 3,183 కేసుల్లో, పురుషులకు 5,669 కేసుల్లో చికిత్స అందించారు. 2025-26 నాటికి మహిళల కేసులు 5,694కు, పురుషుల కేసులు 10,976కు చేరాయి. ఈ కాలంలో మహిళల కేసుల సంఖ్య 78.9 శాతం, పురుషుల కేసుల సంఖ్య 93.6 శాతం పెరిగింది. 2025-26లో మొత్తం కేసుల్లో మహిళల వాటా 34 శాతం కాగా, పురుషుల వాటా 66 శాతంగా నమోదైంది.

2026-27లో అక్టోబరు వరకు నమోదైన 8,538 కేసుల్లో మహిళలు 2,857 మంది (33 శాతం), పురుషులు 5,681 మంది (67 శాతం) ఉన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు వరకు పక్షవాతం చికిత్స కోసం రూ.22,86,34,579 వ్యయమైనట్లు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు తెలిపిశీది.

తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యం సాధ్యమే

తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం

ఫార్మా, ఏరోస్పేస్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ రంగాల్లో అపార అవకాశాలు

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కర్టెన్ రైజర్‌లో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

ఢిల్లీ: తెలంగాణ నిర్దేశించుకున్న 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యం సవాలుతో కూడుకున్నదే అయినప్పటికీ.. సమష్టి కృషితో దానిని సాధించవచ్చని

కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

తెలంగాణ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. రాష్ట్రంలో ఫార్మా, అంతరిక్షం, ఏరోస్పేస్, రక్షణ, ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటం కంప్యూటింగ్, ఆహార శుద్ధి, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో విస్తృత అవకాశాలున్నాయని చెప్పారు.

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026 కర్టెన్ రైజర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర మంత్రి మాట్లాడుతూ పెట్టుబడులు పెట్టే ముందు పారిశ్రామికవేత్తలు ప్రధానంగా ఆశించేది విధానాల్లో స్థిరత్వం, నిబంధనల్లో స్పష్టత, వ్యాపార నిర్వహణలో పారదర్శకతేనని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అన్నారు.

ఇందుకు తెలంగాణ చరిత్రలోని కాకతీయుల కాలం నాటి ఉదాహరణను ప్రస్తావించారు. క్రీ.శ. 1244లో కాకతీయ పాలకుడు గణపతిదేవుడు మోటుపల్లి ఓడరేవులో జారీ చేసిన అభయ శాసనం సముద్ర వాణిజ్యంలో కీలక సంస్కరణలకు నాంది పలికిందన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని స్వాగతిస్తున్నట్లు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు.

తెలంగాణ ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లు

తెలంగాణ నుంచి ఎగుమతులు పెంచేందుకు రాష్ట్రం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సూచించారు. రాష్ట్రంలోని అత్యధిక ఎగుమతి సామర్థ్యం ఉన్న 50 ఉత్పత్తులు, సేవలను గుర్తించాలన్నారు. తెలంగాణలోని జీఐ గుర్తింపు పొందిన ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లలో మరింత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఇందుకు నాణ్యమైన ప్యాకేజింగ్, బ్రాండింగ్, ఉత్పత్తుల మూలాలను గుర్తించే ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు.

తాండూరు కందిపప్పు, చపాటా మిర్చి, నిజామాబాద్ పసుపు వంటి ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో మంచి అవకాశాలున్నాయని కేంద్ర మంత్రి గుర్తు చేశారు. వాటికి అంతర్జాతీయంగా మెరుగైన ధర లభించేలా చర్యలు తీసుకుంటే రైతుల ఆదాయం పెరుగుతుందని చెప్పారు.ఇటీవల తాండూరు ఎర్ర కందిపప్పు ఉత్పత్తులను హైదరాబాద్ నుంచి ఆస్ట్రేలియాకు ఎగుమతి చేయడం తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు ఉన్న అవకాశాలకు నిదర్శనమని కేంద్ర మంత్రి అన్నారు.

ఫార్మా రంగంలో ఆవిష్కరణలకు ప్రాధాన్యం

తెలంగాణ ఫార్మా రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని గోయల్ సూచించారు. జనరిక్ ఔషధాల తయారీకి మాత్రమే పరిమితం కాకుండా, అధిక విలువ కలిగిన బ్రాండెడ్ ఔషధాలు, వినూత్న ఔషధాలు, బయోసిమిలర్ల తయారీపై దృష్టి పెట్టాలని సూచించారు.

భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని అంతరిక్షం, విమానయాన రంగాలు, విమాన విడిభాగాల తయారీ, నిర్వహణ-మరమ్మతు సేవలు (ఎంఆర్ఓ), రక్షణ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, కృత్రిమ మేధ, క్వాంటం కంప్యూటింగ్, మెషీన్ లెర్నింగ్ రంగాల్లో తెలంగాన పెట్టుబడులను ప్రోత్సహించాలని చెప్పారు. తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీ, వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధిని ఆయన ప్రస్తావించారు. కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేస్తేనే వివిధ పరిశ్రమల్లో ప్రపంచ స్థాయి నాయకత్వం సాధ్యమవుతుందని చెప్పారు.

దీపావళి పండుగ సమయంలో ఒక్కో దీపం వెలిగించడం ద్వారా వెలుగులు విస్తరించినట్లే.. ఒక్కో పెట్టుబడి, ఒక్కో ఎగుమతి, ఒక్కో కొత్త ఉద్యోగం, ఒక్కో స్టార్టప్ దేశాభివృద్ధికి దోహదపడతాయన్నారు. భారత్, తెలంగాణ భవిష్యత్తు ఉమ్మడి కృషిపైనే ఆధారపడి ఉందన్నారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులు తెలంగాణలోని అవకాశాలను పరిశీలించి, దీర్ఘకాలిక భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకోవాలని ఆహ్వానించారు.

ఈ పెట్టుబడుల ద్వారా ఉద్యోగాల సృష్టి, ప్రజల సంపద పెరుగుదల, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతాయని చెప్పారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

చెప్పాం.. చేస్తున్నాం!

- అభివృద్ధి - సంక్షేమం - సామాజిక న్యాయం - సుపరిపాలనకు చిరునామా కూటమి ప్రభుత్వం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించడమే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

ఒకవైపు పేదలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, మరోవైపు పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, విద్యా, వైద్య రంగాల అభివృద్ధి, సామాజిక న్యాయం.. ఇలా రాష్ట్ర భవిష్యత్తుకు అవసరమైన ప్రతి రంగంలోనూ పనులను వేగవంతం చేస్తోంది.

సూపర్ సిక్స్.. సంక్షేమానికి బలమైన పునాది

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2, స్త్రీశక్తి వంటి పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోంది. తల్లికి వందనం ద్వారా 42.69 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.20 వేల కోట్ల మేర జమ చేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అన్నదాత సుఖీభవ కింద 46.85 లక్షల మంది రైతులకు మూడు విడతల్లో రూ.12,485.41 కోట్లు అందించినట్లు తెలిపింది.

దీపం-2 పథకం ద్వారా ఇప్పటివరకు 5.1 కోట్ల గ్యాస్ సిలిండర్లకు సంబంధించి రూ.3,942 కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం పేర్కొంది. స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తోంది. ఇప్పటివరకు 101 కోట్లకు పైగా ప్రయాణాలు నమోదయ్యాయని, ఇందుకోసం రూ.3,550 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది.

అర్హులైన పింఛనుదారులకు ఆర్థిక భరోసా అందిస్తూ, అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి రాష్ట్రవ్యాప్తంగా 269 కేంద్రాల ద్వారా పేదలకు భోజనం అందిస్తోంది. ఈ పథకాలన్నీ సామాన్య కుటుంబాల ఖర్చులను తగ్గించి, వారి జీవనానికి అండగా నిలిచే లక్ష్యంతో అమలవుతున్నాయి.

పెట్టుబడులు.. యువతకు ఉద్యోగ అవకాశాలు

రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, పరిశ్రమలను ఏర్పాటు చేయడం, యువతకు ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతల్లో ఉన్నాయి. చంద్రబాబు నాయుడు గారి అనుభవం, నారా లోకేశ్ గారి చొరవతో గూగుల్, అర్సెలర్ మిట్టల్, రిలయన్స్, కాగ్నిజెంట్, రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు పలు రంగాల్లో పెట్టుబడుల ప్రతిపాదనలు ముందుకు వచ్చాయి.

ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, భారీ పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగ అవకాశాలకు సంబంధించిన ఒప్పందాలు కుదిరాయి. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలోనూ ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది సహా వివిధ విభాగాల్లో నియామకాలు చేపట్టింది. మరిన్ని ఉద్యోగాల కోసం జాబ్ క్యాలెండర్ ప్రకటించింది. పెట్టుబడులు కార్యరూపం దాల్చి పరిశ్రమలు ప్రారంభమైతే స్థానిక యువతకు ఉద్యోగాలు, చిన్న వ్యాపారాలకు అవకాశాలు, రాష్ట్రానికి అదనపు ఆదాయం లభిస్తాయి. యువగళం సందర్భంగా ఇచ్చిన ఉద్యోగాల హామీని నెరవేర్చే దిశగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడం కీలకం.

సామాజిక న్యాయానికి ప్రాధాన్యత

బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, సంప్రదాయ వృత్తిదారులకు అభివృద్ధి ఫలాలు అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. బీసీలకు 34 శాతంపైగా రిజర్వేషన్ల కల్పన దిశగా చర్యలు, ఎస్సీ వర్గీకరణ అంశంపై సామరస్యపూర్వక పరిష్కారం, గిరిజనులకు మెరుగైన రిజర్వేషన్ ప్రయోజనాల కల్పనపై దృష్టి సారించింది.

ఆదరణ-3 ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు పనిముట్లు, బీసీ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయం, గౌడ, గీత కార్మికులు, వడ్డెరలు, మత్స్యకారులు, స్వర్ణకారుల జీవనోపాధికి తోడ్పడే చర్యలను ప్రభుత్వం ప్రకటించింది. మైనారిటీల సంక్షేమానికి 2026-27 బడ్జెట్‌లో రూ.3,670 కోట్లు కేటాయించినట్లు వెల్లడించింది. వివిధ మతాలకు చెందిన సేవకులకు గౌరవ వేతనాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాలకూ ప్రాధాన్యత ఇస్తోంది.

వెనుకబడిన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యంతో పాటు ఉపాధి, ఆర్థిక స్వావలంబన, విద్యలో అవకాశాలు కల్పించడం ద్వారా సమగ్ర అభివృద్ధిని సాధించాలన్నది ఈ చర్యల లక్ష్యం.

పోలవరం.. సాగునీరు, తాగునీటికి భరోసా

పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడం రాష్ట్రానికి అత్యంత కీలకం. గత ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు పనులు దెబ్బతిన్నాయని విమర్శించిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతోంది. పోలవరంతో పాటు పట్టిసీమ, హంద్రీ-నీవా, వెలిగొండ వంటి ప్రాజెక్టులు, నదుల అనుసంధానానికి ప్రాధాన్యత ఇస్తోంది.

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.35 వేల కోట్లతో పనులు చేపట్టే లక్ష్యాన్ని ప్రభుత్వం ప్రకటించింది. జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికీ తాగునీరు అందించడం, అమృత్ 2.0 కింద పట్టణాల్లో తాగునీరు, డ్రైనేజీ, చెరువుల అభివృద్ధికి రూ.10,319 కోట్లతో 281 ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడించింది.

ఈ ప్రాజెక్టులు పూర్తయితే రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగు పడటంతో పాటు, ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి వస్తుంది. నీటి వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు అవకాశం ఉంటుంది.

అమరావతి.. రాష్ట్ర ప్రగతికి కేంద్రబిందువు

ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకం. గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన రాజధాని పనులను తిరిగి వేగవంతం చేస్తూ, అమరావతిని పరిపాలన, వాణిజ్యం, విద్య, వైద్యం, ఐటీ రంగాల అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది.

రాజధాని నిర్మాణం ద్వారా నిర్మాణరంగంతో పాటు రవాణా, ఆతిథ్యం, వ్యాపార, సేవారంగాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రైతులు సమకూర్చిన భూములను సమర్థంగా వినియోగించి సంపద సృష్టించడం, ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల అభివృద్ధికీ ఉపయోగించడం ముఖ్యం.

అమరావతి అభివృద్ధితో పాటు 175 నియోజకవర్గాల్లోనూ మౌలిక సదుపాయాలు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరిగేలా చర్యలు తీసుకోవడం ద్వారా స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకోవచ్చు.

విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మధ్య సమన్వయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్లు, 'ముస్తాబు' వంటి కార్యక్రమాలను అమలు చేస్తోంది.

వైద్య రంగంలో నెట్‌వర్క్ ఆసుపత్రులకు చెల్లింపులు, ఎన్టీఆర్ వైద్య సేవకు నిధుల కేటాయింపు ద్వారా పేదలకు చికిత్స అందుబాటులో ఉండేలా ప్రయత్నిస్తోంది. 2026-27 బడ్జెట్‌లో వైద్యారోగ్య రంగానికి రూ.19 వేల కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4 వేల కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం తెలిపింది. ఉచిత వైద్య సహాయ పరిమితిని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచినట్లు వెల్లడించింది.

విద్య, వైద్య రంగాల్లో మెరుగైన సేవలు అందించడం ద్వారా పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చు.

శాంతిభద్రతల పరిరక్షణ

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం ప్రభుత్వ బాధ్యత. గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు, పోలీసు శాఖలో డ్రోన్ సాంకేతికత వినియోగం, మహిళా సహాయ డెస్కులు, సైబర్ నేరాల నియంత్రణకు ప్రత్యేక పోలీసు స్టేషన్లు, క్లౌడ్ పెట్రోలింగ్ వంటి చర్యలను ప్రభుత్వం చేపడుతోంది.

మాదకద్రవ్యాల నుంచి యువతను కాపాడటం, మహిళలకు భద్రత కల్పించడం, సైబర్ నేరాలను అరికట్టడం, చట్టాన్ని సమర్థంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో భద్రతపై నమ్మకాన్ని పెంచడమే లక్ష్యం.

రహదారులు, పోర్టులు, ఇళ్ల నిర్మాణం

రాష్ట్రంలో రవాణా సదుపాయాలను మెరుగుపరిచేందుకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు, కొత్త బీటీ, సీసీ రహదారుల నిర్మాణం, జాతీయ రహదారుల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడ పోర్టుల అభివృద్ధి, విమానాశ్రయాలు, రైల్వే లైన్ల విస్తరణ ద్వారా వాణిజ్యం, పారిశ్రామిక రంగాలకు కొత్త అవకాశాలు కల్పించాలన్నది లక్ష్యం.

పేదలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు గృహ నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, 5.5 లక్షల గృహ ప్రవేశాలు నిర్వహించగా, మరో ఐదు లక్షల ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టింది. రహదారులు, పోర్టులు, రైల్వేలు, గృహ నిర్మాణం వంటి పనులు పూర్తయితే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమకు సమగ్ర అభివృద్ధి

ఉత్తరాంధ్రలో భోగాపురం విమానాశ్రయం, మూలపేట పోర్టు, ఐటీ కారిడార్, డేటా సెంటర్లు, పారిశ్రామిక పెట్టుబడుల ద్వారా ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. విశాఖ రైల్వే జోన్, ఉక్కు పరిశ్రమ పరిరక్షణ, తీరప్రాంత వాణిజ్యానికి సంబంధించిన ప్రాజెక్టులు కూడా కీలకమైనవి.

కోస్తా ప్రాంతంలో పోర్టులు, మత్స్య పరిశ్రమ, ఆహార ప్రాసెసింగ్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడం ద్వారా రైతులు, మత్స్యకారులు, వ్యాపారులకు ప్రయోజనం కలిపిస్తూవుంది.

రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానవన పంటలు, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, పెట్టుబడుల ద్వారా కరువు ప్రభావాన్ని తగ్గించి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నది రాయలసీమ రైజింగ్ లక్ష్యం. రూ.లక్ష కోట్లతో ఉద్యానవన హబ్ అభివృద్ధి, పరిశ్రమల ద్వారా పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాల విస్తరణ వంటి ప్రణాళికలు ఈ ప్రాంత భవిష్యత్తుకు కీలకం.

ప్రతి ప్రాంతానికి ఉన్న వనరులను వినియోగించుకుని, అభివృద్ధి ఫలాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడమే సమగ్ర ప్రగతి.

వైసీపీ పాలనకు, కూటమి పాలనకు మధ్య తేడా

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మద్య నిషేధం, అమ్మఒడి, విద్యుత్ ఛార్జీలు, రాజధాని, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందింది.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాల అమలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉద్యోగ నియామకాలు, అమరావతి నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది.

చెప్పాం... చేస్తున్నాం... కూటమి లక్ష్యం

అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్!

చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సుపరిపాలనను సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోంది. నారా లోకేశ్ గారి చొరవతో పెట్టుబడులు, ఐటీ రంగం, ఉద్యోగ అవకాశాల కల్పనకు ప్రాధాన్యత పెరుగుతోంది.

పేదలకు సంక్షేమం, రైతులకు సాగునీరు, మహిళలకు ఆర్థిక భరోసా, యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ, రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తూ, ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

చెప్పాం... చేస్తున్నాం... అభివృద్ధి కోసం, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం!

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026

పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ కు భారీ కుట్ర

- బయటి ప్రాంతాల నుంచి భారీగా రౌడీలు, గూండాలు దిగారు
- ఎస్ఈసీ తక్షణం అడ్డుకుని, ఎన్నికలు సజావుగా నిర్వహించాలి
- ఎస్ఈసీ తక్షణం బయటి వ్యక్తుల్ని వెనక్కి పంపాలి
- పక్కాగా సీసీటీవీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయాలి

వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి డిమాండ్

తాడేపల్లి: నవంబర్ 1న పులివెందులలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అల్లర్లు సృష్టించి, ఓట్లను రిగ్గింగ్ చేసుకుని, గెలిచామని చూపించుకునేందుకు వెన్నుపోటు పార్టీ, ప్రభుత్వం కలిసి కుట్ర చేస్తున్నాయని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగా ఇప్పటికే భారీ ఎత్తున బయటి ప్రాంతాల నుంచి గూండాలు, రౌడీలు టీడీపీ నేతల ఇళ్లలో, హోటళ్లలో పాగా వేసినట్లు వెల్లడించారు. ఎస్ఈసీ ఇప్పటికైనా అప్రమత్తమై పులివెందుల నుంచి బయటి వ్యక్తుల్ని వెనక్కి పంపడంతో పాటు పోలింగ్ కేంద్రాల లోపల, బయట పక్కాగా సీసీటీవీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసి అక్రమాల్ని అడ్డుకోవాలని పుత్తా శివశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

రేపు ఒకటో తేదీన మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న తరుణంలో పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి ఎల్లో మీడియా అంతా ప్రభుత్వంతో కలిసి భారీ కుట్రకు ప్రణాళిక రచించారు. ఇందులో భాగంగా పులివెందుల చుట్టుపక్కల ఉన్న జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, రాయచోటి, అనంతపురం, తాడిపత్రి నుంచి వందల మంది గూండాలు పట్టణంలోకి వచ్చి వెన్నుపోటు పార్టీ నాయకుల ఇళ్లలో, హోటళ్లలో పాగా వేశారు.

రేపు కూడా మరింత మందిని తీసుకొచ్చి ఒకటో తేదీ పోలింగ్ రోజున తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల చుట్టు పక్కల మోహరించి అల్లర్లకు పాల్పడేందుకు పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నారు.

అందులో భాగంగా అతి తక్కువ మంది పోలీసుల్ని పులివెందులలో భద్రత కోసం మోహరిస్తున్నారు. పోలీసులు తక్కువ మంది ఉంటే, ఎక్కువ మంది వచ్చారు కాబట్టి మేం కంట్రోల్ చేయలేకపోయామని చెప్పుకునేందుకే ఇలా చేస్తున్నారు.

గొర్తి శ్రీనివాసరావు మృతిపై సమగ్ర విచారణ చేయాలి

- బుచ్చి రాంప్రసాద్, ఎండీ చంద్రశేఖర్ ఆజాద్, సీఈవో నాగసాయి, బాలా త్రిపురసుందరి పాత్రపై సమగ్ర విచారణ జరపా లి
- అనుమానాలు నివృత్తి చేయాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వానిదే
- సూసైడ్ లేఖలో పేర్కొన్న వారి పాత్రపై నిష్పక్షపాత దర్యాప్తు జరగాలి
- నిధుల అవకతవకలు, ఉద్యోగులపై ఒత్తిళ్లపైనా దృష్టిసారించాలి
- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ ప్యానలిస్ట్ జ్వాలాపురం శ్రీకాంత్



తాడేపల్లి, అనంతపురం: కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని ప్రణాళికాబద్ధంగా వేధిస్తూ, వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందని వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, పార్టీ ప్యానలిస్ట్ జ్వాలాపురం శ్రీకాంత్ విమర్శించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, అనంతపురం పార్టీ కార్యాలయంలో జ్వాలాపురం శ్రీకాంత్‌లు వేర్వేరుగా మీడియాతో మాట్లాడారు.

విజయవాడ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ గొర్తి శ్రీనివాసరావు ఆత్మహత్య ఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయని, ఆయన మరణానికి ముందు వాట్సాప్ గ్రూపులో చేసిన సందేశం, సూసైడ్ నోట్‌లోని అంశాలపై ప్రభుత్వం తక్షణమే నిష్పక్షపాత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలు, ఉద్యోగులపై ఒత్తిళ్లపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

గొర్తి శ్రీనివాసరావు బంగారు ఆభరణాలను బలవంతంగా తీసుకున్నారనే ఆరోపణలపైనా విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలని, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఎండీ చంద్రశేఖర్ ఆజాద్, సీఈవో నాగసాయి, బాలా త్రిపురసుందరి పాత్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో అర్హులైన బ్రాహ్మణ కుటుంబాలకు సుమారు రూ.800 కోట్ల సంక్షేమ ప్రయోజనాలు నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడంతో పాటు దాదాపు 50 వేల మందికి పెన్షన్లు అందించినట్లు వారు చెప్పారు. ప్రస్తుతం గరుడ పథకం ద్వారా అందించే అంత్యక్రియల సాయం నిలిచిపోవడం, బ్రాహ్మణ కార్పొరేషన్, సహకార సొసైటీల కార్యకలాపాలు కుంటుపడటంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గొర్తి శ్రీనివాసరావు కుటుంబానికి న్యాయం చేసి, బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పునరుద్ధరించి, అర్హులైన బ్రాహ్మణులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వైఎస్సార్సీపీ నేతలు కోరారు.

ప్రణాళిక ప్రకారం బ్రాహ్మణ సామాజికవర్గంపై వేధింపులు: మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఒక ప్రణాళిక ప్రకారం బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని వేధింపులకు గురిచేస్తోందనే అనుమానాలు కలుగుతున్నాయి. విజయవాడ బ్రాహ్మణ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ గొర్తి శ్రీనివాస్ ఆత్మహత్య ఘటన దీనికి నిదర్శనం. ఆయన తన మరణానికి ముందు వాట్సాప్ గ్రూపులో పెట్టిన సందేశంలో ఆడిట్ వివరాలు సమర్పించేందుకు రెండు రోజుల గడువు కోరినా అవకాశం ఇవ్వలేదని పేర్కొన్న నేపథ్యంలో, ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే నిష్పక్షపాత విచారణ జరిపించాలి.

ఉద్యోగుల ఆడిటింగ్, ఆర్థిక లావాదేవీలు పరిశీలించాల్సిన అధికారులు ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలపై వాస్తవాలను బయటపెట్టి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఆర్థిక లావాదేవీలపై సమగ్ర ఆడిట్ నిర్వహించాలి. బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగులపై తీసుకున్న చర్యలు, బ్రాహ్మణ జర్నలిస్టుపై నమోదైన కేసుల విషయంలోనూ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి.

గొర్తి శ్రీనివాసరావు మృతిపై అనుమానాలు: పార్టీ ప్యానలిస్ట్ జ్వాలాపురం శ్రీకాంత్

బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజర్ గొర్తి శ్రీనివాసరావు మృతి అత్యంత బాధాకరమైన విషయం. ఆయన మృతిపై అనేక అనుమానాలు ఉన్నాయి, ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి. బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, ఎండీ చంద్రశేఖర్ ఆజాద్, సీఈవో నాగసాయి, బాలా త్రిపురసుందరి పాత్రపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం.

కార్పొరేషన్ డైరెక్టర్లను పక్కనపెట్టి కొందరే ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కార్పొరేషన్‌లో మూడు, నాలుగు కోట్ల రూపాయల అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో సంబంధిత బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలి. శ్రీనివాసరావు బంగారు ఆభరణాలను బలవంతంగా తీసుకున్నారనే ఆరోపణలపైనా విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టాలి. ఆయన మృతిపై ఎఫ్ఐఆర్ నమోదు, దర్యాప్తు విషయంలో జాప్యం చేయకుండా బాధ్యులుగా తేలిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

ఒక వయసు.. ఒక యశస్సు

- 76 ఏళ్ల నిత్య శ్రామికుడు చంద్రబాబు

76 ఏళ్ల వయసులో మనం అయితే...ఇలా ఒక్క రోజు గడపగలమా?

మనకు 76 ఏళ్లు వస్తే ఏం చేస్తాం? మనవళ్లతో ఆడుకుంటాం, విశ్రాంతి కోరుకుంటాం. కానీ ఈ రోజు ఒక వ్యక్తి ఉదయం పొద్దున్నే టెలికాన్ఫరెన్స్‌తో రోజు మొదలుపెట్టారు. "క్షేత్రస్థాయిలో సాధారణ పరిస్థితి వచ్చేవరకు విశ్రమించొద్దు" అని అధికారులకు చెప్పిన ఆ గొంతుకు అలసట లేదు. కాసేపటికి హైబ్రిడ్ మోడ్‌లో సుదీర్ఘ కేబినెట్ భేటీ జరిగింది. తరువాత ఏరియల్ సర్వే, ఆ తరువాత బురద పొలాల గట్ల దగ్గరకి నడక. రాత్రి ఎనిమిది గంటలకు మళ్లీ సమీక్ష. ఇంత పని



ఒక్క రోజులో చేసిన వ్యక్తి వయసు 76.

ఆయన వేట్లపాలెం పొలాల గట్టు మీద నిలబడ్డారు. పదిహేను రోజుల్లో కోతకు వచ్చే పంట మూడడుగుల నీటిలో మునిగిపోయింది. ఆ రైతు కళ్లలో నీళ్లు చూసి, పంటల బీమా చేయించారా అని అధికారులను ఆరా తీశారు. పరిహారం త్వరగా, సాధ్యమైనంత ఎక్కువగా అందేలా చూస్తానని భరోసా ఇచ్చారు.

కొబ్బరి రైతు చెట్టును చూపించి, "ముచ్చు మొత్తం రాలిపోయింది సార్" అన్నాడు. పిల్లల్లా పెంచుకున్న చెట్లు అవి. ఒక్క గాలికి పదేళ్ల కష్టం నేలకొరిగింది. ఆ రైతు ఆందోళనను ఆయన పికగా ఆలకించారు, చెట్టుకు పరిహారం ప్రకటించారు.

గచ్చకాయలపొర పునరావాస శిబిరంలో కూలిన పాకల గురించి ఆడవాళ్లు చెప్పారు. పేద ఇంటికి పాక అంటే ప్రపంచం. ఆ మాట విని, పాకల పునరుద్ధరణకు, పట్టాల పరిశీలనకు కలెక్టర్‌ను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ లేని బోట్ల గురించి మత్స్యకారులు చెబితే, దానికీ పరిష్కారం చూడమన్నారు.

మార్గమధ్యంలో కాన్వాయ్ ఆపి, కరెంటు స్తంభాల దగ్గర పని చేస్తున్న కార్మికులను అభినందించారు. వాళ్లు కూడా మనుషులే, వాళ్ల శ్రమకు ఒక్క మాట చాలు. ముమ్మిడివరం రైతులు 1996 హరికేన్ రోజుల్లో ఆయన హెలికాప్టర్ రోడ్డు మీద దిగిన సంగతి గుర్తు చేశారు. ఆ కష్టకాలంలో ఆయన తమ వెంట ఉన్నారని ముప్పై ఏళ్లయినా మర్చిపోలేదు.

ఆయన ఒక్క మాట కూడా దాచుకోలేదు: ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఎన్ని చేసినా పోయిన ప్రాణం తిరిగి రాదని ఆయనకూ తెలుసు. ఆ బాధ ఆయన మాటల్లో కనిపించింది.

ప్రతిపక్షం ఈ చర్యలను ప్రచారంగా కొట్టిపారేస్తోంది. నవ్వుతూ ఎగతాళిగా వీడియో కాన్ఫరెన్స్ చేస్తోంది.

కానీ రాత్రి ఎనిమిదింటికి ఆయన అన్న మాట: "చివరి వ్యక్తికి సాయం అందేవరకు ఇదే స్ఫూర్తితో పనిచేయాలి."

తుఫాను తీరం దాటినా, తెల్లవార్లూ ఎవరో ఒకరు మెలకువగా ఉండాలి. ఆ రాత్రి తలుపు తట్టినప్పుడు, మరుసటి రోజు కూడా "ఆయన ఉన్నారు" అనే నమ్మకం ప్రజలకు బలం.

వయసు కేవలం ఒక సంఖ్య అని ఈ రోజు మళ్లీ రుజువైంది. కొందరు పనిని బాధ్యతగా, ప్రజల మీద ప్రేమతో చేస్తారు. 76 ఏళ్ల వయసులో ఈ శ్రమ చూసినప్పుడు, మన ఇంట్లో మనం మన వాళ్ల కోసం ఎంత చేస్తున్నామో ఒక్క క్షణం ఆలోచిద్దాం.

కోట్లాది మంది కుటుంబం కోసం ఆయన చేస్తున్న శ్రమ గురించి ఆలోచిద్దాం.

బ్రాహ్మణ కార్పొరేషన్ సీఈఓ రిలీవ్

- బ్రాహ్మణ సంఘాల డిమాండ్‌కు స్పందించిన సర్కార్
- విజయవాడ ఘటనలో స్పందించిన సీఎం చంద్రబాబు
- ఈ ఘటనలో కూడా సీఎం స్పందించాలి
- కృతజ్ఞతలు తెలిపిన బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు , సీనియర్ టీడీపీ నేత సిరిపురపు శ్రీధర్ శర్మ

అమరావతి: బ్రాహ్మణ కార్పొరేషన్/ బ్రాహ్మణ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సీఈవో నాగ సాయిని రిలీవ్ చేస్తూ ఇచ్చిన ఆర్డర్ కాపీ మాత్ర సంస్థకు పంపుతు ఇచ్చిన జీవోపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

ఈ సీఈవో నాగసాయి మీద మీద ఇన్ని కోట్ల రూ/ల ఆర్థిక ఆరోపణలు వచ్చినప్పుడు... ఇతని వల్ల ఒక బ్రాహ్మణ ఉద్యోగి నిండు ప్రాణం పోయినప్పుడు, అతని డెత్ స్టేట్మెంట్ ప్రకారం అతన్ని ప్రభుత్వం సస్పెండ్ చేసి, డెత్ స్టేట్మెంట్లో మిగిలిన పేర్లు అందరిమీద పోలీస్ కేసు ద్వారా ఎఫ్ఐఆర్ కట్టించి విచారణ చేస్తే ప్రజల హర్షిస్తారు..

ఇప్పుడు మరణించిన వ్యక్తి విజయవాడ లాకప్ డెత్ రౌడీషీటర్ కన్నా తప్పుడు వ్యక్తి అయితే ఏమీ కాదు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవాడ సంఘటనలో చాలా చొరవ చూపించారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేశారు. అండగా నిలిచారు. రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఆ కేసులో పోలీస్ శాఖలోని అధికారులనే రిమాండ్ లోకి పంపించారు.

అలానే బ్రాహ్మణ ఉద్యోగి హత్య/ ఆత్మహత్య సంఘటనలో కూడా బాధిత బ్రాహ్మణ కుటుంబానికి న్యాయం జరిగేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి , హోమ్ మంత్రి స్పందిస్తే బాగుంటుంది.

కూటమి ప్రభుత్వంలో పెద్దలు సహృదయం చేసుకొని ప్రభుత్వం దృష్టికి వెళ్లేలా ప్రయత్నం చేయాలి.

అర్నబ్ తుపాన్ వల్ల రైతులకు తీవ్ర నష్టం

- అయినా ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం
- ఆర్టీజీఎస్‌లో సమీక్షల పేరుతో డ్రామా
- సీసీ కెమెరాల ద్వారా పంట నష్టం అంచనా ఎలా సాధ్యం?
- తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడండి
- పంట నష్టంపై పూటకో లెక్క చెబుతున్న ప్రభుత్వం
- సున్నా వడ్డీ పంట రుణాలు లేవు. గిట్టుబాటు ధరలూ లేవు
- మొంథా తుపాన్ నష్టానికి ఇప్పటికీ ఇన్‌పుట్ సబ్సిడీ లేదు
- దాదాపు రూ.600 కోట్లు బకాయి పడిన ప్రభుత్వం
- వీడియో కాన్ఫరెన్స్‌లో పార్టీ నేతలకు మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ నిర్దేశం

తాడేపల్లి: అర్నబ్ తుపాన్ వల్ల రైతులకు తీవ్ర నష్టం జరిగినా, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం చూపుతోందని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు.

ఆర్టీజీఎస్‌లో సమీక్షల పేరుతో డ్రామా చేస్తున్న సీఎం చంద్రబాబు, అబద్ధాలు ప్రచారం చేస్తూ కేవలం ఆర్భాటానికే పరిమితం అవుతున్నారని, ఆర్టీజీఎస్‌లోని సీసీ కెమెరాల ఫుటేజ్‌తో పంట నష్టం అంచనా ఎలా సాధ్యం? అని నిలదీశారు.

పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ప్రజలు, రైతులకు తోడుగా, అండగా నిలబడాలని, వారితో ఉన్నామన్న భరోసా కల్పించాలని, తడిసిన, రంగు మారిన ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూడాలని వైయస్ జగన్ పిలుపునిచ్చారు.

అర్నబ్ తుపాన్ ప్రభావం, నష్టాలపై వైయస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన వైయస్ జగన్, ఆ తుపాన్ ప్రభావిత జిల్లాల పార్టీ అధ్యక్షులతో విషయాలు ఆరా తీశారు. పూర్తి వివరాలు తెలుసుకున్న ఆయన, పలు అంశాలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు.

అర్నబ్ తుపాన్ ఇంకా పూర్తిగా తగ్గలేదు. ఎక్కడా నష్టం అంచనా జరగలేదు. ఎక్కడా పూర్తిగా సహాయ కార్యక్రమాలు లేవు. విద్యుత్ సరఫరా కూడా పునరుద్ధరణ లేదు. వాలంటీర్లు లేకపోవడం వల్ల గ్రామాల్లో పరిస్థితి దారుణంగా మారింది. ఆర్బీకేలు లేవు. ఉచిత పంటల బీమా లేదు. దీంతో వ్యవస్థలన్నీ దిగజారిపోయాయి. ఇంత జరుగుతున్నా చంద్రబాబు ఏమంటున్నారు

సీసీ కెమెరాల ద్వారా పంట నష్టం అంచనా చేస్తున్నారంట. ఇక్కడ ఆరీటీజీఎస్‌లో కూర్చుని మానిటర్ చేస్తే సరిపోతుందా? మరోవైపు పంట నష్టాలపై ఇష్టానుసారం లెక్కలు చెబుతున్నారు. ఒకసారి వరి పంట 1.70 లక్షల ఎకరాల్లోనూ, ఉద్యాన పంటలు 24 వేల ఎకరాల్లోనూ నష్టపోయాయని చెబుతారు. మళ్లీ సాయంత్రానికి ఆ లెక్కలన్నీ మారిపోతున్నాయి. ఎక్కడా సీరియస్‌నెస్ లేదు.

ప్రాథమిక సమాచారం ప్రకారం దాదాపు 12 లక్షల ఎకరాల్లో తీవ్ర

నష్టం జరిగింది. కోనసీమ, ఉభయ గోదావరి, అనకాపల్లి జిల్లాల్లో వరి పంట నష్టం చాలా ఎక్కువగా ఉంది. వరి పంట ఇప్పుడు పొట్టకొచ్చింది. తుపాన్ వల్ల పంటలు మునిగిపోగా, రైతులకు చాలా నష్టం కలుగుతోంది. ఉచిత పంటల బీమా లేక నష్టం మరింత ఎక్కువైంది. ఇంకా కొబ్బరి, అరటి.. ఆక్వాకు చాలా నష్టం కలిగింది. ఏరియేటర్లు నడవక ఆక్వా పంట దెబ్బ తింది. ఇవన్నీ కళ్లెదుటే కనిపిస్తున్నా, నష్టం పెద్దగా జరగలేదని ప్రచారం చేస్తున్నారు. అస్సలు పట్టించుకోవడం లేదు. వరి పంటలో ఎకరాకు రూ.40 వేలు, అరటిపై ఎకరాకు రూ.2 లక్షలు, ఆక్వా ఎకరాకు దాదాపు రూ.45 లక్షల వరకు నష్టపోతున్నా, ప్రభుత్వం చాలా తక్కువగా చూపే ప్రయత్నం చేస్తోంది

మల్లన్న సాగర్ కట్టపై కుట్రలకు పాల్పడితే చూస్తూ ఊరుకోము

- బేషరతుగా కట్టవద్ద బ్లాస్టింగ్ పనులు నిలిపివేయాలి
- అక్రమంగా బ్లాస్టింగ్ చేపడుతున్న ఏజెన్సీ నిర్వాహకులపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలి
- అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పనులు చేపడుతున్న వారిని అరెస్టు చేయాలి..
- తక్షణమే ప్రభుత్వం స్పందించకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతాం...
- 16.23 లక్షల ఎకరాల సాగు విస్తీర్ణంకు ప్రయోజనం అందించే మల్లన్న సాగర్ కు హాని తలపెడితే సహించేది లేదు
- మల్లన్న సాగర్ రిజర్వాయర్ కట్ట వద్ద బ్లాస్టింగ్ పనులు నిలిపివేయాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి లేఖ రాసిన బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు

హైదరాబాద్: మల్లన్న సాగర్ రిజర్వాయర్ కట్ట పక్కన 200 మీటర్ల పరిధిలోనే రాత్రుల్లో భారీ బ్లాస్టింగులు చేపట్టడం తో రిజర్వాయర్ కు ప్రమాదం జరిగే అవకాశం ఉంది..16 లక్షల ఎకరాలకు సాగునీరందించే మల్లన్న సాగర్ రిజర్వాయర్ కు ఏదైనా జరిగితే ఎవరిది బాధ్యత..? నిపుణుల అభిప్రాయం తీసుకున్నారా? కుట్ర కోణానికి పాల్పడుతున్నారా? సమాధానం చెప్పండని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కి లేఖ వ్రాసారు...

ఈ సందర్భంగా కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లా తొగుట, కొండపాక మండలాల సరిహద్దులో నిర్మించిన శ్రీ కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ వద్ద అక్రమంగా పనులు చేపట్టారని, దొంగ రాత్రుల్లో మల్లన్న సాగర్ కట్టకు ఆనుకొని భారీ బ్లాస్టింగులు జరుగుతున్నాయని లేఖ లో పేర్కొన్నారు .

ఇదే విషయాన్ని స్థానికులు తన దృష్టికి తెచ్చారని చెప్పారు.. మూసి నది పునరుజ్జీవం కొరకు మల్లన్న సాగర్ కట్టపక్కనే మరో పంపు హౌస్ నిర్మించి అక్కడి నుంచి మూసికి కాళేశ్వరం జలాలను తరలించే ప్రయత్నం జరుగుతున్నట్లుగా మాకు తెలిసిందన్నారు

తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసమే తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్మించారని . ఈ నీటిని ప్రజల ప్రయోజనాల కోసం వినియోగించడంలో ఎలాంటి అభ్యంతరాలు లేవన్నారు .అని నిపుణుల సూచనలు పరిగణలోకి తీసుకోకుండా మల్లన్నసాగర్ కట్టకు హాని కలిగేలా బ్లాస్టింగులు చేపట్టడాన్ని మేము ఖండిస్తున్నామని, వెంటనే అక్కడ బ్లాస్టింగులు ఆపాలని డిమాండ్ చేశారు..

50 టీఎంసీల సామర్థ్యం కలిగిన మల్లన్న సాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 12.5 టిఎంసిలు ఉన్నాయని 60 మీటర్ల ఎత్తు 22.6 కిలోమీటర్ల పొడవుతో అత్యంత పటిష్టంగా ఆనకట్టను నిర్మించడం జరిగిందని . నిబంధనల ప్రకారం కట్ట నుంచి 600 మీటర్ల వరకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని కానీ 200 మీటర్ల లోపే బ్లాస్టింగులు చేయడం ఎంతవరకు సమంజసం. ఆనకట్టకు ఏదైనా జరిగితే 60 గ్రామాల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని లేఖ ద్వారా కోరారు..

మల్లన్న సాగర్ రిజర్వాయర్ ద్వారా ప్రత్యక్షంగా 1.65 లక్షల ఎకరాల ఆయకట్టు.. పరోక్షంగా 16.43 లక్షల ఎకరాల సాగునీటికి



దోహదం చేస్తుంది. కొండపోచమ్మ సాగర్ , గంధ మల్ల, బస్వాపూర్ , హల్ది వాగు , నిజాంసాగర్, సింగూరు, ఘనపూర్ ప్రాజెక్టు, తపాస్పల్లి రిజర్వాయర్లకు ఇక్కడి నుంచే నీటిని తరలించేలా కార్యచరణ జరిగింది. ఆ దిశగా మా ప్రభుత్వంలో పనులు చేపట్టాము. మీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎక్కడి పనులు అక్కడే నిలిపివేశారని చెప్పారు..

2022 ఫిబ్రవరి 23వ తేదీన గౌరవ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు ఈ మల్లన్న సాగర్ రిజర్వాయర్ ను ప్రారంభించారు. సాగునీటితోపాటు హైదరాబాదు మహా నగరానికి ఇక్కడి నుంచి స్వచ్ఛమైన గోదావరి జలాలు సరఫరా అవుతున్నాయని . మీ నిర్లక్ష్యం ద్వారా తలెత్తిన కరువుకాలంలోనూ మల్లన్న సాగర్ రిజర్వాయర్ మంచినీటికి పెద్ద దిక్కుగా మారింది. ఇప్పుడు మీ చర్యల వల్ల రిజర్వాయర్ కు హాని జరిగితే నీటిపారుదల శాఖ మంత్రిగా మీరు బాధ్యత వహిస్తారా.. స్పష్టం చేయండన్నారు..నిపుణులు రాతపూర్వకంగా ఆమోదం తెలిపితేనే మూసి పునరుజీవ పంప్ హౌస్ బ్లాస్టింగ్లు చేపట్టండి. లేదంటే ఈ పనులను అడ్డుకుంటామని లేఖ ద్వారా హెచ్చరించారు..

మరొక ముఖ్య విషయం.. మల్లన్న సాగర్ రిజర్వాయర్ నిర్వాసితుల కోసం అన్ని వసతులతో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించాము. మా బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయాంలోనే 90 శాతానికి పైగా సౌకర్యాలు, ఇతర అవసరాలు కల్పించడం జరిగింది. మిగతా వసతులు కల్పించాలని నిర్వాసితులు మూడేళ్లుగా ఎదురుచూస్తున్నారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉంది.

కొంతమందికి పరిహారంతో పాటు పూర్తి వసతులు కల్పించాలని కోర్టు సైతం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మీరు పట్టించుకోవడం లేదు. ఆనాడు మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారాన్ని వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి నేడు మీ ముఖ్యమంత్రిగా ఉన్నారు. మా ప్రభుత్వంలో ఇచ్చిన పరిహారం కంటే మరింత మెరుగైన పరిహారం మీరు రేవంత్ రెడ్డి ద్వారా మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఇప్పించాలని లేఖ ద్వారా కోరారు.

ఉప్పెన లాంటి అలల మధ్య... ప్రాణాలతో బయటపడ్డ ముగ్గురు!

సముద్రం ఆగ్రహించిన వేళ... రెస్క్యూ బృందాలు దేవదూతలయ్యారు

కాకినాడ జిల్లా, తాళ్లరేవు మండలం, చొల్లంగిపేట. మంగళవారం తెల్లవారుజామున ముగ్గురు మత్స్యకారులు ఎప్పటిలాగే వేటకు బయలుదేరారు. కానీ ఆ తుఫాను వచ్చే ముందు సముద్రం ప్రశాంతంగా లేదు.

నడి సంద్రంలో ఎగసిపడ్డ రాకాసి అలలు వారి బోటును ఒక్క క్షణంలో తలకిందులు చేశాయి. చుట్టూ అంతులేని నీరు, ఆదుకునే నాథుడు లేదు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వారు తీరం వైపు ఈదడం మొదలుపెట్టారు. ఉప్పునీటి అలలతో పోరాడుతూ, అలసటతో కుప్పకూలే స్థితిలో చివరికి హోప్ ఐలాండ్‌లోని దట్టమైన పొదల్లో చిక్కుకుపోయారు. అక్కడే చీకటి, భయం, నిశ్శబ్దం మధ్య గంటలు గడిచాయి.

అంతలో సమాచారం అందింది. ఇక ప్రభుత్వం ఆలస్యం చేయలేదు! మత్స్యశాఖ, ఆర్టీజీఎస్, విపత్తుల నిర్వహణ సంస్థ ఒక్కటయ్యాయి. 10 బోట్లతో సముద్రాన్ని జల్లెడ పట్టే సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ మొదలైంది. ప్రతి అల వెనుకా, ప్రతి పొద వెనుకా గాలింపు సాగింది. ఉత్కంఠ క్షణక్షణం పెరుగుతూ పోయింది.

చివరికి ఈరోజు ఆ అద్భుతం జరిగింది. పొదల్లో ప్రాణాలు కాపాడుకుంటున్న ముగ్గురినీ రెస్క్యూ బృందాలు గుర్తించాయి. సురక్షితంగా తీరానికి చేర్చాయి. కన్నీళ్లు, కౌగిలింతలు, ఊపిరి పీల్చుకున్న

కుటుంబాలు... చొల్లంగిపేటలో ఆనందం వెల్లివిరిసింది.

అయితే, ఇది హెచ్చరిక కూడా!

తుపాను తీవ్రత దృష్ట్యా వేటకు వెళ్లవద్దని ముందుగానే హెచ్చరికలు జారీ అయ్యాయి. వాటిని పట్టించుకోకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు కారణమని అధికారులు స్పష్టం చేశారు. ఈసారి అదృష్టం కలిసొచ్చింది, ప్రతిసారీ అలా జరగదు.

సముద్రం తో చెలగాటం వద్దు... ప్రభుత్వ హెచ్చరికలు పాటించండి, ప్రాణాలు కాపాడుకోండి!

www.mahanadumedia.com

జనం గుండె చప్పుడు

మహానాడు ®

Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026||

ఐఎస్ఎమ్ 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయండి

"ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ - 2026" కర్టెన్ రైజర్‌లో మంత్రి శ్రీధర్ బాబు

ఢిల్లీ: సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎమ్) 2.0లో తెలంగాణను భాగస్వామ్యం చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. దీనివల్ల ఫ్యాబ్ ఇండస్ట్రీ, చిప్ డిజైన్ విభాగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా ఎదిగేందుకు మరింత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు.

గురువారం ఢిల్లీలో నిర్వహించిన "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026" కర్టెన్ రైజర్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర డిఫెన్స్ ఎగుమతులు గతంతో పోలిస్తే 103 శాతం పెరిగాయన్నారు. రాష్ట్రంలో డేటా సెంటర్ల సామర్థ్యాన్ని 2030 నాటికి 5 గిగావాట్లకు చేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు.

2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి చేర్చాలనే సంకల్పంతోనే గతేడాది "తెలంగాణ రైజింగ్" విజన్ కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, టాలెంట్ పూల్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో భాగంగా అమలు చేస్తున్న విధానాలు రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి మరింత ఊతమిస్తున్నాయన్నారు.

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులకున్న అనుకూలతలను వివరించి పారిశ్రామికవేత్తలను "రైజింగ్ తెలంగాణ" విజన్ లో భాగస్వామ్యం చేసేందుకే ఢిల్లీలో "ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ – 2026" కర్టెన్ రైజర్ ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్ 2.ా లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలను మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానించారు.

పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ కు భారీ కుట్ర

- బయటి ప్రాంతాల నుంచి భారీగా రౌడీలు, గూండాలు దిగారు
- ఎస్ఈసీ తక్షణం అడ్డుకుని, ఎన్నికలు సజావుగా నిర్వహించాలి
- ఎస్ఈసీ తక్షణం బయటి వ్యక్తుల్ని వెనక్కి పంపాలి
- పక్కాగా సీసీటీవీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయాలి

:- వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి డిమాండ్

తాడేపల్లి: నవంబర్ 1న పులివెందులలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో అల్లర్లు సృష్టించి, ఓట్లను రిగ్గింగ్ చేసుకుని, గెలిచామని చూపించుకునేందుకు వెన్నుపోటు పార్టీ, ప్రభుత్వం కలిసి కుట్ర చేస్తున్నాయని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పుత్తా శివశంకర్ రెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగా ఇప్పటికే భారీ ఎత్తున బయటి ప్రాంతాల నుంచి గూండాలు, రౌడీలు టీడీపీ నేతల ఇళ్లలో, హోటళ్లలో పాగా వేసినట్లు వెల్లడించారు. ఎస్ఈసీ ఇప్పటికైనా అప్రమత్తమై పులివెందుల నుంచి బయటి వ్యక్తుల్ని వెనక్కి పంపడంతో పాటు పోలింగ్ కేంద్రాల లోపల, బయట పక్కాగా సీసీటీవీ కెమెరాలు, వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసి అక్రమాల్ని అడ్డుకోవాలని పుత్తా శివశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

రేపు ఒకటో తేదీన మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్న తరుణంలో పులివెందులలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడానికి ఎల్లో మీడియా అంతా ప్రభుత్వంతో కలిసి భారీ కుట్రకు ప్రణాళిక రచించారు. ఇందులో భాగంగా పులివెందుల చుట్టుపక్కల ఉన్న జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, రాయచోటి, అనంతపురం, తాడిపత్రి నుంచి వందల మంది గూండాలు పట్టణంలోకి వచ్చి వెన్నుపోటు పార్టీ నాయకుల ఇళ్లలో, హోటళ్లలో పాగా వేశారు.

రేపు కూడా మరింత మందిని తీసుకొచ్చి ఒకటో తేదీ పోలింగ్ రోజున తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే పోలింగ్ కేంద్రాల చుట్టు పక్కల మోహరించి అల్లర్లకు పాల్పడేందుకు పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నారు.

అందులో భాగంగా అతి తక్కువ మంది పోలీసుల్ని పులివెందులలో భద్రత కోసం మోహరిస్తున్నారు. పోలీసులు తక్కువ మంది ఉంటే, ఎక్కువ మంది వచ్చారు కాబట్టి మేం కంట్రోల్ చేయలేకపోయామని చెప్పుకునేందుకే ఇలా చేస్తున్నారు.

అర్నబ్ తుపాన్‌తో పశ్చిమ గోదావరి జిల్లా అతలాకుతలం

- లక్షలాది కొబ్బరి చెట్లు నేలకొరిగాయి
- 70 వేల హెక్టార్లలో వరి పంటకు నష్టం
- ఈ నష్టానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం
- వైయస్సార్‌సీపీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు.

నరసాపురం: ఆర్నబ్ తుపాను నష్టానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వైయస్ఆర్‌సీపీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు మండిపడ్డారు. తుపాను ప్రభావంతో జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన వెల్లడించారు.

ముఖ్యంగా వరి, అరటి, కొబ్బరి పంటలు తీవ్రంగా నష్టపోయాయని తెలిపారు. తుపాను ప్రభావం తగ్గినా విద్యుత్ సరఫరా, రహదారుల పునరుద్ధరణలో జాప్యం కొనసాగుతోందని, బాధితులకు తక్షణ సహాయం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని చెప్పారు.

పంట నష్టాన్ని వేగంగా అంచనా వేసి రైతులకు పరిహారం అందించడంతో పాటు, తుపాను బాధితులకు పూర్తిస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలని నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ప్రసాదరాజు కోరారు. ఆర్నబ్ తుపానుతో పశ్చిమ గోదావరి జిల్లాలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలు, ఆక్వా సాగు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

సుమారు 70 వేల హెక్టార్లలో వరి పంట నష్టపోగా, అరటి, కొబ్బరి పంటలు సుమారు 12 వేల ఎకరాల్లో దెబ్బతిన్నాయి. లక్షలాది కొబ్బరి చెట్లు నేలకొరిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గోదావరి జిల్లాల్లో ప్రధానమైన ఆక్వా సాగు కూడా విద్యుత్ అంతరాయంతో సంక్షోభంలో పడింది. చెరువుల్లో ఆక్సిజన్ సమస్య ఏర్పడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి.

తుపాను ప్రభావం తగ్గినా పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం కొనసాగుతోంది. రహదారులపై చెట్లు పడిపోవడంతో గ్రామాల మధ్య రాకపోకలు దెబ్బతిన్నాయి. విద్యుత్ పునరుద్ధరణ కోసం అదనపు సిబ్బందిని నియమించి పనులను వేగవంతం చేయాలి. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులకు బియ్యం, పప్పులు, పాలు, ఇతర నిత్యావసర సరుకులను వెంటనే పంపిణీ చేయాలి. పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లను గుర్తించి బాధితులకు తక్షణ సహాయం అందించాలి. ప్రజలను ఆదుకోవడంలో ప్రభుత్వం ఎలాంటి జాప్యం చేయకూడదు.

తుపాను సమయంలోనూ వైద్య ఆరోగ్య శాఖ నిరంతర సేవలు

- 3,100 మంది గర్భిణులను ఆసుపత్రులకు తరలింపు
- 367 ప్రసవాల నమోదు
- 64 ఆసుపత్రుల భవనాలు, ఇతర నిర్మాణాలకు నష్టం

అమరావతి: తుపాను సమయంలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది. ప్రసవ సమయం దగ్గరపడిన, అధిక ప్రమాద గర్భిణులను గుర్తించి ఆసుపత్రులకు తరలించడంతోపాటు అంబులెన్సులు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు, సంచార వైద్య వాహనాలను అందుబాటులో ఉంచింది. తుపాను కారణంగా 64 ఆసుపత్రులకు నష్టం జరిగినశీది.

గర్భిణులకు ముందస్తు వైద్య సాయం

ప్రసవానికి రెండు వారాల్లోపు గడువు ఉన్న, అధిక ప్రమాద గర్భిణులు కలిపి 4,228 మందిని గుర్తించి, 3,100 మందిని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 690 మందిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, 83 మందిని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, 430 మందిని సామాజిక ఆరోగ్య కేంద్రాలకు, 442 మందిని ప్రాంతీయ ఆసుపత్రులకు, 132 మందిని జిల్లా ఆసుపత్రులకు, 456 మందిని ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రులకు, 762 మందిని ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. వీరిలో 367 మందికి ప్రసవాలు జరిగాయి

అత్యవసర వైద్య సేవలు

తుపాను సమయంలో 485 అంబులెన్సులను అందుబాటులో ఉంచారు. వీటి ద్వారా 43 మందిని ఆసుపత్రులకు తరలించారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవల కింద 196 వాహనాలను అందుబాటులో ఉంచగా, వీటి ద్వారా 15 మందిని ఆసుపత్రులకు తరలించారు. అలాగే 549 సంచార

వైద్య వాహనాలను సిద్ధంగా ఉంచి, 50 వైద్య శిబిరాలు నిర్వహించారు.

ఆసుపత్రులకు జరిగిన నష్టం

తుపాను కారణంగా పలు ఆసుపత్రుల్లో భవనాలు, పైకప్పులు, విద్యుత్తు పరికరాలు, జనరేటర్లు, నీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. కైకలూరు, బారువ, టెక్కలి, అగనంపూడి, పెందుర్తి, నక్కపల్లి, నర్సీపట్నం, రేపల్లె, అమలాపురం, రంపచోడవరం, ముమ్మిడివరం, అల్లవరం, కొత్తపేట, నెల్లిమర్ల ఆసుపత్రుల్లో నష్టం నమోదైంది.

పెనుమంట్ర, దేవపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ప్రహరీ గోడలు దెబ్బతిన్నాయి. ఏలూరు, గుంటూరు, విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రుల్లో విద్యుత్తు తీగలు, జనరేటర్లు, ఇతర పరికరాలు, మౌలిక సదుపాయాలకు నష్టం జరిగింది. విశాఖపట్నంలోని ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో ఆపరేషన్ గదుల పైకప్పుల నుంచి నీరు కారడం, పాత భవనంలోని పలు ప్రాంతాల్లో నీరు లీకవడం, కిటికీలు, తలుపులు దెబ్బతినడం వంటి సమస్యలు తలెత్తాయి.

బస్సు ఆపలేదని డ్రైవర్‌పై దారుణంగా దాడి చేసిన వైసీపీ కార్యకర్తలు

శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లు మండలం కొక్కంటిక్రాస్ బస్టాడ్ కూడలిలో. బెంగళూరు నుంచి వస్తున్న కదిరి డిపో బస్సు ను అన్నమయ్య జిల్లా పెద్ద తిప్ప సముద్రం మండలం మద్దయ్యగారి పల్లి వద్ద ఆపాలని నాయన చెరువు గొడ్డలి పార్టీ కార్యకర్తలు విశ్వనాథ్, మధుకుమార్, సునీల్, రాము అనే యువకులు ప్రయత్నించారు. డ్రైవర్ బస్సును ఆపకపోవడంతో ద్విచక్ర వాహనాల్లో వచ్చి డ్రైవర్ డి వేమన్న నాయక్ పై కొక్కంటిక్రాస్ బస్టాడ్ కూడలిలో దాడి చేశారు. స్థానికులు గొడ్డలి పార్టీ కార్యకర్తలను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. డ్రైవర్ కు తక్షణ సాయం అందించి ఆసుపత్రికి తరలించారు. ఆ నలుగురు యువకులపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.

వృధాగా కొట్టుకుపోతున్న పార్వతీపురం మన్యం జిల్లా భవిష్యత్తు

ఈ ఫోటోలో కనిపిస్తున్నది నీరు కాదు... పార్వతీపురం మన్యం జిల్లా భవిష్యత్తు వృధాగా కొట్టుకుపోతున్న దృశ్యం!

జంజావతి ప్రాజెక్టు నుండి 14,806 క్యూసెక్కుల నీరు ఇలా కిందకు వదిలేస్తున్నారు. ఇది ఒక్క రోజు విషయం కాదు. గత 50 సంవత్సరాలుగా ఇదే కథ. మన పొలాల్లోకి, మన చెరువుల్లోకి, మన కాలువల్లోకి పారాల్సిన నీళ్ళు, ఇలా వరద వచ్చిన ప్రతిసారీ వృధాగా కిందకు వెళ్ళిపోతున్నాయి. ఇదే ఈ ప్రాంతానికి శాపంగా మారింది.

ఈ నీళ్లే సంపదగా మారి, పార్వతీపురం మన్యం జిల్లా రూపురేఖలు మారాల్సింది పోయి, కరువుకు, పేదరికానికి, వలసలకు నిలయంగా మారిపోవడానికి కారణం – ఈ నీళ్లను మన పొలాల్లోకి మళ్లించలేకపోవడమే.

ఇప్పటివరకు జరిగింది జరిగిపోయింది. కానీ ఇకపై కూడా ఇలాగే వదిలేస్తే –

– భూగర్భ జలాలు అడుగంటుతాయి

– 2816 చెరువులు పూర్తిగా ఎండిపోతాయి

– కాలువలు కనుమరుగవుతాయి

– సాగునీటికే కాదు, పార్వతీపురం పట్టణ ప్రజల తాగునీటికే అల్లాడాల్సిన దుస్థితి వస్తుంది.

ఇది ఏ ఒక్కరికీ వ్యతిరేకం కాదు. ఇది మన మనుగడ కోసం పోరాటం.

ఈ పరిస్థితిని అందరూ గుర్తించాలి. రాజకీయాలకు, కులాలకు, మతాలకు, వర్గాలకు అతీతంగా పార్వతీపురం మన్యం జిల్లా ప్రజలందరం ఒక్కటై, మన నీటి కోసం గొంతు విప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

జంఝావతిని సాధించుకుందాం – భవిష్యత్ తరాలకు కరువు లేని, తాగునీటి కొరత లేని మన్యం జిల్లాను అందిద్దాం.

- స్నేహచిత్ర

పబ్లిసిటీ తప్ప ప్రజా ప్రయోజనం శూన్యం

- బాధిత రైతులను గాలికొదిలేసి పబ్లిసిటీ
- పంట నష్టం రైతులే అప్‌లోడ్ చేయాలా? అధికారులు ఏం చేస్తున్నారు?
- కంప్యూటర్ల ముందు కూర్చుని పంట నష్టం అంచనాల పేరుతో పబ్లిసిటీ
- ముందే తుపాన్ హెచ్చరికలున్నా మంత్రులను ఎందుకు పంపలేదు?
- తుపాన్ నష్టపరిహారం ఎప్పటిలోపు చెల్లిస్తారో ప్రభుత్వం ప్రకటించాలి
- స్కేల్ ఆఫ్ అసిస్టెన్స్ ప్రకారం వరి రైతులకు కూడా పరిహారం పెంచాలి

: మాజీ మంత్రి కురసాల కన్నబాబు డిమాండ్

కాకినాడ: తుపాన్ ప్రభావంతో జనజీవనం అస్తవ్యస్తమైతే సీఎం చంద్రబాబు ప్రజలను, రైతులను గాలికొదిలేసి.. కేవలం ప్రచార ఆర్భాటాలతో కంప్యూటర్ల ముందు కూర్చుని టైంపాస్ చేస్తున్నాడని మాజీ మంత్రి కురసాల కన్నబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

కాకినాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాధితుల పరిస్థితిని తెలుసుకుని వారికి అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఫొటోలు, వీడియోలు, సమీక్షల పేరుతో ప్రచారం చేసుకుంటోందని మండిపడ్డారు. తుపాన్ హెచ్చరికలు ముందుగానే ఉన్నా కనీసం తుపాన్ ప్రభావిత ప్రాంతాలకు మంత్రులను ఎందుకు పంపించలేదని నిలదీశారు. రైతులు తమ పంట నష్టం ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేసుకోవాలని చెబుతున్నారనీ, ఎంతమంది రైతులకు ఆ యాప్‌ను ఉపయోగించే అవగాహన ఉంటుందని ప్రశ్నించారు.

రైతుల దగ్గరకు వెళ్లి నష్టాన్ని అంచనా వేయాల్సిన వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఏం చేస్తున్నారో చెప్పాలన్నారు. ప్రజలు కన్నీళ్లు పెడుతుంటే చంద్రబాబుకు రాజకీయాలు, ఎన్నికలే ముఖ్యమయ్యాయని, వైఎస్ జగన్ గారి ప్రభుత్వంలో రైతులకు కల్పించిన భరోసాను దెబ్బతీసి, ఇప్పుడు వారిని బీమా లేకుండా, ఇన్‌పుట్ సబ్సిడీ లేకుండా వదిలేయడం చంద్రబాబు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు.

విజయవాడ ముంపు సమయంలో సహాయక చర్యల పేరుతో రూ. 500 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పి, అందులో కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకే రూ. 23 కోట్లు ఖర్చు చేశామని లెక్కలు చూపిన ఘనత ఈ ప్రభుత్వానిదని ఎద్దేవా చేశారు. అలాగే ఇప్పుడు అర్నబ్ తుపాన్ విపత్తును సైతం బాధితులకు న్యాయం చేయడానికి కాకుండా పబ్లిసిటీకి వాడుకుంటున్నారని కురసాల కన్నబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

. రైతులు పంట నష్టం ఫొటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలంటున్నారు, అసలు ఎంతమంది రైతులకు ఆ యాప్‌పై అవగాహన ఉంది? క్షేత్రస్థాయికి వెళ్లి నష్టాన్ని అంచనా వేయాల్సిన వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు ఏం చేస్తున్నారు? తుపాను హెచ్చరికలు వచ్చినా బాధిత ప్రాంతాల్లో సమర్థంగా సహాయక చర్యలు చేపట్టలేకపోతున్నారు. సమీక్షలు, ఫొటోలు, వీడియోలతో సరిపెట్టకుండా

ప్రజలకు తక్షణ సహాయం అందించాలి. చంద్రబాబు, నారా లోకేష్ రాజకీయ ప్రచారాన్ని పక్కనపెట్టి బాధితుల సమస్యలపై దృష్టి పెట్టాలి.

కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా లేదు, ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం తన వాటా ప్రీమియం చెల్లించకపోవడంతో ప్రీమియం కట్టిన రైతులు కూడా నష్టపోయారు. పాత ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలతో పాటు తాజా తుపాను నష్టపరిహారాన్ని ఎప్పటిలోగా చెల్లిస్తారో ప్రకటించాలి. సుమారు 8.30 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగితే, అందులో 7.60 లక్షల ఎకరాల్లో వరి దెబ్బతిన్నట్లు చెబుతున్న ప్రభుత్వం వరి రైతులకు పరిహారం ఎందుకు పెంచడం లేదు?

తుపాను బాధితులకు నిత్యవసరాలు ఇస్తామని ప్రకటనలు చేయడం మాత్రమే సహాయక చర్యలు కాదు, బాధిత కుటుంబాల జాబితా, సహాయం అందించిన వివరాలను ప్రభుత్వం వెల్లడించాలి. పడవలు, వలలు కోల్పోయిన మత్స్యకారులకు, విద్యుత్ అంతరాయాలు, చెరువులకు గండ్ల వల్ల నష్టపోయిన చేపలు, రొయ్యల రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించాలి.

ప్రజలకు పోలీసు సేవలను చేరవేయడమే 'సురక్ష' లక్ష్యం

- సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ
- పోలీసు వ్యవస్థలోని త్యాగాలు, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: డిజిపి సి.వి. ఆనంద్
- స్థానిక భాషపై పట్టు ఉంటేనే ప్రజలతో మెరుగైన అనుసంధానం
- ప్రాంతీయ యాసలు, భాషా వైవిధ్యమే ప్రత్యేకత
- 'సురక్ష' దిన పత్రిక ప్రథమ వార్షికోత్సవంలో డిజిపి సి.వి. ఆనంద్

హైదరాబాద్: మారుతున్న సమాచార వ్యవస్థలో పోలీసుల సేవలు, త్యాగాలు, ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలంగాణ డిజిపి, 'సురక్ష' దినపత్రిక ప్రధాన సంపాదకుడు సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. పోలీసులపై తప్పుడు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పుడు వాస్తవాలను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రజా సమస్యలు, పోలీసు సేవలు, నేరాలపై అవగాహన కల్పించడంలో 'సురక్ష' కీలక పాత్ర పోషించాలని సూచించారు.

తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సురక్ష' దినపత్రిక ప్రథమ వార్షికోత్సవ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని పేట్లబురుజులో ఉన్న సిటీ పోలీస్ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి డీజీపీ సి.వి. ఆనంద్ ప్రధాన సంపాదకుడి హోదాలో హాజరయ్యారు.

సైబరాబాద్ పోలీస్ కమిషనర్, 'సురక్ష' కార్యనిర్వాహక సంపాదకుడు రమేష్ ఆయనకు స్వాగతం పలికారు. ప్రముఖ పాత్రికేయుడు పమిడికాల్వ

మధుసూదన్, మామిడి హరికృష్ణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, పోలీసు యూనిట్లకు చెందిన పీఆర్వోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. సమాచార ప్రసార విధానంలో కాలానుగుణంగా అనేక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. గతంలో ఉర్దూ, ఆంగ్లం, తెలుగు పత్రికల ద్వారా ప్రజలకు వార్తలు చేరేవని, అనంతరం టీవీల ద్వారా పరిమిత సమయంలో వార్తలు ప్రసారమయ్యేవని గుర్తుచేశారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ప్రత్యక్ష ప్రసారాలు, సామాజిక మాధ్యమాలు విస్తృతమయ్యాయని చెప్పారు.

ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ ఉండటంతో సమాచారం క్షణాల్లో ప్రజలకు చేరుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను తక్షణమే తెలుసుకునే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే, సమాచారం వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో అందులోని నిజానిజాలను నిర్ధారించడం సవాలుగా మారుతోందని చెప్పారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత కారణాలతో పోలీసులపై తప్పుడు కథనాలు ప్రచురించడం, వాస్తవాలను వక్రీకరించడం జరుగుతోందన్నారు.

పోలీసుల సేవలు ప్రజలకు చేరాలి

పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్లు, సమాజం కోసం చేసే త్యాగాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని డిజిపి స్పష్టం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలు పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు, ప్రత్యేక కథనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

పోలీసు వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు, పెట్రోలింగ్ విధానాలు, కిడ్నాప్ కేసులు, వివిధ నేరాలకు సంబంధించిన వివరాలు,

ప్రజల భద్రత కోసం చేపడుతున్న చర్యలను సురక్ష లో ప్రచురించాలని అన్నారు. కేసుల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లు, తప్పిదాల నివారణ, సిబ్బంది మంచి పనులు, వివిధ నేరాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కథనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా ప్రత్యేక కథనాలు, వ్యాసాలు రూపొందించాలని తెలిపారు.

స్థానిక భాషపై పట్టు అవసరం

ప్రజలతో మాట్లాడేటప్పుడు స్థానిక భాషపై అవగాహన, పట్టు అధికారులకు ఎంతో అవసరమని డిజిపి అన్నారు. తెలుగు భాష ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. బ్రిటిష్ పాలనలో స్థానిక భాషల అధ్యయనానికి ప్రాధాన్యం ఇచ్చిన విధానాలను ప్రస్తావించారు. స్థానిక భాష తెలిసినప్పుడే ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు, వారి ఆలోచనా విధానం, సామాజిక పరిస్థితులను అధికారులు అర్థం చేసుకోగలుగుతారని చెప్పారు.

తెలుగు భాషకు విశేష సేవలందించిన సి.పి. బ్రౌన్ కడప ప్రాంతంలో పనిచేసిన సమయంలో తెలుగు సాహిత్య గ్రంథాల సేకరణ, ప్రచురణకు కృషి చేశారని గుర్తుచేశారు. ఇక్కడి విషయాలు, విశేషాలను ఇంగ్లీష్, జర్మన్ వంటి ఇతర భాషల్లోకి అనువదించడం ద్వారా భాషా సంపదను విస్తృతంగా పరిచయం చేసే అవకాశం కలిగిందన్నారు.

తాను హైదరాబాద్‌లో జన్మించినందున ఇక్కడి ప్రాంతీయ భాషలు, యాసలు, సంస్కృతిపై తనకు ప్రత్యేక అవగాహన ఉందని డీజీపీ పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని ప్రాంతాలవారీగా భాషలో కనిపించే వైవిధ్యం, యాసలోని ప్రత్యేకత భాషకు మరింత అందాన్ని తెస్తాయని చెప్పారు. పోలీసు అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడే సమయంలో స్థానిక భాషపై పట్టు సాధిస్తే వారి సమస్యలను సులభంగా అర్థం చేసుకుని, మెరుగైన సేవలు అందించగలరని స్పష్టం చేశారు.

ప్రజలకు పోలీసు సేవలపై అవగాహన కల్పించాలి

పోలీసు శాఖలో చేపడుతున్న సంస్కరణలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలు, నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలను నిరంతరం ప్రజలకు తెలియజేయడమే 'సురక్ష' ప్రధాన లక్ష్యంగా ఉండాలని డీజీపీ సూచించారు. వార్తల ప్రచురణలో వాస్తవికత, స్పష్టత, ప్రజోపయోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య సమాచార వారధిగా 'సురక్ష' నిలవాలని ఆకాంక్షించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు ®
Mahanaadu Media

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం అక్టోబర్ 30, 2026

వ్యక్తిగత విమర్శలు - వామపక్షాల మారుతున్న నడత

(ఇంద్రాణి)

రాజకీయ విమర్శలు విధానాలపరంగా కాకుండా వ్యక్తుల పరంగా చేయటం సర్వసాధారణం అయింది. ఇందుకు కమ్యూనిస్టులు కూడా మినహాయింపు కాకపోవటం బాధాకరం. మొన్న ఒక వామపక్ష పార్టీ ప్రధాన నాయకుడి ప్రెస్ మీట్ చూసినప్పుడు వారు ఉపయోగించిన పదాలు వైయస్సార్సీపీకి తక్కువ, కూటమికి ఎక్కువగా ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల పర్వం ప్రజాస్వామ్యాన్ని కాలరాచే విధంగా జరిగాయనేది వాస్తవం. అందుకు అగ్గి రాజేసింది ఎవరో, ఆ అగ్గికి ఆజ్యం పోసింది ఎవరో అనేది చర్చనీయాంశం కాదు. ఆ విషయంపైన కూటమి ప్రభుత్వాన్ని ఎంతైనా విమర్శించవచ్చు. వామపక్ష పార్టీ కాబట్టి నామినేషన్లు వేసే సమయంలో హింసకు, ప్రజాస్వామ్యానికి విఘాతం కలగకుండా జరిపించటంలో విఫలమవటాన్ని ఎండగట్టవచ్చు.

ఎన్నికల ప్రక్రియ అనేది ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతుంది కాబట్టి, ఎన్నికల కమిషన్ వైఫల్యంగానే భావించి వారిని విమర్శించాలి. కూటమిలో ఉన్న పెద్ద పార్టీ అయిన తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మాత్రమే అరాచకం చేసింది అని భావిస్తే, టీడీపీ అధినేతగా చంద్రబాబును కూడా విమర్శించవచ్చు.

కారణం-2021లో జగన్‌మోహన్ రెడ్డి ఈ తరహా రాజకీయం మొదలుపెట్టాడు కాబట్టి దానిని కొనసాగించవలసిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదు. కానీ జరిగింది. ఎక్కడెక్కడ జరిగిందని వైయస్సార్సీపీ భావిస్తున్నదో, ఎలక్షన్ కమిషన్ ఏ ప్రాంతాలలో జరిగిందని నిర్ధారించిందో అందరికీ తెలిసిన విషయమే. బహుశా దానికి సంబంధించిన సమాచారం వారి దగ్గర ఉండే ఉంటుంది.

సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన చర్యలు, వాటి ఆధారంగా తీసుకున్న నిర్ణయాలను కూడా తప్పు పట్టవచ్చు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న పార్టీ కాబట్టి మన వ్యవస్థలో ఎన్నికల కమిషన్‌ను ప్రభుత్వాలు ప్రభావితం చేస్తాయి అనే భావనతో ముఖ్యమంత్రిని మరింతగా విమర్శించవచ్చు. కానీ, వారు ముఖ్యమంత్రిని కాకుండా టీడీపీ అధినేతనే టార్గెట్ చేయాలనుకున్నాకూడా, టీడీపీ కార్యకర్తలు చేసిన అరాచకాన్ని నియంత్రించలేదని విమర్శ చేయవచ్చు.

కాని వారు వామపక్ష పార్టీల సహజ గౌరవనీయమైన విధానాన్ని విడనాడటమే కాక, ఉపయోగించిన భాష కూడా బాగోలేదు అని నేను సవినయంగా ఎత్తి చూపవలసి వచ్చింది. ఆయన చంద్రబాబును ఉద్దేశించి "చంద్రబాబుకు ఇదే ఆఖరి ఎన్నిక కావచ్చు, ఆయనకు కూడా వయసు అయిపోయింది" అనటం వామపక్ష పార్టీల అభిమానులను తలదించుకునేలా చేసింది.

వామపక్ష పార్టీలలో పొలిట్‌బ్యూరో సభ్యుడు అయ్యేటప్పటికే రిటైర్మెంట్ వయసు వస్తుంది. పుచ్చలపల్లి సుందరయ్య, చంద్రరాజేశ్వర రావు, ఈ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, హరికిషన్ సింగ్ సుర్జిత్, రాజా, జ్యోతిబసు-వీరిలో ఎవరిని వారి వయసుతో చూడలేదు?

వామపక్ష పార్టీలలో సభ్యత్వం పొందటానికే ఎంత వయసు వస్తుందో, తమని తాము ఎంత నిరూపించుకోవాలో వారికి తెలియనిది కాదు. అటువంటి పార్టీలో బాధ్యతాయుతమైన పదవిలో ఉన్నవారు ఇటువంటి మాటలు మాట్లాడితే, మిగిలిన పార్టీలకు వామపక్ష పార్టీలకు మధ్య వ్యత్యాసం లేనట్లు అయిపోయింది. జగన్‌మోహన్‌రెడ్డి రోజువారీ ఉపయోగించే చౌకబారు పదాలనే వీరు కూడా ఉపయోగించటం ఆశ్చర్యం కలిగించింది.

వారి ప్రెస్ మీట్‌లో ఉపయోగించిన మరికొన్ని పదాలు కూడా అలాగే ఉన్నాయి. "ఈ రెండు సంవత్సరాలలో వీరు 'పొడిచింది' ఏమిటి?", "డబుల్ ఇంజన్ సర్కార్ ఏమి సాధించిందో ఇప్పుడు 'ఏడవలేకపోతున్నారు'" అని మాట్లాడారు. "డబుల్ ఇంజన్ సర్కార్ ఏడవలేకపోతున్నది, ఇప్పుడు ట్రిపుల్‌ఇంజిన్ సర్కార్ అంటున్నారు అప్పుడేం ఏడుస్తారో" అనే పదాలు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా ఉపయోగించటం లేదు. కాంగ్రెస్ పార్టీ కంటే దిగజారిపోయే పరిస్థితుల్లోకి వామపక్షాలు ఎందుకు వెళ్తున్నాయో అర్థం కావటం లేదు.

ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో వామపక్షాల నడత పైన విమర్శలు ఉన్నాయి. జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిన అరాచకాలను ఆరోజు ప్రస్తావించలేదు, ఏరోజూ ప్రస్తావించలేదు. 2021 లో ప్రతిపక్ష పార్టీని నామినేషన్ సెంటర్ల దగ్గరకు కూడా రానివ్వకుండా చేసిన రోజు ఇదే వామపక్షాలు గళమెత్తి ఉంటే బాగుండును అని విమర్శకు తావిచ్చారు.

టీడీపీకి, వైయస్సార్సీపీకి సమదూరం పాటించవలసిన వామపక్షాలు, "ఎందుకు జగన్ చేసిన అరాచకాల గురించి మాట్లాడలేదు?" అని వస్తున్న ప్రశ్నకు జవాబు ఏమిటో చెప్పగలరా? చంద్రబాబు నాయుడు సతీమణిని అసెంబ్లీ సాక్షిగా అవాకులు చవాకులు పలికిన రోజు వామపక్షాల వైపు నుండి ఒక్కమాట రాకపోవటం సమర్థనీయం కాదని అందరూ ఆరోజే హెచ్చరించారు.

పార్టీ కేడర్ కూడా ఇబ్బంది పడింది. ఒకనాడు టీడీపీతో అంటకాగారు. ఈరోజు టీడీపీ బీజేపీతో అంటకాగుతున్నది కాబట్టి ఈరోజు చంద్రబాబు శత్రువు. కనీసం చంద్రబాబు బాహాటంగానే బీజేపీతో కలిసి సాగుతున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ బీజేపీకి పార్లమెంటులో మద్దతు ఇస్తూనే ఉన్నారు. కానీ ఆ విషయమై ఎప్పుడూ వామపక్షాల నుండి వ్యతిరేకతను ఎదుర్కోవటం లేదు.

ప్రస్తుతం దేశంలో వామపక్షాలకు మిగిలింది గౌరవం మాత్రమే అనే పరిస్థితుల్లో ఉన్నారు. ఇటువంటి పదజాలాన్ని వామపక్ష కుటుంబాలలో పెరుగుతున్న పిల్లలు కూడా నేర్చుకునే అవకాశం ఉంటుంది. అప్పుడు ఉన్న గౌరవం కూడా పోతుంది. వ్యక్తిగత విమర్శలను ప్రోత్సహించటం ఎవరికీ క్షేమం కాదు.

రేపు ఇదే చంద్రబాబు నాయుడు స్నేహహస్తం చాపితే ఆ చేతిని అందుకోకుండా ఉంటామని వామపక్ష పార్టీలు ఖచ్చితంగా చెప్పగలరా? ఇది ఒక్క వామపక్ష పార్టీలకే కాదు, ప్రజాక్షేత్రంలో ఉండాలని అనుకునే ఎవరికైనా ఇదే వర్తిస్తుంది.

అధికారంలో లేకపోయినా మనదేశంలో వామపక్షాలు మనగలుగుతున్నాయంటే దానికి కారణం వారి గౌరవనీయమైన వ్యవహార శైలి. ఇప్పటికీ వారు చేసే కార్యక్రమాలకు ఆర్థిక సహకారంతో పాటు నైతిక మద్దతు పొందటానికి కారణం కూడా ఆ సంస్కారపూరిత మాటల విధానమే. వామపక్ష భావజాలంతో పెరగటాన్ని ఇప్పటికీ గర్వంగా చెప్పుకుంటున్నారు అంటే ఆ భావజాలంలో ఉన్న నిజాయితీయే కారణం.

పార్టీని నడిపే విధానంలో చంద్రబాబు నాయుడు వామపక్ష పార్టీలను అనుసరిస్తారు. అలా ఒకళ్లకు మార్గదర్శకంగా ఉండే పార్టీలు, జగన్‌మోహన్‌రెడ్డి ఉపయోగించే పదజాలాన్ని అనుకరించటం అభిమానులకు అవమానం.

మొన్న విజయవాడ మేయర్ అభ్యర్థి ఏవీ వెంకటేశ్వర రావు కూడా అదే పంథాను అనుకరించారు.

బుడమేరు పొంగినప్పుడు ఆయన కలెక్టరేట్ దగ్గరే చంద్రబాబు ఉండిపోవటానికి ఆయన ఇల్లు మునిగిపోవటమే కారణం అని చెప్పటం కూడా ఆయన స్థాయికి తగిన మాట కాదు. ఆయన పోటీ చేసేది మేయర్ పదవికి. ఆయన ప్రత్యర్థులకు కాక ఆయనకే ఎందుకు ఓటు వేయాలో చెబితే బాగుండేది.

"ఓటరుకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను" అని ప్రకటించటం హుందాగా ఉన్నది. ఇక మేయర్‌గా విజయవాడకు ఏమేం చేయగలరో విశదీకరించారు.

అందులో కూడా చేయగలిగినవి మాత్రమే చెప్పారు. అవన్నీ ప్రజల్లోకి వెళ్లే అవకాశం లేకుండా, "చంద్రబాబు నాయుడు వరదల సమయంలో ఎక్కడ, ఎందుకు స్టే చేశారు?" అనేది పెద్ద చర్చనీయాంశం అయింది.

చంద్రబాబు నాయుడు సంక్షోభ సమయాల్లో ఒకానొకప్పుడు విశాఖపట్నం అయ్యేది, కాకినాడ అయ్యేది--బస్సులోనే స్టే చేయటం అనేది అనేక పర్యాయాలు ప్రజలు విని ఉన్నారు. ఈ విషయం చర్చకు వచ్చేటప్పటికి ఏబీవీ చెప్పిన మంచి విషయాలు మరుగున పడిపోయాయి.

చంద్రబాబు నాయుడు ప్రభుత్వం విజయవాడకు ఏం చేయడంలో విఫలమైందో చెప్పి, వాటిని వారు ఎలా చేయగలరో చెప్పి ఉంటే బాగుండేది.

భవిష్యత్తులో వామపక్షాలు ఇటువంటి పొరపాట్లు చేయకుండా ఉండాలని ఆ పార్టీల అభిమానులు కోరుకుంటున్న విషయాన్ని తెలియ జేయటానికి ఇది ఒక చిన్న ప్రయత్నం.!

లేస్ చిప్స్ ప్యాకెట్‌పై ఫిర్యాదు

- పెప్సికోకు వినియోగదారుల కమిషన్ షాక్

రాజస్థాన్‌లోని జైపూర్ వినియోగదారుల కమిషన్ లేస్ చిప్స్ ప్యాకెట్‌పై వచ్చిన ఫిర్యాదులో కీలక తీర్పు వెలువరించింది.

రూ.5 విలువైన 15 గ్రాముల ప్యాకెట్‌లో కేవలం 4 గ్రాముల చిప్స్ మాత్రమే ఉన్నాయని 2022 ఏప్రిల్ 6న ఫిర్యాదు అందింది. ఈ నేపథ్యంలో ఫిర్యాదు చేసిన వ్యక్తికి రూ.5 మొత్తంపై ఫిర్యాదు తేదీ నుంచి చెల్లించే వరకు ఏటా 6 శాతం వడ్డీ చెల్లించాలని పెప్సికో సంస్థను కమిషన్ ఆదేశించింది.

అంతేకాకుండా, మానసిక వేదనకు పరిహారంగా రూ.5,000, న్యాయపరమైన ఖర్చుల కింద మరో రూ.3,000 చెల్లించాలని ఆదేశించింది.

చిన్న మొత్తమే అయినా.. వినియోగదారుల హక్కుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే పరిహారం చెల్లించాల్సిందేనని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది.

ఓటును అమ్మకోయి..!



అమ్మేశాక కూడా ఓటరు జాబితాలో ఉంటావేమో..
కాని..నీకు నువ్వే జనాభా
లెక్కల్లోంచి తొలగిపోయినట్టు..
ఓటును అమ్మిన నీ దగ్గర రొచ్చు కంపు..
దాని కంటే కష్టజీవి చెమట కంపు ఎంతో ఇంపు..

●●●

ఓటు అనే బలాన్ని అమ్మి
మలాన్ని పూసుకోకు..

●●●

నువ్వు నవ్వుల పాలయ్యేది ఓటును అమ్మినప్పుడే,.

●●●

ఇవాళ వచ్చి రేపటికి ఖర్చయిపోయేది నోటు..
అయిదేళ్ల భవితను
నిర్ణయించేది ఓటు..

●●●

నోటు కోసం ఓటును
అమ్మితే భవితకు లోటు..
నిజానికి అది పాముకాటు

●●●

నిజాయితీగా ఓటు వేసి
ఆనక ఇంటికొచ్చి అద్దంలో చూసుకో నీకు నువ్వే
రాజు లెక్క అగుపడతావు..

●●●

నిజాయితీ ఓటర్..
నిజమైన ఫైటర్..
(సురేష్..9948546286, 7995666286)

ఏ ఎన్నికలైనా అభివృద్ధే అజెండాగా జరగాలి

(తుంగా లక్ష్మీనారాయణ)

రాష్ట్రంలో స్థానిక ప్రభుత్వాలకు ఎన్నికలు జరుగుతున్న వేళ విజయవాడ ఓటరుగా నా ఆలోచనను ప్రజలతో పంచుకుంటున్నాను. విజయవాడ ప్రకృతి ప్రసాదించిన అందమైన, చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యత కలిగిన నగరం. ఇది కృష్ణా నది ఒడ్డున, ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డున ఉన్నది.

శ్రీ కనక దుర్గా ఆలయం ఉన్న ఇంద్రకీలాద్రి కొండ, గాంధీ హిల్స్, గుణదల మేరీ మాత కొండ మొదలు మొగల్రాజపురం కొండల వరుస (గుహలు), కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బ్యారేజీ, ఉండవల్లి కొండలు - ఆ కొండపై అద్భుతమైన నాలుగు అంతస్తుల రాతి గుహాలయం, ఇబ్రహీంపట్నం సమీపంలో దట్టమైన అటవీ ప్రాంతంలో 14వ శతాబ్దానికి చెందిన చారిత్రక కొండపల్లి కోట, ప్రసిద్ధిగాంచిన కొండపల్లి బొమ్మలు విజయవాడకు వన్నె తెస్తున్నాయి..



నేను నివాసం ఉన్న మాచవరం డౌన్ లో మా అపార్ట్మెంట్ టెర్రస్ పైకి సాయంత్రం పూట వెళ్ళి నగరం నాలుగు దిక్కులా చూస్తే కనువిందు చేసే దృశ్యాలు కనపడతాయి. ఏ పట్టణమైనా ఒక చిన్న గ్రామంగానే మొదలై ఉంటుంది. అలాగే దశాబ్దాల క్రితం విజయవాడ పెద్ద గ్రామంగా మొదలై, నగరంగా వృద్ధి చెందింది.

1944లో, అఖిల భారత కిసాన్ సభ 8వ జాతీయ మహాసభ, బెజవాడలోని మొగల్రాజ పురంలో జరిగిందట. మహాసభ కోసం నిర్వాహకులు భూమిని చదును చేసి, గుడారాలను ఏర్పాటు చేశారట. ఆ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ఎడ్ల బండ్లపై రైతులు, వివిధ వర్గాల ప్రజలు భారీగా హాజరైనట్లు చారిత్రక ఆధారాలు చెబుతున్నాయి. అంటే, ఆనాటికి విజయవాడ, ఈనాటి పాత పట్టణ ప్రాంతానికే పరిమితమై ఉండేదన్న మాట. ఆ దశ నుండి అనేక కీలక దశలను దాటుకుంటూ ఒక ముఖ్యమైన నగరంగా ఎదిగింది.

1981 జూన్ లో నగర పాలక సంస్థగా ఆవిర్భవించింది. ప్రప్రథమ మేయర్ గా కమ్యూనిస్టు ప్రముఖ నేత కా. టి. వెంకటేశ్వరరావు ఎన్నికైనారు. 1981 డిసెంబరులో విజయవాడలో జరిగిన అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలో నేను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యాను.

నాటి నుంచి విజయవాడ అభివృద్ధి, విస్తరణను చూస్తూనే ఉన్నాను. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఆ తర్వాత నేటి ఆంధ్రప్రదేశ్ లో ప్రధానమైన నగరంగా ఉన్నది. అయినప్పటికీ, ఇది పూర్తిస్థాయి ఆధునిక నగరంగా అభివృద్ధి చెందడంలో మాత్రం వెనుకబడ్డది.

దేశ నలుమూలలకు అనుసంధానించబడిన రైల్వే కూడలి విజయవాడ. అన్ని వైపులకు జాతీయ రహదారులు విస్తరించి ఉన్నాయి. పౌర విమానయాన సదుపాయాలే అవసరాలకు అనుగుణంగా విస్తరించలేదు. బ్రిటీష్ ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ పర్యవేక్షణలో ఒకనాటి బెజవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించిన మొదటి ఆనకట్ట (1852-1855) ఈ ప్రాంత రూపురేఖలను మార్చేసింది. ఇది విజయవాడ చుట్టుపక్కల వ్యవసాయ విప్లవానికి నాంది పలికింది.

దాని స్థానంలో ప్రకాశం బ్యారేజీ 1959లో పునర్: నిర్మాణం చేయబడింది. అతిపెద్ద ఆటోమొబైల్ ఇండస్ట్రియల్ హబ్‌లలో ఒకటిగా విజయవాడకు గుర్తింపు ఉన్నది. నగర పారిశ్రామికాభివృద్ధికి ఇది పెద్ద మైలురాయి వంటిదని అభివర్ణిస్తుంటారు. ఆర్థిక సంస్కరణల యుగంలో స్థిరాస్తి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వృద్ధి చెందింది. దేశంలో అన్ని పట్టణాలు, నగరాలలాగే విజయవాడ కూడా విస్తరించింది. జనాభా పెరిగింది. జనావాసాలు పెరిగాయి.

తదనుగుణంగా మౌలిక వసతులు పెరగలేదు. అసలేం జరగలేదా అంటే చెప్పుకోతగ్గవి; జాతీయ రహదారిపై బెంజ్ సర్కిల్ వద్ద నిర్మించిన ఫ్లైఓవర్ మరియు కనకదుర్గ ఫ్లైఓవర్, సత్యనారాయణపురం రైలు మార్గాన్ని తొలగించి నిర్మించిన బీఆర్‌టీఎస్, నగరంలో కొంత మేరకు అంతర్గత రహదారుల విస్తరణ మరియు రక్షిత మంచినీటి సరఫరా, వగైరా ఉన్నాయి.

ఉదాహరణకు, మా వార్డులో తాజాగా సిమెంటు రోడ్డులు వేశారు. ఆ కృషి చేసిన కార్పొరేటర్ అభినందనీయురాలు. కానీ, వనరులు, అవకాశాలు మెండుగా ఉన్నా విజయవాడలో పౌరుల మెరుగైన జీవనానికి అవసరమైన ఆధునిక మౌలిక వసతులు మాత్రం అత్యంత నాసిరకంగానే ఉన్నాయి. అందరికీ ఆరోగ్యం కావాలంటే మెరుగైన భూగర్భ మురుగు కాలువల వ్యవస్థ, మెరుగైన పారిశుధ్యం, దోమల నివారణ, నగరంలో ప్రవహిస్తున్న క్రిష్ణా డెల్టా కాలువల వ్యవస్థను (బందరు కాలువ - ఏలూరు కాలువ - రైస్ కాలువ) ఆధునీకరించి, కాలుష్యం నుండి విముక్తి చేయాలి. డెల్టా కాలువల ఒడ్డున "వాకింగ్ ట్రాక్స్" అభివృద్ధి చేసి, కనీస వ్యాయామ సదుపాయాలు కల్పించాలి.

కాలువల ఒడ్డున పాములు - కోతులు - వీధి కుక్కల బెడద లేకుండా చేయాలి. బుడమేరు వరద నివారణకు శాశ్వత పరిష్కారం మరియు మెరుగైన వర్షపు నీటి పారుదల వ్యవస్థను నిర్మించాలి. ఆరోగ్య వైద్య సదుపాయాలను మెరుగుపరచాలి. శబ్దకాలుష్యం తగ్గించాలి. నాణ్యమైన రహదారులు - రవాణా సౌకర్యాలు, అందరికీ నివాస యోగ్యమైన ఇళ్ళు నిర్మించాలి.

మెరుగైన మురికి కాలువల వ్యవస్థను నిర్మించాలి. పరిశుభ్రమైన - పర్యావరణ సమతుల్యత ఉన్న నగరంగా అభివృద్ధి చేయాలి. బుడమేరు వరద సృష్టించిన విధ్వంసం కళ్ళముందు కదలాడుతున్నది. క్రిష్ణా డెల్టా కాలువల ఒడ్డున ఉన్న నీటిపారుదల శాఖ భూమి, బుడమేరు, వాగులు - వంకలు - చెరువులు - కుంటలు భూకర్జాదారుల ఆక్రమణలకు గురైనాయి, అవుతున్నాయి. వాటిని పరిరక్షించాలి.

రహదారి కూడళ్ళలో "ట్రాఫిక్ జామ్" సమస్యను తీవ్రంగా ఉన్నది, పరిష్కరించాలి. ఇలాంటి వాటినే కదా! నగర పాలక సంస్థ నుండి విజయవాడ ఓటర్లు కోరుకునేది. నగర పాలక సంస్థకు జరుగుతున్న ఎన్నికల్లో మేయర్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారిలోను మరియు కార్పొరేటర్ అభ్యర్థులుగా పోటీచేస్తున్న వారిలో సమర్థులైన వారిని విజ్ఞతతో ఎన్నుకునే సదవకాశం ఓటర్ల తలుపు తడుతున్నది.

"నాకేంటి" అన్న స్వార్థ ఆలోచన చేయకుండా నేను నివసిస్తున్న విజయవాడకు అవినీతిరహిత సుపరిపాలన, నాణ్యమైన పౌర సదుపాయాలు కల్పించే, ప్రజలకు జవాబుదారీగా, పారదర్శకంగా పాలన చేస్తారనే నమ్మకం ఉన్న అభ్యర్థికి ఓటేసి గెలిపిస్తే, విజయవాడ ప్రజలకు కాస్తోకూస్తో మేలజరగవచ్చు. విజయవాడ నాగరాభివృద్ధికి సంబంధించి అనుభవాలను ఒకసారి నెమరు వేసుకుని విజ్ఞతతో ఓటేద్దాం.

నా అనుభవం: ఆలోచనాపరుల వేదిక ఆధ్వర్యంలో విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ ఏ.బి. వెంకటేశ్వరరావుగారితో నేను మరియు ప్రముఖ రైతు ఉద్యమ నేత శ్రీ అక్కినేని భవానీ ప్రసాద్ గారు కలిసి గత ఏడాదిన్నర కాలంగా "నీటిపారుదల ప్రాజెక్టులు ప్రజల కోసం నిర్మించాలి" అన్న నినాదంతో వివిధ రూపాలలో కార్యక్రమాలు నిర్వహించాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం - బనకచెర్ల భారీ ఎత్తిపోతల పథకాన్ని విరమించుకోవాలని బలంగా గళమెత్తాం.

ప్రాజెక్టుల స్థితిగతులను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి రెండు విడతలుగా వారం రోజులకుపైగా క్షేత్రస్థాయి పర్యటన చేశాం. ప్రత్యేకించి నిత్య కరువు పీడిత ప్రాంతాలలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను సందర్శించాం.

పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును, "ప్లంజ్ పూల్' సమస్యను ఎదుర్కొంటున్న శ్రీశైలం జలాశయాన్ని, శ్రీశైలం కుడి బ్రాంచి కాలువ - తెలుగు గంగ - గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులకు నీటిని తరలించే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ మొదలుకొని, బనకచెర్ల క్రాస్ రెగ్యులేటర్, వెలుగోడు మరియు గోరకల్లు రిజర్వాయర్లను, హంద్రీ - నీవా సుజల స్రవంతికి నీటిని ఎత్తిపోసే మల్యాల మరియు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాలను, ఎన్టీఆర్ శంకుస్థాన చేసిన గాలేరు - నగరి సుజల స్రవంతి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ వివక్షతకు అద్దంపడుతున్న పనులను, గత ప్రభుత్వ కాలంలో వరదలకు కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును సందర్శించాం.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ కొనుగోలులో విద్యుత్ పంపిణీ సంస్థల అవినీతిని ఎండగడుతూ తిరుపతిలో సదస్సు నిర్వహించాం. ఏ.బి. వెంకటేశ్వరరావుగారు చిత్తశుద్ధితో ఈ ఉద్యమంలో భాగస్వామి అయ్యారు. అలాగే, 22-ఏ భూముల సమస్యపై రాష్ట్ర వ్యాపితంగా పర్యటించి, సభలు నిర్వహించారు, ప్రదర్శనలు చేశారు, నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులకు విన్నవించారు. బలంగా గొంతు విప్పారు.

రాష్ట్ర సమస్యలు మరియు ప్రజా సమస్యలపై ఒక ఉద్యమకారుడుగా తనదైన సొంత ఆలోచనలతో పయనిస్తున్న ఏ.బి. వెంకటేశ్వరరావుగారు విజయవాడ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. మేయర్ స్థానం కోసం పోటీపడుతున్న అభ్యర్థుల్లో నిస్సందేహంగా సమర్థుడైన అభ్యర్థి ఏ.బి. వెంకటేశ్వరరావుగారే.

హుదూద్ నుంచి అర్నాబ్ దాకా

- చంద్రబాబు మార్క్ క్రైసిస్ మేనేజ్‌మెంట్

అంతా బాగుంటే పరిపాలన చేయడం ఎవరికైనా ఈజీనే..కానీ ప్రకృతి విరుచుకుపడి, సంక్షోభం అలుముకున్న వేళ అసలైన నాయకుడు ఎవరో ప్రపంచానికి తెలుస్తోంది. ప్రకృతి విపత్తులైనా, ఎలాంటి సవాల్‌నైనా ఛాలెంజ్‌గా తీసుకోవడంలో సీఎం చంద్రబాబు రూటే సపరేట్.

గతంలో విశాఖను వణికించిన హుదూద్ తుపాను మొదలుకుని, మొన్నటి విజయవాడ వరదల వరకు ఆయన చూపిన తెగువ, నాయకత్వం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచాయి. తాజాగా రాష్ట్రాన్ని కుదిపేసిన అర్నాబ్ తుపాను వేళ కూడా చంద్రబాబు తన మార్క్ క్రైసిస్ మేనేజ్‌మెంట్‌తో అధికార యంత్రాంగాన్ని రాత్రింబవళ్లు పరుగులు పెట్టించి మరోసారి తన సత్తా ఏంటో చాటిచెప్పారు.

అర్నాబ్ తుపాను తీరం దాటే సమయంలో ఒక్క ప్రాణం కూడా పోకూడదనే ఏకైక లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం ముందుగానే పక్కా వ్యూహం సిద్ధం చేసింది. తుపాను తాకడానికి ముందే తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించారు. తుపాను విరుచుకుపడిన ఆ రాత్రంతా సీఎం చంద్రబాబు కంటి మీద కునుకు లేకుండా గడిపారు.

సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ - RTGS కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి లైవ్ సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ..కలెక్టర్లు, క్షేత్రస్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. ఏకంగా 32 వేల మంది సిబ్బందితో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన తీరు ఆయన అంకితభావానికి నిదర్శనం.

ప్రకృతి ప్రకోపానికి ఎక్కడికక్కడ చెట్లు కూలిపోవడం, విద్యుత్ స్తంభాలు నేలకూలడం జరిగిపోయినా..వాటన్నింటినీ గంటల వ్యవధిలోనే క్లియర్ చేయించడం చంద్రబాబు మార్క్ పనితీరుకు అద్దం పడుతోంది. ఈదురు గాలులు తగ్గిన వెంటనే రోడ్లపై అడ్డంగా పడిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించాలని, వెంటనే విద్యుత్ సరఫరాను సరిచేయాలని ఆయన ఇచ్చిన ఆదేశాలు గ్రౌండ్‌లో పర్ఫెక్ట్‌గా అమలయ్యాయి.

NDRF, SDRF బలగాలను సమన్వయం చేయడంతో పాటు.. బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాలు అందేలా మంత్రులను రంగంలోకి దించారు. మరోవైపు రైతన్నలకు భరోసా కల్పించేలా తక్షణమే పంట నష్టాన్ని అంచనా వేసే ప్రక్రియను కూడా వేగవంతం చేశారు.

కష్టకాలంలో రాజ గదుల్లో కూర్చోకుండా, స్వయంగా రంగంలోకి దిగి రెస్క్యూ ఆపరేషన్లను నడిపించే చంద్రబాబు శైలిని ఇప్పుడు జాతీయ స్థాయి మీడియా, అడ్మినిస్ట్రేటివ్ నిపుణులు సైతం కొనియాడుతున్నారు. టెక్నాలజీని, అడ్మినిస్ట్రేషన్‌ను సమర్థవంతంగా మిక్స్ చేసి నష్టాన్ని ఏ విధంగా తగ్గించవచ్చో చంద్రబాబు చేసి చూపిస్తున్నారు.

ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుండి నడిపించే పెద్ద దిక్కులా వ్యవహరిస్తూ, రికార్డు సమయంలో రాష్ట్రాన్ని సాధారణ స్థితికి తీసుకువచ్చిన చంద్రబాబు..మరోసారి తాను దేశంలోనే అల్టిమేట్ క్రైసిస్ మేనేజర్ అని నిరూపించుకున్నారు.

Published by Bodepudi Vignesh Managing Director on behalf of Mahanadu Media Pvt. Ltd. Editor: Marthi Subrahmanyam Phone: 9705311144 8019524591